ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 88, పేజీలు : 12 వెల : 6.50


తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య

సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు

9లో



శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ ప్రసంగాల పుస్తకాలను ఆవిష్కరించిన రజనీకాంత్. చిత్రంలో చంద్రబాబునాయుడు, బాలకృష్ణ, అచ్చెన్నాయుడు తదితరులు

## కృషి, పట్టుదల, ధైర్యం పోతపోసిన ఎన్టీఆర్

### 'నటరత్న' శతజయంతి అంకురార్పణ సభలో ప్రముఖనటుడు రజనీకాంత్

### చంద్రబాబు విజన్ ఉన్న నేత అంటూ ప్రశంసలు

### ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ అంటేనే కృషి, పట్టుదలకు,మొక్కవోని ధైర్యానికి నిదర్శనమని దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ శ్లాఘించారు.రాజకీయాల్లో ఆయన చరిత్రను సృష్టించిన మహానేతని అభివర్ణించారు.తనకు రాజకీయాల గురించి మాట్లాడాలనే కోరిక ఉందన్నారు. అయితే అందుకు తన అనుభవం,మనస్సు అంగీకరించడంలేదన్నారు. ప్రజల మధ్య నిలిచి పనిచేసే నాయకులు శాశ్వతం ప్రజల హృదయాల్లో నిలిచిపోతారన్నారు.అందుకు ఎన్టీఆర్ తార్కాణమన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల అంకుర్పారణ సభ విజయవాడలో ప్రారంభమైంది.శుక్రవారం రాత్రి నగర శివారుల్లోని పోరంకిలోని అనుమోలు గార్డెన్స్‌లో జరిగిన సభకు ప్రఖ్యాతటీవీ యాంకర్ సుమ కనకాల సమన్వయకర్తగా వ్యవహరించగా దక్షణాది సూపర్ స్టార్ రజనీకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ.టీడీపీ అధినేత,ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబు ఆయన సతీమణి లోకేశ్వరి ఇతర కుటుంబసభ్యులు హాజరయ్యారు.వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ప్రతిమకు నివాళిని అర్పించారు.ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలపై రెండుపుస్తకాలను శతజయంతి కమిటీ ప్రచురించింది. ఎన్టీఆర్ అసెంబ్లీలో ≫2

## గ్రూప్-2 పరీక్షలకు కొత్త సిలబస్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2రాత పరీక్షలకు సంబంధించి కొత్త సిలబస్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 450 మార్కులకుగాను రెండు దశల రాత పరీక్షల ద్వారా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) అభ్యర్థులను ఎంపిక చేయనుంది. మొదటి దశలో 150 మార్కులకు స్క్రీనింగ్ టెస్ట్, ఆ తరువాత రెండో దఫాలో 300మార్కులకు మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధిస్తేనే మెయిన్స్‌కు అర్హులవుతారు. ప్రిలిమ్స్‌లో కొత్తగా భారతీయ సమాజం అంశాన్ని చేర్చారు. సవరించిన సిలబస్ పరీక్షా విధానం ప్రకారం 150 మార్కులకు ప్రాథమిక పరీక్ష ఉంటుంది. స్క్రీనింగ్ టెస్టులో భారతదేశ చరిత్ర, భూగోళ శాస్త్రం,భారతీయ సమాజం కరెంటు అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ అంశాలు ≫2

## ఎంబిబిఎస్ పేపర్ లీక్

### పరువు కోసం కమిటీలతో మూసిపెడుతున్న వర్శిటీ!

### అబ్జర్వర్ చక్రపాణి ఫొటోలు తీసి బయటకు పంపించిన వైనం

**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన ఎంబిబిఎస్ సప్లమెంటరీ ఎగ్జామ్స్‌లో రెండు పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. అవునని ఒప్పుకుంటే పరువు పోతుందన్న భావనతో విచారణకమిటీని వేసి సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ విషయంపై కొందరువిద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.లీకేజీతో పరీక్షలు కొందరు ≫2

# ఇక 'జగనన్నకు చెబుదాం'



### మే 9 నుంచి కొత్త కార్యక్రమం ఆరంభం

### ఐవిఆర్ఎస్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ప్రజలకు తాజా సమాచారం

### ప్రత్యేకాధికారులుగా సీనియర్ ఐఎఎస్‌లు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సమస్యలు లేకుండా ఉం డాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలు తమ సమస్యలను తక్షణం పరిష్కరించే దిశలో మే నెల 9న నుంచి ప్రతిష్టాత్మకంగా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.దీని కోసం 1902 హెల్త్‌లైన్ నెంబరును ఏర్పాటు చేసామని తెలిపారు.'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి నేరుగా ప్రజలతో కనెక్ట్ అయి ఉంటారు.వారి గ్రీవన్స్‌స్ సలహాలను నేరుగా తెలియజేయవచ్చు,సీఎం జగన్,సీఎంవో ఈ గ్రీవెన్స్‌స్ నిర్దేశిత సమయంలోగా పరిష్కారం అయ్యేలా చూస్తుంది.ఐవీఆర్ఎస్,ఎస్ఎంఎస్‌ల ద్వారా తాము చెప్పిన సమస్యల పరిష్కారంపై ప్రజలకు రెగ్యులర్ అప్‌డేట్స్ అందుతాయి.అంతేకాకుండా ఇదే హెల్ప్ లైన్ ద్వారా సమస్యల పరిష్కారంపై అర్జీదారులు నుంచి ఫీడ్‌బ్యాక్‌కుడా తీసుకుంటుంది.గ్రామ,వార్డు సచివాలయాల్లోని వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి 1902 హెల్ప్‌లైన్ గురించి వివరిస్తారు.ఈ కార్యక్రమం అమలులో మూడు యంత్రాంగాలుంటాయి. సీఎంవో నుంచి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు ఉంటాయి.ఈ కార్యక్రమానికి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రత్యేకాధికారిగా ఉంటారు.ప్రతి పక్షం రోజులకు ఒక సారి వీరు జిల్లాలను సందర్శించి,పర్యవేక్షణ చేస్తా,.జిల్లా కలెక్టర్లుతో కలిసి ఆయా అంశాల పరిష్కారం, కార్యచరణపై సమీక్షను నిర్వహిస్తారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి సంబంధించి సమస్యల పరిష్కారానికి రూ.3కోట్లను తక్షణ నిధిగా కలెక్టర్లుకు ఇస్తోంది.శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో స్పందన కార్యక్రమంపై జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షను నిర్వహించారు.పేదలందరికి ఇళ్ళు,.జగనన్నకు చెబుదాం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు, ఏఎంసీలు, బీఎంసీలు,గృహానిర్మాణం, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం,జగనన్న భూహక్కు,భూరక్ష, ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టలకు భూసేకరణ,నాడు,నేడు కింద అర్జీల పరిష్కారం తదితరంశాలపై సీఎం సమీక్షలో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి తన పేరును కలిపారన్నారు,అంటే ఈ కార్యక్రమ ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. స్పందనకు మెరుగైన రూపమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం అన్నారు.నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ లక్ష్యమన్నారు.ఇండివిడ్యువల్ గ్రీవెన్స్‌స్‌ను అత్యంత నాణ్యమైన రీతిలో పరిష్కరించడమే దీని ఉద్దేశమన్నారు.హెల్త్‌లైన్‌కు కాల్‌చేసి గ్రీవెన్స్ రిజిస్టర్ చేస్తే దానిని అత్యంత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సీఎంవో,ప్రభుత్వశాఖల అధిపతులు, జిల్లాలు, డివిజన్,మండల స్థాయిలో మానిటరింగ్ యూనిట్లు ఉంటాయన్నారు.ఈ యూనిట్లును కలెక్టర్లు తప్పనిసరిగా మానిటరింగ్ చేయాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కారంలో క్వాలిటీని పెంచడం అన్నది ప్రధాన లక్ష్యం కావాలన్నారు.ప్రాజె ≫2

## అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వరుసగా మూడవ రోజు హైకోర్టులో వాదనలు సాగాయి. బుధవారం నుంచి సాగుతున్న వాదనలు శుక్రవారం మధ్యాహ్నం గంటపాటు సాగాయి. మొదట వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వరాదని, ఇదే విషయాన్ని సిబిఐ కూడా చెబుతోందని తెలిపారు. అయితే దీనిపై అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది విబేధించారు. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాది సైతం తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని కోరారు. ఇలా గంటపాటు మూడు పక్షాల వాదనలు సాగాయి. ఈ దశలో జోక్యం చేసుకున్న హైకోర్టు జడ్జి సురేందర్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వాదనలు విన్నా తీర్పు ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. శనివారం నుంచి హైకోర్టుకు వేసవి సెలవులు వున్నందున ఈ సెలవుల తరువాత అంటే జూన్ ఐదవ తేదీన తిరిగి విచారణ చేబ డతామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో అత్యవసరం వున్నందున తీర్పు ఈరోజే వెలువడితే మంచిదని మూడు పక్షాలు హైకోర్టును కోరగా జడ్జి అందుకు తిరస్కరించారు. అయితే తమ పని తాము చేసుకోవచ్చా? అని సిబిఐ తరపు న్యాయవాది జడ్జిని కోరారు. ఇందులో తాముకలుగజేసుకోమని ఆయన తెలిపారు. ≫2






శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న రజనీకాంత్

## చంద్రబాబు ఇంటికి తేనీటి విందుకు హాజరైన సూపర్‌స్టార్ రజనీకాంత్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఇంటికి సూపర్‌స్టార్ రజనీకాంత్ తేనీటి విందుకు హాజరయ్యారు.ఆయన శుక్రవారం విజయవాడ (గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ ఘనస్వాగతం పలికారు.తన తండ్రి శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సభకు ఆహ్వానించగానే వచ్చినందుకు బాలకృష్ణ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.అక్కడ నుంచి రజనీకాంత్ నోవెటెల్ హోటల్‌లో విశ్రాంతి తీసుకునే నిమిత్తం వెళ్లారు. మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో రజనీకాంత్ తాడేపల్లి సమీపంలోని కరకట్టపై ఉన్న చంద్రబాబు నివాసానికి వెళ్లారు.చంద్రబాబు ఆయనకు సాదర స్వాగతం పలికారు.ఆయన ఉచితరీతిన సత్కరించారు. రజనీకాంత్‌కు చంద్రబాబు తేనీటి విందును ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కూడా పాల్గొన్నారు.ఎన్టీఆర్ శతజయంతి అంకుర్పాణ కార్యక్రమాలకు తనకు అతిధిగా పిలవడం సంతోషంగా ఉందని రజనీకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఆయనతో కలిసి టైగర్ అనే చిత్రంలో సహ కథానాయకునిగా నటించే అవకాశం లభించిందన్నారు.బాలకృష్ణ కూడా అంతటి నటుడిగా ఎదిగారన్నారు. అక్కడ నుంచి రజనీకాంత్ చంద్రబాబు, బాలకృష్ణలతో కలిసి ఎన్టీఆర్ శతజయంతి అంకుర్పాణ వేడుకలు జరుగుతున్న అనుమోలు గార్డెన్స్‌కు బయలుదేరి వెళ్లారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున ఆయన కుటుంబ సభ్యులు,ఆయన అభిమానులు నిర్వహిస్తున్నారు.ఎన్టీఆర్ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా ఓ సావనీర్‌ను ప్రమురించడంతో పాటు, ఆయన జీవిత చరిత్రను తెలియ చేయడానికి వీలుగా ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశారు. వీటితో పాటు ఎన్టీఆర్ ఆయా సందర్భాల్లో చేసిన ప్రసంగాలతో రెండుపుస్తకాలను ముద్రించారు. వాటిని రజనీకాంత్ చంద్రబాబు, బాలకృష్ణ, ఎన్టీఆర్‌కుటుంబసభ్యుల సమక్షంలో ఆవిష్కరించేందుకు విజయవాడకు వచ్చారు.

# ఇక 'జగనన్నకు చెబుదాం'

≫క్ మానిటరింగ్ యూనిట్లు ద్వారా పర్యవేక్షణ చేసే సాధ్యమన్నారు.ఈ యూనిట్లను సీఎంవో కూడా పర్యవేక్షిస్తుందన్నారు. గ్రీవెన్సు ఇచ్చిన వ్యక్తికి సంతృప్తి కలిగించడం అన్నది చాలా ముఖ్యమైన విషయం అన్నారు.ఇండివిడ్యువల్,కుటుంబస్థాయిలో గ్రీవెన్స్,రిజిస్టర్ అయిన గ్రీవెన్స్‌పై ఫాలో చేయడం, ప్రభుత్వ సేవలు,పథకాలపై ఎంక్వైరీ, ముఖ్యమంత్రి సందేశాలను నేరుగా చేరవేయడం అన్నది జగనన్నకు చెబుదాం ప్రధాన కార్యక్రమాలు అన్నారు.స్పందన కార్యక్రమాల ద్వారా వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా జరుగుతుందని విషయంపై అవగాహన కల్పించాలన్నారు.ఆయా సంక్షేమ పథకాలు నిర్దేశిత సమయంలో తీసుకోలేక పోయిన వారికి తిరిగి వాటిని అందిస్తామన్నారు.అర్హత వున్నవారికి సంక్షేమ ఉంటుందన్నారు.ప్రతి ఏడాది జూన్,డిసెంబరు నెలల్లో కారణాంతరా వలన అర్హత ఉన్న సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి లబ్ది కల్పిస్తామన్నారు. సమావేశంలో,సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. ప్రతి కలెక్టరు,ఎస్పీ అవినీతి నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు.సంక్షేమం అందరికి అందించాలన్నారు.రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు అందుబాటులో నిలుస్తుందన్నారు.విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తన వేసిన పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు,వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.

తొలిసారి వాణిజ్య పంటలైన పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాల (నాన్ సబ్సిడీ)ను కూడా ఆర్బీకేల ద్వారా రైతులకు సరఫరా చేసామన్నారు. రైతు ముంగిటికే అన్ని సేవలు అందించాలని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ది కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కలిగించే దిశలో అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు.స్థిరమైన(ఎస్‌డీజీ) అభివృద్ధి లక్ష్యాలు సాధన ఆధారంగా కలెక్టర్లకు మార్కులుంటాయన్నారు. గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేటాయించిన నిధుల వినియోగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో గడప,గడపకు మన ప్రభుత్వం నిర్వహించిన తరువాత నెల రోజుల్లో ప్రాధాన్యత పనులు మొదలు కావాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ - క్రాపింగ్ జాబితాలు ప్రతి సచివాలయంలో ప్రదర్శించాలన్నారు.మనం అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా మే నెల కల్లా ఐదు లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు ఇళ్ళ పట్టాలు వచ్చే నెలలో అందించాలన్నారు.పేదలందరికి ఇళ్ళ కార్యక్రమానికి సంబంధించిన ఎటువంటివిధులు కొరత లేదన్నారు. 2022-23ఆర్థికసంవత్సర రాబడికరూ.10,200కోట్లు ఖర్చుచేసామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,810కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ప్రతి కళాశాలలోను ఎస్‌ఈబీ టోల్ ఫ్రీనంబరు ప్రదర్శించాలని సీఎంజగన్ అధికారులను ఆదేశించారు.విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి,డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి,ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.సాయిప్రసాద్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక సీఎస్ అజయ్‌జైన్, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు,వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శిశశిభూషణ్‌కుమార్, మహిళా శిశుసంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, పాఠశాల విద్యాకమీషనర్ సురేష్‌కుమార్, ఐటీశాఖ కార్యదర్శి కోన శశిధర్,ఏపీడీడీసీఎఫ్ ఎండి అహ్మద్‌బాబు, పాఠశాల విద్యా కమీషనర్ కాటమనేని భాస్కర్‌చ వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ హరికిరణ్,సెర్ఫ్ సీఈవో ఏఎండి ఇంతియాజ్,ఆయా శాఖల అది.కారులు పీఎస్ ప్రద్యుమ్న,కన్నబాబు, నివాస్,సూర్య కుమారి, శ్రీచక్రధర్‌బాబు,లక్ష్మీషా,డిఐజీ గోపినాథ్‌జెట్టి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



శుక్రవారం అమీన్‌పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఒంటిమిట్ట కోదండ రామస్వామి, కడప పెద్దదర్గాను సందర్శించిన గవర్నర్ నజీర్

### అమీన్‌పీర్ దర్గాను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నా: గవర్నర్

**కడప, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం ప్రత్యేక విమానంలో కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. మొదట ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయం ఎదుట అర్చకులు గవర్నర్‌కు మేళ తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం రంగ మండపంలో అర్చకులు గవర్నర్‌కు ఆశీర్వదించారు. జెఇఒ వీర్రబ్రహ్మం గవర్నర్‌కు తీర్థ ప్రసాదాలు అందించి ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం రోడ్డు మార్గంలో కడప చేరుకున్నారు. పెద్ద దర్గాను విచ్చేసిన గవర్నర్‌కు దర్గా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, గవర్నర్ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, కడప మేయర్ సురేష్ బాబు, కలెక్టర్ విజయ రామరాజు కలసి ప్రభుత్వ లాంచనాలతో దర్గాలో పూలచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అంతకు ముందు దర్గా ప్రతినిధులు రాష్ట్ర గవర్నర్, అతిథులకు ప్రభుత్వ లాంచనాలతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గా విశిష్టత, చరిత్ర గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమిషనర్ నవీన్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, మిగతా అధికారులు పాల్గొన్నారు.

## కొత్త సిలబస్

≫ప్రశ్నలు వస్తాయి,మెయిన్స్‌లో రెండు పేపర్లు ఉండగా ఒక్కొక్కటి 150మార్కులు (మొత్తం 300) ఉంటుంది పేపర్-1లో ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర,భారత రాజ్యాంగం,పేపర్-2 లో భారతదేశ, ఏపీ ఆర్థిక వ్యవస్థ,సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల నుంచి ప్రశ్నలు అడగనున్నారు. గ్రూప్-2 సిలబస్‌లో మార్పు చేస్తామని గతంలో ఏపీపీఎస్సీ వెల్లడించింది.ప్రభుత్వం కూడా ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.ఈ నేపథ్యంలో గ్రూప్-2 రాత పరీక్షకు సంబంధించి కొత్త సిలబస్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది.ఈ మార్పు వలన అభ్యర్థులకు ఇతర పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధకావడానికి వీలుందటుందని అభ్యర్థులు వ్యాఖ్యానిస్తున్నారు.సమగ్ర సిలబస్‌ను ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

≫ఈ విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని, సిబిఐ తన విధులు తాను నిర్వహించుకోవచ్చని ఆయన తెలిపారు. కనీ సం బెయిల్ పిటిషన్ తేలేవరకయినా అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా ఆపాలని, ఆఖరుకు రెండు వారాల సమయం అయినా ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని జడ్జి సురేందర్ స్పష్టం చేశారు. అయితే బెయి ల్ పిటిషన్‌పై తీర్పు ఇన్ని రోజులు రిజర్వ్‌లో వుంచడం బాగుండదని అత్యవసరం అయితే చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను అభ్యర్థించాలని, వెకేషన్ బెంచ్‌కు మార్చుకో వచ్చని ఆయన సూచించారు. చీఫ్ జస్టిస్ ఎదుట కేసు అర్జన్సీ గురించి వివరిస్తే ఆయన నిర్ణయం తీసుకుంటారని జడ్జి సురేందర్ తెలిపారు.దీని తరువాత అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వద్దకు వెళ్లి ముందస్తు బెయిల్‌కోసం తమ అభ్యర్ధనలను విన్నవించారు.అయితే చీఫ్‌జస్టిస్ కూడా దీనిపై ఇప్పటికిప్పుడు వాదనలు వినలేనని, ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని వెల్లడించారు.కాగా అవినాష్‌రెడ్డి తరపు న్యాయవాదులు విచారణ వాయిదాపై ఉత్తర్వుల ప్రతికోరడంతో శుక్రవారంరాత్రి లేదా శనివారంఇస్తామని సిజె తెలిపారు.

**నాంపల్లి సిబిఐ కోర్టుకు హాజరైన వివేకా హత్య కేసు నిందితులు...విచారణ జూన్ రెండుకు వాయిదా:** ఇదిలావుండగా వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. దీనిపై విచారించిన కోర్టు తదుపరి విచారణను జూన్ రెండవ తేదీకి వాయిదా వేసింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:28/04/23

| DAY - SINGAM SERIES Dr No:184 | DAY - KUIL SERIES Dr No:184 |
|---|---|
| 1st Prize Rs.100000/- 454275 | 1st Prize Rs.100000/- 138439 |
| 2nd Prize Rs.7000/- 13419 | 2nd Prize Rs.7000/- 59021 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01654 09381 09426 34695 35339 | 00518 07521 12830 38806 42076 |
| 51153 54277 72855 91259 92374 | 51952 68326 72160 74535 90968 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0087 3530 3714 3851 4859 5723 7732 | 1456 1460 2375 2761 4241 6490 7128 |
| 8081 8685 9484 | 7610 8309 9582 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1049 1071 2521 3756 4079 4244 6526 | 0389 0676 4271 5335 5635 6006 6106 |
| 7040 8003 8064 | 6228 6229 9813 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1727 3352 4755 6755 7955 9212 | 0032 1695 2959 4310 6161 7126 9313 |
| 0206 1756 3364 4756 6781 7975 9350 | 0108 1848 3038 4676 6529 7523 9337 |
| 0234 1937 3453 5024 6970 8159 9406 | 0234 1870 3052 4703 6585 7876 9573 |
| 0302 1975 3510 5289 7261 8175 9529 | 0243 2182 3099 4864 6717 7908 9658 |
| 0405 1984 3589 5634 7391 8213 9638 | 0325 2273 3123 4943 6725 8025 9712 |
| 0432 2123 3815 5675 7468 8270 9676 | 0377 2303 3321 5167 6729 8088 9765 |
| 0563 2300 4234 5855 7482 8552 9801 | 0579 2446 3421 5280 6767 8128 9799 |
| 0589 2331 4249 5950 7484 8609 9814 | 0620 2470 3422 5497 6773 8369 9877 |
| 0697 2570 4267 5954 7592 8620 9867 | 0785 2593 3424 5744 6803 8461 9929 |
| 1014 2981 4314 6019 7686 8794 9940 | 0914 2617 3561 5766 6832 8472 9995 |
| 1117 3049 4359 6089 7696 8923 | 0942 2674 3673 5772 6861 8904 |
| 1141 3061 4409 6309 7699 8940 | 0965 2681 3826 5786 6918 8915 |
| 1243 3220 4429 6418 7779 8962 | 1171 2723 3958 5867 6965 9229 |
| 1253 3244 4565 6524 7795 9154 | 1224 2759 4061 5874 7029 9249 |
| 1254 3315 4683 6642 7829 9184 | 1562 2802 4154 6155 7038 9291 |

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:28/04/23

| DAY - ROSA SERIES Dr No:184 | DAY - DEAR SERIES Dr No:184 |
|---|---|
| 1st Prize Rs.100000/- 697568 | 1st Prize Rs.100000/- 393541 |
| 2nd Prize Rs.7000/- 43748 | 2nd Prize Rs.7000/- 84286 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18646 24867 30626 35015 35179 | 08933 14965 34868 37598 37860 |
| 47063 57872 66107 66332 74094 | 42199 77396 77843 92882 97802 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0055 1485 3192 3272 4532 7020 7625 | 0988 1147 1187 2795 4128 4497 5532 |
| 8550 9899 9919 | 7136 7395 8559 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0122 0183 0286 1731 2360 2755 5651 | 0861 1327 1414 2599 3847 4020 4409 |
| 6265 7508 7756 | 4983 7785 8979 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1599 2593 4219 5900 7137 8448 | 0153 1523 3003 4194 5428 7256 8662 |
| 0282 1878 2687 4310 5903 7186 8478 | 0247 1694 3026 4247 5932 7282 8686 |
| 0472 1952 2732 4443 5997 7240 8625 | 0384 1822 3040 4303 5957 7283 8938 |
| 0595 2081 2805 4519 6093 7465 8682 | 0450 1917 3046 4379 5971 7363 8970 |
| 0774 2138 2861 4524 6104 7669 8684 | 0619 2089 3060 4606 6016 7391 9078 |
| 0848 2287 3084 4708 6201 7672 8878 | 0642 2385 3322 4706 6231 7555 9140 |
| 0870 2297 3285 4715 6239 7708 9193 | 0668 2393 3436 4763 6258 7564 9225 |
| 0876 2305 3302 4773 6406 7740 9384 | 0770 2465 3542 4769 6291 7738 9589 |
| 0931 2329 3349 4789 6533 7746 9853 | 0814 2595 3631 4816 6329 8005 9861 |
| 1072 2423 3439 5162 6644 7773 9938 | 0825 2712 3741 5006 6334 8153 9890 |
| 1244 2461 3607 5170 6790 7842 | 0914 2744 3897 5126 6399 8209 |
| 1271 2494 3738 5230 7001 8024 | 1208 2847 3901 5282 6473 8269 |
| 1291 2508 3785 5306 7052 8377 | 1338 2922 3988 5340 6555 8467 |
| 1460 2513 3963 5511 7110 8382 | 1502 2924 4005 5376 6581 8548 |
| 1489 2515 4153 5733 7134 8434 | 1512 2991 4158 5410 6910 8560 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:28/04/23

| DAY - THANGAM SERIES Dr No:184 | DAY - VAIRAM SERIES Dr No:43 |
|---|---|
| 1st Prize Rs.100000/- 739426 | 1st Prize Rs.50000/- 274694 |
| 2nd Prize Rs.7000/- 19204 | 2nd Prize Rs.7000/- 05954 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16041 25132 35347 45923 50782 | 08957 21824 22669 50196 51436 |
| 52841 55737 63133 74352 82947 | 63419 78733 84102 92729 98526 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0282 1758 2209 2213 3363 5205 7865 | 0540 1085 1758 3450 3965 4685 5984 |
| 8362 8887 8903 | 6828 7030 7221 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0388 0492 0783 2605 2654 3326 5908 | 1211 1915 2136 2833 3375 3907 4304 |
| 7254 7973 8116 | 5218 6514 9956 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1336 2661 4065 6096 7902 8878 | 0226 2429 3808 5182 6888 8397 9618 |
| 0049 1360 2735 4073 6162 7962 8901 | 0305 2842 3852 5331 6901 8511 9708 |
| 0090 1391 2922 4268 6229 7967 9057 | 0368 2849 3858 5390 6912 8518 9792 |
| 0190 1443 3007 4290 6272 8103 9094 | 0401 2997 3862 5452 6942 8611 9830 |
| 0194 1560 3200 4478 6457 8121 9391 | 0755 3035 3897 5608 7006 8632 9846 |
| 0205 1610 3241 4671 6601 8143 9470 | 0785 3037 3911 5717 7021 8813 9906 |
| 0296 1614 3242 4845 6778 8218 9503 | 0795 3108 4007 5758 7035 8816 9907 |
| 0509 1682 3317 5217 6797 8262 9508 | 1136 3268 4134 5856 7051 8878 9913 |
| 0649 1833 3349 5248 6973 8486 9678 | 1205 3327 4523 5930 7055 9001 9932 |
| 0760 1939 3353 5251 6995 8509 9836 | 1329 3342 4644 5965 7461 9090 9977 |
| 0786 2121 3600 5337 7328 8544 | 1526 3439 4761 5994 7834 9178 |
| 1022 2207 3653 5432 7413 8627 | 1622 3534 4877 6510 7962 9182 |
| 1023 2280 3659 5515 7487 8741 | 1888 3571 4992 6662 8096 9192 |
| 1068 2329 3748 5812 7550 8809 | 2190 3708 5027 6794 8105 9413 |
| 1227 2528 3852 6051 7737 8815 | 2223 3773 5147 6881 8322 9577 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:28/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:184 | DAY - MANI SERIES Dr No:43 |
|---|---|
| 1st Prize Rs.50000/- 192189 | 1st Prize Rs.50000/- 479950 |
| 2nd Prize Rs.7000/- 10231 | 2nd Prize Rs.7000/- 99102 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02497 17618 36412 51926 53409 | 05168 15960 26689 32362 38928 |
| 68696 76335 81843 92828 99469 | 50188 61696 81282 96442 97643 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0573 1358 1552 1773 4013 4391 5598 | 0205 0521 1939 2030 2875 3312 5376 |
| 8035 9122 9512 | 5509 7246 8984 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0037 0418 0463 0785 1015 1151 2725 | 0004 2594 3910 4108 4489 4659 6245 |
| 3053 8314 9916 | 7434 8569 9005 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0131 1564 3312 5032 6466 7519 8877 | 0031 1777 3681 4868 6005 7277 8963 |
| 0307 1647 3574 5063 6519 7590 9022 | 0048 1809 3730 4976 6059 7423 9028 |
| 0430 1857 3641 5105 6552 7641 9181 | 0102 2120 3759 5112 6077 7794 9058 |
| 0503 1987 3719 5129 6578 7668 9205 | 0463 2234 3785 5199 6186 7905 9313 |
| 0618 2188 3941 5185 6656 7679 9384 | 0524 2331 3884 5381 6291 8236 9403 |
| 0659 2202 4002 5238 6679 7715 9389 | 0572 2344 4061 5435 6356 8340 9561 |
| 0695 2221 4177 5555 6768 7811 9397 | 0762 2404 4070 5559 6520 8394 9622 |
| 0739 2314 4181 5593 6799 7888 9436 | 1012 2603 4180 5565 6538 8627 9676 |
| 0832 2467 4295 5652 6897 7931 9496 | 1118 2635 4280 5586 6830 8779 9813 |
| 0867 2512 4348 5859 7065 8235 9746 | 1263 2901 4364 5668 6904 8851 9938 |
| 0884 2527 4473 5883 7068 8291 | 1549 2907 4395 5785 6946 8867 |
| 0973 2928 4496 6067 7136 8411 | 1637 2938 4527 5859 7019 8901 |
| 1114 3036 4660 6074 7313 8602 | 1684 2974 4671 5914 7096 8906 |
| 1134 3052 4690 6199 7446 8801 | 1713 3106 4719 5936 7107 8915 |
| 1157 3128 4921 6214 7506 8804 | 1733 3479 4857 5966 7115 8934 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:28/04/23

| DAY - KUMARAN SERIES Dr No:184 | DAY - VISHNU SERIES Dr No:184 |
|---|---|
| 1st Prize Rs.50000/- 975645 | 1st Prize Rs.50000/- 737297 |
| 2nd Prize Rs.7000/- 84784 | 2nd Prize Rs.7000/- 67864 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06264 37175 41069 51495 55118 | 00610 05604 07545 27592 48898 |
| 65897 68298 82687 84257 90343 | 50252 70169 76453 82705 85273 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0577 2756 2881 3095 3865 4091 4870 | 0345 0959 2392 2966 3116 3471 5392 |
| 8396 9507 9581 | 5771 7067 8676 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0369 1806 1910 2492 2922 3487 3663 | 0663 2689 2819 2969 5596 6807 8760 |
| 5667 7129 7909 | 8996 9637 9992 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1576 2814 4750 5704 7534 9182 | 0007 1336 2828 3726 5601 6486 8582 |
| 0081 1656 2822 4832 6070 7712 9221 | 0088 1344 2929 3764 5666 6544 8677 |
| 0183 1663 2853 5008 6079 7735 9236 | 0452 1380 2980 3839 5688 6687 8753 |
| 0203 1709 2959 5038 6229 7771 9411 | 0499 1520 3083 3843 5780 6695 8786 |
| 0439 1842 3126 5069 6356 7789 9473 | 0662 1528 3095 3883 5812 6823 9028 |
| 0488 1923 3324 5183 6396 8004 9573 | 0699 1585 3126 3888 5864 6824 9491 |
| 0514 2021 3563 5249 6418 8179 9857 | 0723 1624 3318 4588 5950 7115 9523 |
| 0569 2085 3701 5270 6539 8187 9912 | 0733 1633 3367 4632 5979 7280 9718 |
| 0622 2124 3709 5273 6563 8402 9965 | 0885 1689 3422 4713 5983 7392 9739 |
| 0653 2248 3814 5345 6674 8445 9986 | 0962 1933 3423 5095 6101 7684 9985 |
| 0934 2326 4223 5516 6792 8551 | 0985 2027 3461 5232 6152 7872 |
| 1241 2353 4285 5518 6956 8571 | 1005 2059 3479 5271 6174 7937 |
| 1328 2360 4374 5539 7358 8675 | 1039 2222 3605 5294 6226 8106 |
| 1330 2628 4586 5543 7390 8732 | 1085 2379 3610 5367 6309 8272 |
| 1361 2777 4605 5607 7533 8820 | 1317 2672 3669 5497 6350 8560 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:28/04/23

| SWARNALAXMI SERIES Dr No:184 | DAY - LION SERIES Dr No:43 |
|---|---|
| 1st Prize Rs.50000/- 625904 | 1st Prize Rs.50000/- 357504 |
| 2nd Prize Rs.7000/- 36447 | 2nd Prize Rs.7000/- 92810 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14548 25303 36208 47197 58401 | 13403 24612 35114 46315 57216 |
| 58734 69419 71824 82725 93330 | 57673 68528 79429 81578 92250 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0474 1348 2019 3321 3706 5576 6855 | 0027 2076 4338 5537 6864 7581 8342 |
| 6858 6936 6986 | 8798 8881 9045 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1217 3859 4342 5332 5686 5738 6813 | 1987 2669 3342 4232 4883 4961 5235 |
| 6999 7932 8190 | 6053 7489 7491 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1372 3188 4104 5368 7223 9130 | 0023 0964 2777 4106 5372 7644 8927 |
| 0069 1422 3191 4134 5507 7237 9227 | 0104 0969 2831 4230 5441 7670 8956 |
| 0338 1543 3258 4138 5541 7376 9262 | 0118 1155 2939 4234 6033 7690 9009 |
| 0343 1683 3401 4199 5711 7419 9348 | 0189 1272 3040 4271 6097 7695 9148 |
| 0365 1831 3477 4235 5757 7507 9376 | 0303 1662 3072 4334 6214 7766 9227 |
| 0525 2109 3479 4318 5782 7516 9458 | 0362 1698 3084 4441 6228 7812 9275 |
| 0701 2169 3522 4367 5854 7568 9657 | 0558 1737 3123 4445 6235 7929 9336 |
| 0740 2213 3682 4639 5935 7577 9723 | 0606 1844 3137 4596 6322 8081 9366 |
| 0986 2314 3725 4657 6197 7791 9747 | 0648 1866 3190 4671 6469 8103 9636 |
| 1016 2400 3766 4978 6296 8067 9979 | 0743 1898 3199 4695 6482 8365 9754 |
| 1025 2479 3822 5097 6371 8126 | 0751 2579 3356 4845 6812 8563 |
| 1033 2516 3874 5189 6510 8341 | 0766 2586 3387 5046 6848 8603 |
| 1167 2568 3883 5243 6603 8443 | 0837 2614 3457 5138 6965 8712 |
| 1285 2631 3895 5302 6958 8461 | 0918 2623 3718 5168 7208 8835 |
| 1369 3051 4005 5340 7096 8494 | 0929 2665 4043 5279 7313 8861 |

# కృషి, పట్టుదల,ధైర్యం పోతపోసిన ఎన్టీఆర్

≫ చేసిన ప్రసంగాలు ఒక పుస్తకంగా, ఆయన ప్రజలను చైతన్య పరుస్తూ చేసిన ప్రసంగాలతో మరో పుస్తకాన్ని తీసుకుని వచ్చారు.ఈ రెండు పుస్తకాలను సూపర్ స్టార్ రజనీకాంత్ ఆవిష్కరించారు.తొలి పత్రిని బాలకృష్ణకు,మలి పత్రిని చంద్రబాబుకు అందజేసారు.ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహా నేత ఎన్టీఆర్ అన్నారు.ఆయన నటజీవితంలోను, రాజకీయ జీవితంలోను అద్భుతాలను సాధించారన్నారు.ప్రజలచేత నటుడుగా నిజమైన కథనాయకునిగా అన్పించుకున్న ఎన్టీఆర్ రాజకీయాల్లో, పరిపాలనా రంగంలో తీసుకుని వచ్చిన మార్పులు అపూర్వమైన్నారు.ఎన్టీఆర్ వంటి మహానీయుడు, యుగపురుషుని శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సభలకు తనను ముఖ్య అతిధిగా తనను ఆహ్వానించిన నందమూరి బాలకృష్ణకు, చంద్రబాబు నాయుడికి ఇతర కుటుంబసభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో ఈ సభకు భారీగా అభిమానులు రావడం సంతోషంగా ఉందన్నారు.ఇంత పెద్దసభను చూస్తుంటే రాజకీయం గురించి మాట్లాడాలని ఉందన్నారు.అయితే అనుభవం వద్దని ఆపుతోందన్నారు. ఇటువంటి పెద్దవేడుకల్లో తాను తెలుగు మాట్లాడి చాలా రోజులందన్నారు.ఏదైనా తప్పుగా మాట్లా డితే క్షమించాలన్నారు. ఎలామాట్లాడాలో జ్ఞానం చెబుతుందన్నారు.ఎంత సేపు మాట్లాడాలనేది సభ చెబుతుందన్నారు.ఏం మాట్లాడకూడదో అనుభవం చెబుతుందన్నారు. రాజకీయాలకు సంబంధించి చెవిటి కప్ప పిట్టకథను ఆయన చెప్పారు. పేదల పక్షనా నిలిచిన ఎన్టీఆర్ వారి సంక్షేమానికి అనేకపథకాలను అమలు చేసారన్నారు. ఒడిదుడుకుల్లోను ఆయన నిలద్రొక్కుని అనేక విజయాలను సాధించారన్నారు.కృష్టిపట్టుదల ఆయనలో ఉందన్నారు.ఎన్టీఆర్ పాతాళ భైరవి తనకు ప్రేరణ అన్నారు.అందుకే భైరవి అనేచిత్రం తొలి దశలో నటించాన్నారు.శ్రీకృష్ణ పాండవీయలో ఎన్టీఆర్ దుర్యోధన పాత్ర తనను ప్రభావితం చేసిందన్నారు. చంద్రబాబుతో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు.తన మిత్రుడు మోహన్ బాబు ఆయనను పరిచయం చేస్తూ భవిష్యత్తులో మంచి నేతగా చంద్రబాబుగా ఎదుగుతారని చెప్పాడన్నారు.తాము భావించినట్లుగానే ఆయన జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అవగాహనతో రాణించగల సమర్దుడన్నారు.ఆయన ఎంతో ముందుచూపుతో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసారన్నారు. హైదరాబాద్‌లో ఆయన ఐటి రంగానికి బీజం వేసారన్నారు.బిల్‌గ్రేట్స్ వంటి వారి కలిసి రాష్ట్రంలోఐటి పరిశ్రమలు స్థాపించినందునే చంద్రబాబును ఇతర రాష్ట్రాలు గుర్తించాయన్నారు. తాను రాజకీయాలు మాట్లాడటం లేదన్నారు.తన మిత్రుడు చంద్రబాబు గురించి ప్రస్తావించాలంటే నాలుగు మాటలు చెప్పాలన్నారు విజన్ ఉన్న చంద్రబాబుకు మంచి భవిష్యత్తు ఉం దన్నారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి నడయాడిన ప్రాంతంలో ఈ వేడుక నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయనకు కొడుకుగా పుట్టడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నానన్నారు.ఆయన నటన గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదన్నారు. పౌరాణిక, సాంఘిక, సామాజిక చిత్రాల్లో ఆయన నటనకు కళామతల్లి సంతోషించిందన్నారు.రాష్ట్రంలో రాజకీయాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పుడుతెలుగుదేశం పార్టీ స్థాపించి రాజకీయ చైతన్యం తీసుకుని వచ్చార న్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు.దేశంలోనే మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారన్నారు.కిలో బియ్యం రూ.రెండుకు ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావుదన్నారు.పలు కుటుంబాలు కల్పిస్తూ, జనతా వస్త్రాలు పంపిణీ చేసారన్నారు. వృద్దులకు పెన్షన్ ,పక్కా,ఇళ్ళు, వారికి రూ.50కే విద్యుత్తు అందించారన్నారు.భూమిశిస్తు రద్దు చేసారన్నారు. తాలుకా వ్యవస్థను తీసివేసి,మండల వ్యవస్థను ఏర్పాటు చేసి,ప్రజల వద్దకు పాలనను తీసుకుని వెళ్ళినఘనుడన్నారు.విపక్షనేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంస్కరణలకు ఆద్యుడు ఎన్టీఆర్ అన్నారు.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తంగా నిలిపిన ఘనత ఆయనదన్నారు.ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలనే ఇతరులు అనుసరిస్తున్నారన్నారు.చంద్రబాబు కేంద్రం భారతరత్నను ప్రకటించాలన్నారు. రజనీ కాంత్ మానవత్వం ఉన్న వ్యక్తి అన్నారు.మంచికి అండగా నిలుస్తారన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో మళ్ళీప్రజాపాలన వస్తుందన్నారు. ఎన్టీఆర్ కుమార్తె నారా లోకేశ్వరి మాట్లాడుతూ అన్నిరంగాల్లో మహిళలకు ప్రాధాన్యతనిచ్చిన సంస్కర్త తన తండ్రి అన్నారు.ఆయన కుమార్తెగా పుట్టడం ఎంతోసంతోషంగా ఉందన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు,ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీనాయకుడు తొండెపు దశరధ్ జనా ర్దన్,ఎన్టీఆర్‌ను తనరచనల ద్వారా ఉత్తరాదికి పరిచయంచేసి సీనియర్‌పాత్రికేయుడు వెంకటనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ పేపర్ లీక్

≫రాస్తే... కష్టపడి చదువుకున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని చెప్తున్నారు. ఈ విషయాన్ని హెల్త్‌వర్సిటీ విచారణ కమిటీని వేసి విషయం బయటకు రాకుండా సర్దుబాటు చేసే ప్రయత్నం చేసింది. ఈ విషయానికి సంబంధించి పూర్వపరాల్లోకివెళితే రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి ఎంబిబిఎస్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అందులో 25వ తేదీ అనాటమీ పేపర్-1 పరీక్ష జరగగా, 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష నిర్వహించారు. రెండు ప్రైవేటు కళాశాలలతో పాటు కర్నూలు మెడికల్ కళాశాలకు సంబంధించి కర్నూలు నగరంలో ఎగ్జామినేషన్ సెంటర్ ఇచ్చారు. దీంతో 135 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్ష రాస్తున్నారు. పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వచ్చిన డా.చక్రపాణి పేపర్లు లీక్ చేశారు. 25వ తేదీ ఇన్విజిలేటర్‌గా వెళ్లిన ఆయన తన మొబైల్ ఫోన్లో ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసుకున్నాడు. ఆ ఫోటోను ఆన్‌లైన్‌లో పంపించాడా? లేక బ్లూటూత్, స్క్రీన్ షాట్‌ల ద్వారా ఆఫ్‌లైన్‌లో పంపించాడా? తెలియదు మొత్తానికి అనాటమీ పేపర్ వన్ దిగ్విజయంగా బయటకు వెళ్లిపోయింది. అదే పరిస్థితి 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష రోజున కూడా జరిగింది. అప్పుడు దొరికిపోయాడు.

అతను సెల్ ఫోన్ ఎగ్జామ్ హాల్లోకి వెళ్లే ముందు డిపాజిట్ చేయకుండా ఎగ్జామ్ ప్రారంభమైన తర్వాత కొద్దిసేపటికి వచ్చి సెల్ఫోన్ డిపాజిట్ చేసే ప్రయత్నం చేశాడు. దీంతో అక్కడి సూపర్వైజర్లు ఆయన ఫోన్ తీసుకొని చెక్ చేశారు. అందులో అనాటమీ పేపర్-1, పేపర్-2 పరీక్ష పేపర్ల ఫోటోలు ఉన్నాయి. విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్, అబ్జర్వర్ అక్కడికి చేరుకొని మొబైల్ ఫోన్ను తీసేసుకుని సదరు డాక్టర్ చక్రపాణిని పంపించి వేశారు.అనంతరం విషయం హెల్త్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సర్లతో పాటు ఇతర అధికారులకు తెలిపారు. అయితే విషయం బయటకు రాకుండా 27వ తేదీ మూసేశారు. అయితే విషయం మీడియాకు తెలిసిపోయింది.దీంతో గురువారం మీడియా ప్రతినిధులు కర్నూలు మెడికల్ కళాశాలకు చేరుకున్నారు. అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు.చివరకు కొందరువిలేకరులు ప్రిన్సిపల్ రూమ్‌లోకి దూసుకువెళ్ళగా స్పందించిన చిన్నపాటి ప్రెస్‌మీట్ నిర్వహించారు. పేపర్ లీక్ అయిందన్న విషయంపై వారు స్పష్టత ఇవ్వలేదు. కానీ ఎగ్జామ్ సెంటర్లో డ్యూటీ చేసిన చక్రపాణి అందరితోపాటు పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు సెల్ఫోన్ డిపాజిట్ చేయలేదని,ఆయన సెల్‌ఫోన్‌ను పరిశీలించగా అందులో అనాటమీ పేపం-1, పేపర్-2 ఫోటోలు ఉన్నాయని చెప్పారు.ఈ విషయంపై హెల్త్‌యూనివర్సిటీ అధికారులకు తెలియజేయగా వారు ఒక కమిటీ వేశారని, కమిటీ విచారణ జరుపుతుందని, నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్ మీడియాకు వివరణఇచ్చారు. కాగా ఎగ్జామినేషన్ సెంటర్లో ఫోటో తీసిన ఫోటో ఆధారంగా పరీక్ష సమ యంలోనే జవాబులు విద్యార్థులకు చేరిపోయి ఉంటాయని దాంతో కాపీయింగ్‌చేసి ఉండవచ్చునని విద్యా ర్థులు అనుమానిస్తున్నారు.వర్సిటీఅధికారులు ప్రతిష్టకు పోకుండా వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని సదరుపరీక్షలు రెండు మళ్లీనిర్వహించాలని కొందరు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# తెలంగాణలో కొత్తగా 46 కరోనా కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28:**రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 46 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,562పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5732 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,88,047మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,101 మంది కోలుకోగా (99.47శాతం) శుక్రవారం 55 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 350కు చేరింది. శుక్రవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## వారం - వర్జ్యం

**29-4-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి

నవమి సా.04-50; ఆశ్లేష ఉ.11-37

వర్జ్యం రా.12-53 ల 02-39

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్మహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ఖర్చులు అధికం. సహనం అలవరచుకోండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అధికంగా ఖర్చు చేస్తారు. వ్యాపారులకు లాభం.

**సింహం:** దంపతుల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. అకారణంగా చింతిస్తారు.

**తుల:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం మీదే. కళాకారులకు సన్మాన యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చు లధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ఆర్థికంగా సంతృప్తికరం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కుంభం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సిఎం పర్యటనకు విస్తృత బందోబస్తు

## భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ దీపిక


శుక్రవారం జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ ఎం.దీపిక

**విజయనగరం, ఏప్రిల్28 ప్రభాతవార్త :** జిల్లాలోని భోగాపురంలో మే 3న నూతనంగా నిర్మించనున్న విమానాశ్రయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక శుక్రవారం తెలిపారు. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టనున్న బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఇబ్బందులు తలెత్తకుండా అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో హెలిప్యాడ్, మీటింగు స్థలం ఉన్నందున జాతీయ రహదారిపై వాహనాల రాక, పోకలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, పార్కింగు స్థలాల వద్ద ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని, అధికారులను నియమించడంతో పాటు, పర్యవేక్షించేందుకు ఉన్నత స్థాయి పోలీసు అధికారిని నియమించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనేందుకు వచ్చే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, ప్రజలకు వేరు, వేరుగా పార్కింగు స్థలాలను కేటాయించామన్నారు. ముఖ్యమైన వ్యక్తుల వాహనాలకు కేటాయించిన పార్కింగు స్థలాల్లో వారి వాహనాలను మాత్రమే అనుమతించాలని అధికారులను ఆదేశించారు. సభా స్థలం వద్ద బ్యారికేడింగు పటిష్టంగా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది నిర్వహించాల్సిన విధులను, చేపట్టాల్సిన భద్రతా చర్యలను సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించాల్సిన ప్రాంతాలను, సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగు స్థలాలను సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా సందర్శించాలని, నిర్వహించాల్సిన భద్రతా విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ, ఎస్పీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు విజయనాథ్, జి.రాంబాబు, ఇ.నర్సింహమూర్తి, జె.మురళి, బి.వెంకటరావు, సి.హెచ్.లక్ష్మణరావు, టి.వి.తిరుపతిరావు, రాజశేఖర్, జి.సంజీవరావు,ఎం.నాగేశ్వరరావు, ఎస్.తిరుమలరావు, సింహాద్రి నాయుడు, ఎల్.అప్పలనాయుడు, కె.రవికుమార్, హెచ్.ఉపేంద్ర,ఎం.బుచ్చిరాజు, బి.నాగేశ్వరరావు, ఎస్.బాల సూర్యారావు, ఆర్ఐ రమణమూర్తి, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను చంద్రబాబు నిర్వహించడం దురదృష్టకరం: మంత్రి రోజా



**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలను చంద్రబాబు నిర్వహించడం దురదృష్టకరమని పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా దరణతో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్‌ను వెన్నుపోటుపొడిచి అధికారంలోకి వచ్చిన ఘనుడు చంద్ర బాబు అన్నారు.ఏకంగా ఆయనను పార్టీ నుంచి పంపించేసారన్నారు. ఇప్పుడు అదే చంద్రబాబు ఎన్టీఆర్ శతజయంతిని నిర్వహించడం చూస్తుంటే ఆయన ఎం తకైనా దిగజారుతాడన్పిస్తుందన్నారు. తడిగుడ్డతో గొంతు కోసే నైజం చంద్ర బాబుదన్నారు. చంద్రబాబు చేష్టలకు ఎన్టీఆర్ ఆత్మ ఎంత క్షోభిస్తోందోన న్నారు. అవ సరానికి ఎలాంటి నీచానికైనా దిగజారే వ్యక్తి రాజకీయాల్లో చంద్రబాబు ఒక్కరేనన్నారు.ప్రస్తుతం చం ద్రబాబు ప్రధాని మోడీపై కపట ప్రేమను చూపిస్తు న్నారన్నారు. భార్యని కుడా చూసుకోలేనోడు దేశాన్ని ఏం ఉద్ధరిస్తాడని ప్రధాన మంత్రి నరేంద్రమోడీని చంద్ర బాబు తిట్టారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేకుండా ప్యాకేజీకి ఒప్పుకుని వచ్చిన చంద్రబాబు ఇప్పుడు ప్రత్యేక హోదా కోసం ప్రధానితో విభేదించినట్లు మాట మార్చడం చోద్యంగా ఉందన్నారు. జాతీయ మీడియాలో మోడీ విజన్ సూపర్ అని మాట్లాడుతున్నారన్నారు. నాలుక మడవడంలో చంద్రబాబు మంచి దిట్టన్నారు. చంద్రబాబు ఇప్పుడు ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళల పట్ల కపటప్రేమ చూపిస్తున్నాడన్నారు.ఆయన ఆయా వర్గాలను మోసగించిన తీరు వారుఎప్పటికి మరిచిపోరన్నారు.సిఎం జగన్ పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారన్న విషయం మొన్నటి మెగా సర్వేలో స్పష్టమైందన్నారు.



# సిఎం సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్

**విజయనగరం (భోగాపురం) ఏప్రిల్ 28ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి జిల్లా పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జెడ్పీ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఈ పర్యటన జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమని, ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్పీ దీపిక, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సీఎం సభాస్థలిని శుక్రవారం సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. హెలిపాడ్, అక్కడి నుంచి సభాస్థలికి చేరుకొనే మార్గాన్ని, శిలాఫలకాలు, భూమిపూజ, జీఎమ్మార్ ఎక్స్పీరియన్స్ సెంటర్, వేదిక, బారికేడింగ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై సంభందిత అధికారులతో చర్చించారు. పలు సూచనలు చేశారు.రాష్ట్రానికే తలమానికమైన భోగాపురం విమానాశ్రయం, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపే ఫిష్ లాండింగ్ సెంటర్, సాగు త్రాగు నీటి అవసరాలను తీర్చే ప్రతిష్టాత్మక తారకరామ తీర్థసాగర్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నందున, వాటి విశిష్టతలు తెలిపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పర్యటనలో జడ్పీ సిఈఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, ఆర్డీవో ఎం.వి.సూర్యకళ, ట్రాన్స్ కో ఎస్ఈ నాగేశ్వరావు, మత్స్య శాఖ డిడి నిర్మలకుమారి, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, డిపివో శ్రీధర్, మున్సి పల్ కమిషనర్ శ్రిరాములనాయుడు, డిఆర్‌డిఎ పిడి కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడిసుధాకర రావు, ఎస్‌డిసిలు పద్మలత, సుదర్శన దొర, వెంకటేశ్వరరావు, ఐవిడీస్ పిడి శాంతకుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

సూచిక నెం.288/2022/ఎస్1, **వేలము ప్రకటన** తేది: 25.04.2023

పల్నాడు జిల్లా ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని వినుకొండ, పిడుగురాళ్ళ, నరసరావుపేట మరియు మాచర్ల రేంజీలలో బీడి ఆకులు మరియు అడవి/ఈత మద్య 2023-24 సం॥నకు కౌలునకు (లీజు) నిబంధనల మేరకు తేది: 04.05.2023. మ.2గం.లకు పల్నాడు జిల్లా అటవీశాఖాధికారి వారి కార్యాలయము, రామిరెడ్డిపేట, పాత సమితి కార్యాలయం దగ్గర, నరసరావుపేట నందు బహిరంగ వేలము వేయబడును. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు.

DIPR.No. 9321/CL/Advt/1/1/2022-23 తేది: 28.04.2023 సం/-. జిల్లా అటవీశాఖాధికారి, పల్నాడు.

యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
తుమ్మలపల్లి యురేనియం మైన్, P.O: మబ్బు చింతలపల్లి, వేముల మండలం
YSR జిల్లా, ఆంధ్రప్రదేశ్-516349

ఆసక్తి వ్యక్తీకరణ (EOI)
EOI No. UCIL/TMPL/SCHOOL/02, తేది: 01.05.2023

UCIL తుమ్మలపల్లి, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516349 వద్ద ఒక స్కూల్ నడపడానికి స్కూల్స్ / విద్యా ట్రస్ట్ / సొసైటీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ బోర్డ్/CBSE బోర్డ్ క్రింద రిజిస్టర్ అయిన (రిజిస్ట్రేషన్ మరియు రెగ్యులేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ / కేంద్ర ప్రభుత్వం) వాటి నుండి నిర్దేశిత నమూనాలో ఒక భాగంగా క్రింద పేర్కొన్న MOU ద్వారా ఆసక్తి వ్యక్తీకరణ కోరబడుతుంది.

1. UCIL యొక్క ప్రస్తుత విద్యార్థుల సంఖ్య సుమారుగా 410 (LKG క్లాస్ నుండి 8వ తరగతి వరకు) ఆ సంఖ్య తదుపరి పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. UCIL విద్యార్థులందరికీ ప్రవేశం కల్పించిన తర్వాత మాత్రమే, బయట విద్యార్థులతో ఖాళీ స్థానాలు భర్తీ చేయడానికి స్కూల్‌కు స్వేచ్ఛ ఉంటుంది.
2. సఫలీకృతమైన ఏజెన్సీ CBSE/రాష్ట్ర ప్రభుత్వ/కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాల ప్రకారం అవసరమైన, అర్హత కలిగిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగుల ఏర్పాటుకు బాధ్యత వహించి మరియు స్కూల్‌కు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించుకొనవలెను.
3. UCIL క్రింది విధంగా బేసిక్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుంది.
   i) స్కూల్ భవన సౌకర్యం (అవసరమైన ఫర్నీచర్‌తో ప్రీఫ్యాబ్ నిర్మాణాలు) తరగతి గదులు మరియు గ్రంథాలయ సౌకర్యం, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం, సైన్స్ ప్రయోగశాలల ఏర్పాటు, క్రీడలకు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు క్రమపద్ధతిన అవసరాలకు వర్తించేటట్టుగా అనుబంధ సౌకర్యాలు పైవన్నీ కలుపుకొని ఏర్పాటు.
   ii) UCIL విద్యార్థులకు స్కూల్ బస్ సౌకర్యం
   iii) ప్రథమ చికిత్స సౌకర్యం
   iv) స్కూల్ నిర్వహణకు అవసరమైన ఏ ఇతర మౌళికతలు/సదుపాయాలు

| ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు చివరి తేది: | 22/05/2023 |
| --- | --- |

ఆసక్తి వ్యక్తీకరణ యొక్క పూర్తి ప్రకటన, దాఖలు చేయవలసిన నిర్దేశిత నమూనా కలిగిన మరియు ఇతర ముఖ్య వివరాలతో UCIL వెబ్‌సైట్ http://uraniumcorp.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. ఈ టెండర్ ప్రకటనకు సవరణలు ఏమైనా, UCIL వెబ్‌సైట్ http://uraniumcorp.in/ పై మాత్రమే ప్రదర్శింపబడతాయి.
CBC 48134/12/0003/2324

# ఎఎన్‌యు కీర్తి విశ్వవ్యాప్తం కావాలి

## జెఎన్‌టియు హెచ్, పూర్వ విసి ఆచార్య డి.ఎన్.రెడ్డి

### వర్సిటీలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సమావేశం


పూర్వ డిఆర్‌డిఓ ఛైర్మన్ ఆచార్య డి.ఎన్.రెడ్డిని సన్మానిస్తున్న ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్28, ప్రభాత వార్త:** వర్సిటీ దినదినాభివృద్ధి ద్వారా వస్తున్న కీర్తిప్రతిష్టలు విశ్వవ్యాప్తం కావాలని జెఎన్‌టియు మాజీ వీసి, డిఆర్‌డిఓ పూర్వ ఛైర్మన్, పూర్వ యూజిసి సభ్యులు ఆచార్య డి.ఎన్.రెడ్డి సూచించారు. శుక్రవారం వర్సిటీలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆచార్యడి. ఎన్.రెడ్డి మాట్లాడుతూ వర్సిటీ పురోగతి నిరంతరం కొనసాగాలని అన్నారు. జాతీయ నూతన విద్యావిధానం ద్వారా వేగంగా విద్యా విషయక అంశాలపై కొత్త అంశాలు బోధనలోకి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా డిజిటలైజేషన్ వినియోగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కేంద్ర విద్యాశాఖ అందించే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకును ఏవిధంగా మెరుగుపర్చుకోవాలి, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) నుంచి మంచి గ్రేడును పొందడం, అలాగే యూనివర్సిటీ సాధిస్తున్న ప్రపంచస్థాయి ర్యాంకులను ఏవిధంగా మెరుగుపర్చుకోవాలి అనే అంశాలపై చర్చించారు. కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ నుంచి నిధుల సమీకరణకు ఉన్న అవకాశాలను వివరిస్తూ విలువైన సూచనలు చేశారు. ఆయన సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకుని వర్సిటీ ఉన్నతికి, విశ్వవ్యాప్త కీర్తికి నిరంతరం కృషిచేస్తామని వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు.

ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, సిడిఇ డైరెక్టర్ బట్టు నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డి నేటర్ ఉదయకుమార్, పాలకమండలి సభ్యురాలు సరస్వతీ రాజు అయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శివయ్యకు చిన్నకొటాయ్ ఉత్సవం

## మే 4 నుంచి ధారాపాత్ర



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలు,సేవలు భిన్నంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 29నుంచి స్వామి అమ్మవార్లకు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు శుక్రవారం వివరించారు. ఆలయంలో స్వామి అమ్మవార్లతోపాటు అనుబంధంగా ఉన్న పరివార దేవతలకు కూడా నిత్యం ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో పెద్దకొటాయ్ ఉత్సవాలను పది రోజుల పాటు నిర్వహిస్తారు. వేసవిలో స్వామి అమ్మవార్లకు వారం రోజుల పాటు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహిస్తారు.ఈ ఏడాది శోభాకృత్ నామ సంవత్సరం చిన్న కొటాయ్ ఉత్సవం ఈ నెల 29 నుంచి మే 5వరకు నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం ప్రతి రోజూ 5.30గంటలకు ఈ ఉత్సవం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరించి గ్రామోత్సవంగా ఆలయ ఆవరణలోని పొగడ చెట్టు కిందకు తీసుకువస్తారు.అక్కడ వట్టివేళ్ళతో పందిళ్ళు, పరదాలు ఏర్పాటు చేస్తారు. అక్కడ స్వామి అమ్మవార్లకు సేవలందించి అభిషేకాలు, అనంతరం మూడు ప్రదక్షిణలు జరిపి దీపా రాధన,హారతులు అందించి ఆల యానికి చేర్చబడుతుంద న్నారు.మే 5న గ్రామోత్సవం నిర్వహిస్తామని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు.

**4 నుంచి డొల్లు కత్తెర :శివయ్యకు ధారా పాత్ర:** సంప్రదాయాలు, సంస్కతికి నిదర్శనమైన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మే నెల 4 నుంచి డొల్లు కత్తెర ప్రారంభం కానున్నట్లు ఆలయాధికారి సాగర్‌బాబు తెలిపారు. శోభకృత్ నామ సంవత్సరం వైశాఖ చిత్త శుద్ధి చవితి బుధవారం రాత్రి 12.23 గంటలకు డొల్లు కత్తెర ప్రారంభం కానున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా వాయులింగేశ్వరుని మూల విరాట్టుకు పై భాగాన ధారా పాత్ర నెలకొల్పబడుతుందని వివరించారు.ఇదే ప్రత్యేకతరహా అన్నారు. ఈ నెల 4నరెండవ కాలాభిషేకం తరువాత దారా పాత్ర ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 11నుంచి నిజ కత్తెర ప్రారంభమౌతుందన్నారు. ఈ నిజ కత్తెర మే నెల 29 వరకు కొనసాగుతుందన్నారు. 29నఉదయం 7.14గంలకు కత్తెర త్యాగం జరుగుతుం దని ఆలయ ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌అంజూరు శ్రీనివాసులు వివరించారు. ఈ సమ యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# మే 13న ఉమ్మడి జిల్లాలో లోక్ అదాలత్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** మే 13న నిర్వహించనున్న లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని అనంతపురం, సత్యసాయిజిల్లా కలెక్టర్లు ఎం.గౌతమి, అరుణ్‌బాబు, ఎస్పీలు కంచి శ్రీనివాస రావు, ఎస్వి మాధవ్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అండర్ ట్రయల్స్‌గా ఉంటూ జైళ్లలో ఉంటున్న బాధజతుల కేసులకు సంబంధించిన చార్జిషీటు త్వరగా ఫైల్ చేయాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఎస్పీలను కోరారు. ఈ సమావేశంలో అత్యాచారానికి గురైన ఓ బాధితురాలికి పరిహారంగా రూ.7లక్షలు అందించాలని నిర్ణయం తీసుకున్నారు.

# విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తాం

## కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో :** పెనుకొండ పరిసర ప్రాంతాల్లో విద్యా రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ అన్నారు. పట్టణంలోని శ్రీపరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో కియా లైబ్రెరీ బ్లాక్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కబ్డాంగ్ లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త అధ్యాయాన్ని నెలకొ ల్పుతూ కియా లైబ్రెరీ బ్లాక్‌ను ప్రారంభించడం పట్ల కియా ఇండియా ఆనందంగా ఉందన్నారు. ఈ కళా శాలలో చదువుతున్న పెనుకొండ, రొద్దం, సోమం దేవపల్లి, కొత్తచెరువు మండలాల్లోని 83 గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఈ సదుపాయం లెర్నింగ్ హబ్‌గా మారనుందన్నారు.

కియా లైబ్రెరీ బ్లాక్ అనేక కార్యక్రమాల ద్వారా పొరుగు ప్రాంతాలను మెరుగు పర్చడంలో మా అంకితభావానికి నిదర్శనమన్నారు. సమాజంలోని అన్ని విధాలుగా సహాయం చేయడానికి సిఎస్ఆర్ కార్యకలాపాలను కొనసాగిస్తామని ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలో కియా లైబ్రేరీ బ్లాక్ ప్రారంభోత్సవం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ డిజిటల్ లైబ్రేరీ ద్వారా విద్యార్థులు మ రిం తగా విజ్ఞానాన్ని పెం పొందించుకోవాలని తెలిపారు. ఈ కా ర్య క్రమంలో కియా ప్రతి నిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం పబ్లిక్ నోటీసు
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ముంబై - పూణే రోడ్, అకుర్ది, పూణే – 411035

సంబంధిత ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు BFL ద్వారా తెలియజేయబడునది ఏమనగా, పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఋణం తీర్చవలసిన సమయానికి ఋణగ్రహీతలు ఆ ఋణానికి సంబంధించి తీర్చవలసిన ఋణాన్ని తీర్చకపోవడం వల్ల లేదా అవసరమైన మార్జిన్ అందించాలేకపోవడం వల్ల ఋణం తీసుకొనే సమయంలో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు "యథాతథంగా" వేలం వేయబడతాయి. బిడ్డర్లు క్రిం కింది నిబంధనలకు కట్టుబడి ఉండాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ఈ పబ్లిక్ నోటీసు (లోన్, ఆభరణాలు, స్థూల బరువు, స్థలం, వేలం తేదీ) యొక్క పూర్తి వివరాలను యాక్సెస్ చేయడానికి ఈ పక్కన ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేయండి
(b) ఈ పబ్లిక్ వేలానికి సంబంధించిన పూర్తి బిడ్డర్ నిబంధనలను, షరతులను ("T&CS") చదవడానికి, ఈ వెబ్‌లింక్‌ను యాక్సెస్ చేయండి - https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf;
(c) షరతులను అర్థం చేసుకోవడానికి వేలం తేదీకి ముందు లేదా ముందు ఫ్రండ్ టాన్స్‌ఫర్ (NEFT/RTGS) ద్వారా 25,000/- ఆర్నెస్ట్ మనీ డిపాజిట్ పంపించాలి.
(d) ఉదయం 10 గంటలకు వేలం జరిగే వేదిక వద్ద స్వయంగా హాజరు కావాలి;
(e) వేలం జరిగే వేదిక వద్దకు చెల్లుబాటయ్యే ఐడి కార్డ్ లేదా పాన్ కార్డ్ తీసుకువెళ్ళాలి

నన్ను స్కాన్ చేయండి

వేలం జరిగే వేదిక మరియు తేదీలో ఏదైనా మార్పు ఉంటే, వేలం క్రేందంలో తెలుస్తుంది. పైన పేర్కొన్న నిబంధనలకు మీ బిడ్ సమర్పణ డీమ్డ్ యాక్సెప్టెన్స్ గా పరిగణించబడుతుంది. పబ్లిక్ క్రేలం వికయాన్ని నిలిపివేసినా లేదా రద్దు చేసిన సందర్భంలో, BFL మే, ఋణగ్రహీత (లు) అక్కడే ఉన్న సందర్భంలో కూడా ఆభరణాలను వేలం ద్వారా విక్రయించే హక్కును కలిగి ఉంటుంది. ఏవైనా విచారణల కోసం, మీరు ఈ ఇమెయిల్ ID వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు – gold.auction@bajajfinserv.in

అడోని (12-05-23): P4J4GOL4040674, 4193165, 4052129 అక్కయ్యపాలెం GI (12-05-23): PI90GOL3957149, 4102584, 4055262, 4161504, 3836480, 4160844, 3900034 అమలాపురం (12-05-23): P5T2GOL4029591, 4170208, 4010180, 4144423, 4136424, 4144481, 4046605, 4028978, 4036914, 4036674, 4039339, 4043300, 4043552, 4020661 అనకాపల్లి (12-05-23): P570GOL4036382, 3957725, 3957605, 3964427, 4139675, 4124652, 4124567, 4105601, 3870771, 4036430, 4009817, 4010003, 4010167, 4122038, 4052388, 4052285, 4036116, 4036149, 4171745, 3901115 అనంతపూర్ (12-05-23): P567GOL4060204, 4060105, 3965140, 4046470, 4078574, 4106473 భీమవరం (12-05-23): P519GOL4109972 చీరలు (12-05-23): P6R9GOL4032149, 3928269, 3857854, 3929011, 4195136, 4144082, 3965326, 3965223, 4022984, 4043353, 4177479, 4060866, 4192690, 4061026, 3877223, 3877116, 4010121, 4086864, 4086906 కడపా (12-05-23): P583GOL4112893, 4036342 డాబాగార్డెన్స్ GL (12-05-23): PI55GOL4113914, 4135721 ధర్మవరం (12-05-23): P6Z7GOL4040020 ద్వారకా నగర్ GL (12-05-23): PI52GOL4090673, 4130516, 4029886, 4110786, 4114766, 4191847, 4102757, 4037122, 4151669, 4131429, 4007410, 4160912 ఏలూరు (12-05-23): P566GOL4044084, 4143669, 4051991, 4036611, 4036633, 4121981, 4121926, 4027620, 4170710 గిద్దలూరు (12-05-23): PU35GOL4036126 గుడివాడ (12-05-23): P563GOL4103503, 4177030, 4144184, 4061447, 4136199, 4145314, 4013779, 4136680, 4136750, 4044574, 4045032, 4144541, 4121566, 4043198, 4036294, 4037080, 4037119 గూడూరు (13-05-23): P5N7GOL4125132, 4130383, 4124962, 3929997, 3929906, 3929857, 4067770 గుంటూరు (13-05-23): P443GOL4105092, 4105205, 4152194, 4038722 HB కాలనీ GL (13-05-23): PI58GOL3861334, 4063476, 4193042, 4113780 హిందూపూర్ (13-05-23): P4J6GOL4192998, 4137114, 4027978 జంగారెడ్డిగూడెం (13-05-23): PU29GOL4078628, 4079049, 4129077, 4146762, 4110801, 4043467, 4136662, 4171932, 4170410, 4170348, 4170237, 4177982 కాకినాడ (13-05-23): P469GOL4110395, 4172423, 4172353, 3914837, 3914853, 4186500, 4122931 కంచర పాలెం GL (13-05-23): PI54GOL4001717, 4155077, 4097878, 4147157, 4088619, 3900108 కావలి (13-05-23): P6L6GOL4036870, 4037013, 4053779, 4053945, 4070150, 4095278 కొత్తపేట గుంటూరు (13-05-23): P73FGOL4087661, 4046883, 4153142, 4003296, 4110199, 4020830, 4045155 కూర్మన్నపాలెం GL (13-05-23): PI57GOL3862145, 4022626, 4131741, 3874513, 3848086, 4056236, 4091075, 4090967, 4083561, 4083722, 4083128, 4184988, 4185052, 4160942, 4112176, 4158479, 3849004, 4103345, 3899007, 4160039, 4145514, 4124692, 4139749, 3934880, 4000074, 4122533, 3927989 కర్నూలు (13-05-23): P482GOL4139130, 4139174, 4177721, 4028493, 4139087, 4139057, 4138972, 3878452, 4106193, 4088093, 4027611, 3915634, 4009470, 4139015, 3919675, 4087284, 4046218, 4006725, 4006802 మచిలీపట్నం (13-05-23): P5L7GOL4165460 మదనపల్లె (13-05-23): P6Q8GOL4014910, 4086810, 4086786 మధురవాడ GL (15-05-23): PI93GOL4154500, 3307668, 4090564, 4194936, 4195007, 4185113, 4010123, 4113879, 3940733, 4110699 మార్కాపూర్ (15-05-23): PW03GOL4044034, 4028101, 3890258, 3890214, 4053056, 4185393, 4143852, 4145327, 4081614 మర్రిపాలెం GL (15-05-23): PI94GOL4194835, 4053498, 4110570 నంద్యాల (15-05-23): P4J5GOL4138869, 4052117, 4103714, 4103654, 4103836, 4154174 నరసరావుపేట (15-05-23): P6W7GOL4177822, 4145254, 4145142, 3993876 నెల్లూరు (15-05-23): P468GOL4145037, 4107019, 3871161, 4192639, 4192682, 4192967, 3952476, 3952550, 3952571, 3952632, 4078558, 4043724, 4053084, 3899542, 4192139, 4112550, 3949417, 4139576, 4159549, 4159736, 4110131, 4110143, 3951234, 4003913, 4015750, 4015682, 4110196, 4162218, 3848217 నెల్లూరు GI (15-05-23): P19IGOL4052286, 4052372, 4052515, 4052559, 4052447, 4052219, 4121727, 3877685, 3871349, 3882694, 3935469, 3935600, 3935556, 3935415, 3935489, 4091254, 4103284, 3950861, 4153697, 3913876, 4111730, 3907262, 3907467, 3844124, 3948373, 3950942, 3964348, 3964256, 4071067, 4138297, 4054392, 3965215, 4098408, 3979893, 4105799 కొత్త గాజువాక GL (15-05-23): PI53GOL4083133, 4146719, 4158627, 4007386, 4172538, 4082861, 4089372, 4166807, 4166616, 4166698, 4166767, 4166889, 4095380, 4067692, 4187596 పాతది గాజువాక GL (15-05-23): PB47GOL4144035, 4009309, 4009736, 4124738, 4184671, 4110082, 4144244, 4111921, 4137666 ఒంగోలు (15-05-23): P564GOL4132074, 4153586, 4161684, 4187263, 4187328, 4110459, 4110463, 4165421, 4020785, 4177857, 4002098 పాలకొల్లు (15-05-23): P6Y1GOL4192581 పెదవాల్తైర్ GL (15-05-23): PI56GOL4186750 పెందుర్తి GL (16-05-23): PI92GOL3863745, 3901348, 4158761, 3928024, 4069691, 4032470, 4030295, 4135737, 4165207, 3480671, 4045755, 3999785, 4102460, 4177206, 4061166, 4128822, 4059978, 4022440, 4081692, 4097715, 4071142, 4154575, 3836890, 4105645, 4099077, 4045256, 3868021, 4082890, 4001316, 3848317 పిడుగురాళ్ల (16-05-23): PT59GOL4029120, 3867887 పీలేరు (16-05-23): P6U9GOL4121233, 3985920, 3959935 ప్రొద్దుటూరు (16-05-23): P6Y2GOL4052118 రైల్వే కోడూరు (16-05-23): PW04GOL3707820, 4078290, 3951543, 3948650, 3858083, 3958794 రాజమండ్రి (16-05-23): P467GOL4088613, 4060997, 4154403, 4139324, 4147470, 4032925, 3856472, 4130343, 4040422, 4063230 రాజం (16-05-23): PU36GOL4180310, 4051088, 4078571 రవీంద్ర నగర్ GL (16-05-23): PI95GOL4129185, 4138896, 4006971, 4173400, 4129544, 3899262 రాయచోటి (16-05-23): P6Y3GOL3912759, 4096081, 4095959, 3830950, 4008238, 4008323, 3831329, 4196228, 3980592, 3980690, 4169985, 4031155, 3964236, 3830741, 4114331 శ్రీకాకుళం (16-05-23): P525GOL4170436, 4122505, 4122425, 4170487, 4170325 శ్రీకాళహస్తి (16-05-23): PX96GOL4135608, 3914375, 3971951 శృంగవరపు కోట (16-05-23): P25WGOL3958943, 4043711, 4078435, 4016236, 4171836, 4112310, 4090147, 4137300, 4114578, 4137478 సూళ్లూరుపేట (16-05-23): PT47GOL3862375, 4159068, 3914634, 3836644, 3890423, 4177041, 4152091, 4082971, 4192874, 3981981 తాడేపల్లిగూడెం (17-05-23): P6I5GOL4161778 తాడిపత్రి (17-05-23): P6F5GOL4129074, 4129699, 3964097 తణుకు (17-05-23): P6I4GOL4131921, 3897439, 4143730, 4001356, 4123330, 4122228, 4123096, 4152442, 3982303, 4185598, 3844317, 3981720, 3981836, 4098226, 3845505, 3966127, 3966240, 3966019, 4062851, 3956831, 3956667, 3951172, 4110189 తెనాలి (17-05-23): P5L0GOL3829448, 4131571, 4171710, 3979307 తిరుపతి (17-05-23): P442GOL4138561, 4138366, 4139065, 4139241, 4138641, 4138685, 3981550, 4139034, 4137714, 4180539, 3899583, 3899353, 3963439, 4138809, 3854993, 3963991, 3963964, 4154275, 4062792, 3989575, 4079471, 4031072, 4130798, 4121065, 4095674, 4135585, 3978428, 3957526, 4071618, 3980747, 3982702, 3967111, 3972037, 3971932, 3935662, 3973721, 3973563, 3973861, 4044682, 4170794, 4082644, 3982533, 3974640, 3974757, 3971456, 4146465 తుని (17-05-23): P6I3GOL4122846, 4122706, 4130876, 4131051, 4136658 విజయవాడ (17-05-23): P409GOL4123710, 4124785, 4110286, 4139615, 4020660, 4081089, 4139716, 4138830, 4139778, 4139740, 4078535, 3959384, 3904629, 3904621, 3966781, 4031341, 3913115, 4138864, 4171951, 4122597, 4061642, 3967349, 3967037, 3967104, 4028779, 4131551, 4131568, 4137196, 3855064, 3935136, 3935003, 4029054, 4029093 విజయవాడ అడిషనల్ (17-05-23): PA76GOL4046105, 4130299, 4124714, 4124781, 4178410, 4147909, 4147876, 4068468, 4144916 వైజాగ్ (17-05-23): P408GOL4078619, 4043957, 4104392, 4158981, 4002037, 3980569, 3849360, 4112639, 4146578, 4021526, 4146905, 4080360, 4061991, 3843755, 4129956, 4029681, 4106880, 4061683, 4044756, 4160695, 4020499, 4195072, 4037152 వైజాగ్ గోపాలపట్నం GL (17-05-23): PB91GOL3985237, 4032758, 4110114, 4070006, 4194824, 4054152, 4054892, 4043563, 4017137, 4110144, 4120762, 4046054, 4043623, 4172129, 4098063, 4089540, 3645979, 4144500, 4070501, 4194688, 4014228, 4051490 విజయనగరం (17-05-23): P470GOL3932839, 4106816, 3924587, 3933095, 3933237, 3705484, 3978936, 4082405, 4082511, 4099026, 4195867, 4196080, 4160326, 4187753, 4170150, 3924659, 4173121, 4173200, 3885548, 3899410, 3898970, 4138061, 4064081, 3673016

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలను నేర్పుతుంది.

-జార్జి బెర్నార్డ్ షా

# ఆరోగ్యాన్ని కాటువేస్తున్న కల్తీపాలు!


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగునీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధులవరకు సేవించే పాలల్లోకల్తీ. అదీఇది అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగామారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లోకల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్న, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి కల్తీకి అవినాభావ సంబంధంఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలోకల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవజీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటిరసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైనపాలు లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. అయితే ప్రపంచ దేశాల్లో అక్కడక్కడ పాలల్లో కల్తీ బయటపడితే పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. చేసినవారిపై తిరుగులేని శిక్షలు వేస్తున్నారు. ప్రపంచ పాలవ్యాపారాన్నే శాసించే న్యూజిలాండ్ దేశపు ప్రధాన కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెరపోయారు. ఆ దేశ ప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించగలిగింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసార్లు కల్తీ పాలు బయటపడినా నిర్దిష్టమైన చర్యలులేవనే చెప్పొచ్చు. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించేపాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రత ప్రమాణ మండలి ఏనాడోవెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలునిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై ఏం చేస్తున్నారని పాలకులను నిగ్గతీసి అడిగింది. ఈ దుర్మార్గాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కూడాఉన్నాయి. వాస్తవంగా చూస్తే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్ఫైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేసేందుకు కల్తీపాలను మార్కెట్లోకి తెస్తున్నారు. ముఖ్యంగా హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీపాలను కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు అధికారులకు చిక్కారు. ఒకపాల వ్యాపారిపై ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేస్తున్న కృత్రిమ పాలను కనుగొన్నారు. ఇక గ్రామాల నుంచి వచ్చేపాల అమ్మకందారులు ఎక్కడ పడితే అక్కడ ఏ నీళ్లులంటే ఆ నీళ్ల పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతుందో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు ఆ పాడిపశువులనుఅమ్ముకున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉందంటే గతంలో గ్రామాల నుంచి నగరాలకు పాలు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల నుంచే గ్రామాలకు ప్యాకెట్ పాలు వెళ్తున్నాయంటే పాల ఉత్పత్తి ఎంతగా పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. పాడిపశువుల నిర్వహణ ఆర్థికభారంగా మారి వాటిని వదిలించుకునే రైతులసంఖ్య పెరిగిపోతున్నది. గ్రామాల్లోని చిన్నపాటి డెయిరీలు మూతవేసే బాట పడుతున్నాయి. ఖర్చులకు తగినట్లుగా పాలధరగిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. పెద్ద డెయిరీల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఒకనాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేశవ్యాప్తంగా పేరున్న విజయ్‌డెయిరీ ఇప్పుడు ఏదో నామమాత్రంగా నడుస్తూ ఉనికిని కాపాడుకుంటున్నది. ఇప్పటికైనా పాలకులు పాడిరైతుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పాడిపరిశ్రమఅభివృద్ధికిచేయూతనివ్వాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింత పెరిగి కల్తీ సామ్రాట్లు విజృంభించి ప్రజారోగ్యాన్ని కాటువేసే ప్రమాదముంది.

అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.



మార్టిన్ లూథర్ కింగ్

ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.



శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు

### అన్నదాతలను ఆదుకోవాలి

రాష్ట్రంలో మంగళవారం రాత్రి కురిసిన కుంభవృష్టి వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో కొన్ని వేల క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. కల్లాల్లోని ధాన్యం వాన నీటిలో కొట్టుకుపోయింది. ఈఅకాల వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. కూరగాయలు, పండ్లు, తదితర పంటల కర్షకులకు వడగండ్ల వాన కన్నీటిని మిగిల్చింది. దాదాపు లక్షల ఎకరాల్లో నష్టంజరిగింది. ఇలాంటి తరుణంలో అన్నదాతకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ. 10వేల ఆర్థిక సాయం అందిస్తామని రైతులను మంత్రి హరీష్‌రావు ఓదార్చారు. సర్కారు ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం సరైన సమయంలో అందించాలి. పరిహారంతక్షణం వారిఖాతాల్లో జమయ్యేలా లేదా చేతికి అందేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలి. ఇందులో సర్వేలో పేరుతో జాప్యం జరగకుండా చూడాలి. ఏదేమైనా ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకొని ఆదరించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేయాలి

ఉద్యోగులు, పింఛనుదారులు, పాత్రికేయుల ఆరోగ్య పథకాన్ని ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ట్రస్టులేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపిస్తోంది. నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. తామూ ఒక శాతం వరకూ వాటా చెల్లిస్తామనిచాన్నాళ్లుగా ఉద్యోగస్తులు ప్రభుత్వానికి విన్నవిస్తూ వస్తున్నారు. తాజా బడ్జెట్‌లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ట్రస్టు నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలంగాణప్రభుత్వంప్రకటించింది. ఇందులో ఉద్యోగులను భాగస్వాములను చేసి విధి విధానాలను వెంటనే ఖరారు చేయాలి. అన్ని వ్యాధులకు నగదు రహిత చికిత్స వెంటనే అందించాలి.

- బాలాజీ, హనుమకొండ

### జనగణన సర్వే నిర్వహించాలి

దేశంలోబిసి జనగణన సర్వేనిర్వహించాలి. ఎవరికుల జనాభాలెక్కల ప్రకారం వారు హక్కులు పొందటమే ప్రజాస్వామి క సామాజిక న్యాయం. ఇది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన కూడా. దేశంలో బిసి జనాభా 70కోట్లు. మొత్తం జనాభాలో ఇది 56శాతం. 90ఏళ్ల నాటి డేటా ఆధారంగానేఇప్పటికీ అవే రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. దీంతో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయి. ప్రభుత్వాలు వెంటనే సర్వే నిర్వహించాలి.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### నిర్బంధం తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభలకు విద్యార్థులు, మహిళలను బలవంతంగా తరలిస్తున్నారు. మండువేసవిలో ఎండకు తట్టుకోలేక సభ ప్రారంభం కావడంతోనేవారు వెనుదిరగడం, మీడియాలో అవే ప్రసారం కావడం చూస్తున్నాం. ఇలా నిర్బంధంగా తరలించడం వల్ల సాధించిందేమిటి? ఎవరు ఆదేశిస్తున్నారు. ఒక సభ నిర్వహణకు కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు పెడుతున్నారు. ఇందులో కూడా భారీ అవినీతి చోటు చేసుకుంటుంది. అయినా సభకు తీసుకువచ్చిన జనానికి కనీసం మంచి నీరు కూడా ఇవ్వనిదుస్థితి. మరోవైపు సభజరుగుతున్న ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే ప్రజలకు అనేక ఆంక్షలు పెట్టి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారు. ఏమి ఆశించి ఇలా చేస్తున్నారో పాలకులు సమీక్షించుకోవాలి. ఈ అపసవ్యపోకడలతో ప్రజావ్యతిరేకత మరింత పెరగడం తప్ప ప్రయోజనం శూన్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పరిష్కారం చూపాలి!

అయిదు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి పేదల ఇళ్ల స్థలాల కోసం దఖలుపరిచిన భూమికి రైతులకు పరిహారం అందక ముఖ్యమంత్రికి మొర పెట్టుకుందామని రైతులు శ్రీ సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి కాన్వాయికి అడ్డుపడితే వారి మొర ఆలకించకుండా వెళ్లిపోయారు. కనీసం ఆ తర్వాత అయినా జిల్లా కలెక్టర్‌కు సమస్యపరిష్కరించమని అయినాఆదేశించవచ్చు. అదీ జరగలేదు. ప్రజల వద్దకు పాలన అంటారు. ప్రజలే మీ వద్దకు వస్తే మొహంచాటేస్తారా! ఒక్క అమరావతి రైతులేకాదు, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులంతా సంఘటితం అయితేనే పాలకులు దిగి వస్తారు. అప్పుడే తమ సమస్యలకు న్యాయబద్ధ పరిష్కారం దొరుకుతుంది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### మిషన్ వాత్సల్య గడువు పెంచాలి

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం గడువు ఏప్రిల్ 30వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉంది. ఈ పథకం కోసం దరకాస్తులు చేసుకోవాలంటే విద్యార్థుల స్టడీకి సంబంధించిన బోనోఫైడ్ సర్టిఫికేట్ అవసరం ఉంది. కానీ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగింది. బ్యాంకు అకౌంటు ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగులు సంబంధిత సర్టిఫికెట్ల కోసం కుల, ఆదాయం, నివాసం, ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు ప్రతిరోజు తిరిగినా సకాలంలో పనులు జరగడం లేదు. కావున మిషన్ వాత్సల్య పథకం గడువును పెంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు బతుకుతో రాజకీయ క్రీడలెన్నాళ్లు?

**అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి.**

దామెర్ల సాయిబాబ

'ఉత్తమ్ ఖేతి, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగ్' అన్నారు వెనుకటికి పెద్దలు. ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండూ పనులు చేతకాని వాడిని ఉద్యోగానికి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరోదారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్య్రం సాధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంపూని వరుణుడు దెబ్బ మీదదెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే ఫిబ్రవరి, మార్చిల్లో వర్షాలు ఏమిటి? అకాల వర్షాలతో వేల కోట్ల రూపాయల పంటలు దెబ్బతినడం ఏమిటి? కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టికాలాలు, అందుకనుగుణంగా సాగుచేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగ్గట్టుగా తయారుచేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇటీవల కాలంలో ఫిబ్రవరి నెలలోనే వర్షాలు ఆరంభంకావడం రైతాంగానికి సరికొత్త అనుభవాన్ని కలిగిస్తున్నాయి. గతవారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లతో కోట్లాది రూపాయల విలువైన అన్నదాతల కష్టం వర్షార్పణం అయింది. రైతులు రాత్రనక పగలనక నెలలతరబడి శ్రమించి పండించిన పంట చేతికి అందకుండాపోయింది. పొలాల్లో వరి పంట నీటమునిగి కొందరు, పంట నూర్పిడి పూర్తి చేసుకొని మార్కెట్లో అమ్ముకోవడానికి తీసుకొచ్చిన మరికొందరు వడ్లు తడిసి ముద్దయి నీటిపాలైపోతే ఆ రైతుల వేదన వర్ణనాతీతంగా ఉంది. వాస్తవంగా ఫిబ్రవరిలో పూతదశలోనే పడిన వర్షాలకు చాలావరకు పూతరాలిపోయింది. ఇప్పుడు ఈ వడగండ్ల వానలతో కాయలే కాదు కొన్ని ప్రాంతాల్లో ఆకులుకూడా లేకుండా చెట్లు మిగిలాయి. మొత్తం మీద మరో వారం పదిరోజుల్లో చేతికి అందివస్తుందన్న పంటలు అకాల వర్షాలతో తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అంతుచిక్కక ఆందోళనతో కుదేలైపోతున్నారు. ఇంకొకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి రైతుల పట్ల ఎంతో ఆవేదనతో స్పందించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలరూపాయలు నష్టపరిహారాన్ని ప్రకటించారు. మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆయాప్రాంతాల్లో పర్యటించి నష్టపోయిన అన్నదాతలను ఓదార్చుతున్నారు. అండగా ఉంటాం, ధైర్యం కోల్పోవద్దని ఓదార్చుతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా రైతులకు నమ్మకం కలగడం లేదు. ఇక ఎంతమంది మంత్రులు వచ్చినా ఎన్ని బృందాలు వచ్చినా చూసిపోయేవారే తప్ప తమను ఆదుకునేవారు లేరని నష్టాలబారిన పడిన రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నోసార్లు ఇలాంటి అనుభవాలు ఎదురైనాయంటున్నారు. కొన్ని సందర్భాల్లో సహాయం అందించినా నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది గోరంత అనేది వారివాదన. ఎన్ని రాయితీలిస్తున్నట్లు ప్రకటించినా మరెంతో చేస్తున్నామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరు నేతలు ఆలోచించాల్సిన విషయమిది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం కొంతలో కొంత రైతులకు ఊరట కలిగిస్తుంది. అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులకు పెట్టుబడి కింద ఇస్తున్న ఆర్థిక సహాయంఅంతో ఇంతో చేయూతనిస్తున్నది. రైతులకునేరుగా అందే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరంఉంది. వరదలు, కరవులు లాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా అందులో అవేవీ రైతులకు నేరుగా చేయూతనివ్వడం లేదు.

### ఒక్క మాట

ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో ఏమో కానీ రైతుల పాలిటి శాపంగా పరిణమిస్తున్నది. కూలీల కొరత తీవ్రరూపం దాల్చింది. కూలీలు దొరకక, దొరికినా వారు డిమాండ్ చేసిన రేట్లు చెల్లించలేక 'కాడి కిందపెట్టిన రైతులెందరో ఉన్నారు. ఎవరు అడగని జనాకర్షణ పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నాయి. ఇందుకు కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఆ పథకాలు కావాలని ఎవరూ అడగలేదు. ఉద్యమించలేదు. ప్రభుత్వాలే తమంతటతామే ప్రకటించి అమలు చేస్తున్నారు. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. రైతుల విషయంలో ఆ శ్రద్ధ చూపకపోడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ముఖ్యంగా కేంద్రపెద్దలు రైతుల విషయంలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని విమర్శలు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పిడికెడు మంది లక్ష్మీపుత్రుల విషయంలో చూపే ఆసక్తి, శ్రద్ధలో పదోవంతు కూడా కోట్లాది మంది రైతుల విషయంలో చూపలేకపోవడం బాధాకరం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర పెద్దలు ఐదేళ్లు దాటిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పెట్టుబడి రెండింతలు పెంచారు. మరొకపక్క వ్యవసాయానికి మూలమైన నకిలీ, నాసిరకం విత్తనాల సరఫరాను నిరోధించేందుకు, పటిష్టమైన చట్టం తీసుకురావాలనే రైతుల విజ్ఞప్తులను ఏనాడో అటకెక్కించారు. మొత్తం మీద ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటి మానవుడు చేస్తున్న దగా కారణంగానే రైతులకు ఈపరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. ప్రభుత్వ వైఫల్యాలను స్వామినాథన్ కమిషన్ ఏనాడో ఎండకట్టింది. నిజమైన భారతదేశంగ్రామాల్లోనే ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్య్రఫలాలు అందినట్లు అవుతుందని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించి మన ఆర్థిక విధానాల రూపకల్పనచేస్తేనే వాస్తవికమైన ఆర్థికాభివృద్ధిని చూడగలుగుతాం. వ్యవసాయరంగంపై చిన్నచూపు చూడడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త వంగడాలతో దిగుబడులు పెంచుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకొంటూ పురోభివృద్ధి దిశలో దూసుకుపోతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి రెండు మూడు దశాబ్దాల నాటి కాలం చెల్లిన వంగడాలతో కాలం గడుపుతున్నాం. మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలు లేవు. ఎరువులు, పురుగుమందుల వాడకంలో మెలుకువలు కనిపెట్టలేదు, కనిపెట్టినా అధికశాతం రైతులకు వాటి పట్ల అవగాహన కల్పించడంలేదు. మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణలేదు. అవసరం మేరకు గోడౌన్లు లేవు, శీతలగిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు ఏ ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాగం లేదు. ఇక పంటల బీమాపథకం ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇలాంటి ఎన్నోలోపాలతో మన దేశంలో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. ఇలా ఎన్నో సమస్యలతో సతమతమౌతున్న అన్నదాతలకు ఈ అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి. ఆ కోణంలో ఎన్నో మాటలు, హామీలు ఎంతోకాలంగా ఇస్తున్నారు. కానీ అవి ఆచరణ రూపం ఎప్పుడు దాలుస్తాయో ఏమో. ఆరున్నర దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా… అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ పల్లెటూళ్లల్లో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవయని అరిచేవాళ్లు ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు. పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లు నీవేదిక్కని ఒత్తురు పదవోయ్ రోజులు మారాయి అంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆరోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యే రోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ●

# కేంద్ర విధానాలతో కుంటుపడుతున్న పారిశ్రామిక రంగం!

మోటె చిరంజీవి

కరోనా సంక్షోభం ముగిసి రెండేళ్లు అవుతున్నా గాని దేశంలో పారిశ్రామిక రంగం అభి వృద్ధికి నోచుకోలేక బలహీనంగా నడుస్తున్నది. 2021 అక్టోబరుతో చూస్తే 2022 అక్టోబరులో పారిశ్రా మికోత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతంలోకి జారుకోవడమే ఇందుకు నిదర్శనం. నిజానికి పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడడానికి కరోనా లాక్‌డౌన్ కారణం అని అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే తెలంగాణరాష్ట్రం పారిశ్రామిక విధానంలో ముందుకు సాగుతున్నది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకుగాను తెలంగాణ ప్రభుత్వం టిఎస్ ఐపాస్‌ను ఏర్పాటుచేసి యువ వ్యాపారులను ప్రోత్సహిస్తుంది. 2011-2012 నుంచి 2019-2020 మధ్య పారిశ్రామికోత్పత్తి సూచి ప్రకారం సగటు వార్షిక పెరుగుదల 3.2శాతం. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే చాలా తక్కువ అని చెప్పొచ్చు. 1956 ఆధారిత సూచి ప్రకారం పారిశ్రామికోత్పత్తి యేటా ఏడు శాతం కంటే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇక 2004-2005 నుండి 2014-2015 మధ్య కూడా సగటు వార్షిక వృద్ధి రేటు 5.87శాతం నమోదయింది. కానీ ఇటీవల కాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడిందని, దీనికే కేంద్రంలోని బిజెపి ఆర్థిక విధానాలే కారణంగా చెప్పవచ్చని ఆర్థిక రంగ నిపు ణులు చెబుతున్నారు. పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత చిన్న, మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి దిగుమతులు పెరగడం కారణాలుగా చెప్పవచ్చు. పెరుగుతున్న ఆర్థిక అసమానతల వల్ల మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణంగా తెలుస్తుంది. పారిశ్రామిక ఉత్పత్తిని విశ్లేషిస్తే మూలధన వస్తువులు వినియోగ వస్తువులుగా చెప్పుకోవచ్చు. రెండు కేటగిరిల్లో వినియోగ వస్తువుల సూచిక 2011-2012 సగటు కంటే గణనీయంగా తగ్గింది. అలాగే ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతూ ఉండడం కూడా పరిస్థితులను దిగజార్చుతున్నది. ఇక నిర్మాణ ఉత్పత్తి, సేవా రంగాలు కూడా మంద గిస్తుండడంతో లక్షలమంది ఉద్యోగాలను కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షలకు పైగా ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది అర్హులైన జనాభాకు 16మంది మాత్రమే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్నారు. 85కోట్ల శ్రామిక వర్గంలో 93 శాతం ఉద్యోగులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2016లో నోట్ల రద్దు కూడా ఒక పెద్ద సమస్యగా చెప్పవచ్చు. మోడీ సర్కారు నిర్ణయం సమాజంలో పెద్ద అలజడిని రేపింది. నోట్లరద్దుతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులు కుదేలవుతున్నారు. అలాగే జిఎస్టీ కూడా దెబ్బతీసింది. మరోవైపు బడా వ్యాపారులు దీన్నే అదునుగా చేసుకొని విపరీతంగా లాభం గడిస్తున్నారు. నరేంద్రమోడీ దేశంలో పారిశ్రామికాభివృద్ధి కోసం మేకిన్‌ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించి నిర్దేశించుకున్న లక్ష్యాలు మాత్రం ఉత్తమాటలే అయ్యాయి. పాలకుల విధానాలే కారణం అన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నప్పుడు ఆశ్రిత పక్షపాతంతో కొంత మంది కార్పొరేట్లకు పన్ను రాయితీలు, ఉద్దీపనలు, రుణమాఫీలు కల్పించడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది తప్ప దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పుంజుకోలేదు. దీంతో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధులు సేకరించాలన్న తపనలో పదోవంతు జిడిపి బలోపేతం చేయాలని కేంద్రానికి ఉన్నా భారత్ వృద్ధిపథంలో నడిచేది అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపాదన అమ్మేస్తూ దేశాన్ని పేదరికంలోకి నడుపుతున్నారని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో గడిచిన 8 ఏళ్లలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సమాచారం కేంద్ర ప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ నివేదిక బయటపెట్టింది. మరోవైపు గడచిన ఎనిమిది ఏళ్లలో నిత్యావసర ధరలు ఏకంగా 300శాతం పెరిగాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం పడింది. గృహపకరణాలు ఇతరత్రా వస్తువుల కొనుగోలు తగ్గడంతో డిమాండ్ క్షీణించి పారిశ్రామిక అభివృద్ధి ఇదే ప్రధానమైనదని పరిశ్రమల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ●

# ఆధిపత్యపోరులో సతమతమవుతున్న సూడాన్



పిన్నింటి బాలాజీరావు

సూడాన్‌లో సైన్యం, పారామిలటరీ బలగాలమధ్య జరుగుతున్న పోరు ఉధృతంగా సాగుతోంది. సుడాన్‌లో అంతర్యుద్ధంతో ప్రపంచమే ప్రమాదంలోకి వెళ్లే పరిస్థితులు దాపురించాయి. సాయుధ బలగాలు సెంట్రల్ పబ్లిక్ ల్యాబ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆ ల్యాబ్‌లో పోలియో, మీజిల్స్ సహా ఎన్నో రకరకాల వ్యాధులకు సంబంధించిన నమూనాలున్నాయి. జరగకూడనిది ఏదైనా జరిగి బయటకు లీక్ అయితే జీవ వినాశనానికి దారితీసే ప్రమాదం పొంచి ఉంది. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఆహారం, నీరు, నిత్యావసరాలు కరవై ప్రజలు అలమటిస్తున్నారు. ప్రాణభయంతో ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సూడాన్‌లో ఎక్కడ చూసినా బీతావాతా దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆర్మీ, పారామిలిటరీ మధ్య జరుగుతున్న ఫైటింగ్‌లో వందలాది సాధారణ పౌరులు మరణించారు. చాలామంది మృతదేహాలు రోడ్లపైనే పడి ఉన్నాయి. కొద్ది రోజులుగా సూడాన్‌లో తుపాకుల మోత మోగుతోంది. రెండు వర్గాలుగా విడిపోయిన సైనిక కమాండర్లు అధికారం కోసం ఒకరి మీద మరొకరు దాడులు చేసుకుంటున్నారు. ఏప్రిల్15న తాజా ఘర్షణలు మొదలయ్యాయి. దేశ రాజధాని ఖార్తుమ్‌తోపాటు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సూడాన్ సాధారణ మిలిటరీ, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ అని పిలిచే పారామిలిటరీ బలగాల మధ్య ఆధిపత్యం కోసం పోరాటం నడుస్తోంది. 2021లో సూడాన్ సైన్యం తిరుగుబాటు చేసింది. నాటి నుంచి అక్కడ సైనిక ప్రభుత్వమే పాలన సాగిస్తోంది. సూడాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్ కనుసన్నలలో మిలిటరీ కౌన్సిల్ నడుస్తోంది. సూడాన్‌కు ఒకరకంగా ఆయనే దేశాధినేత. ఇప్పుడు సైన్యంలోని మరొక టాప్ కమాండర్ జనరల్ మొహమ్మద్ హమ్దాన్ దాగలూ తిరుగుబాటు చేశారు. ఆయననుఅందరూ హమేటీ అని పిలుస్తుంటారు. దేశంలో అత్యంత బలమైనదిగా చెప్పే ఆర్‌ఎస్‌ఎఫ్ బలగాలకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, హమేటీల మధ్య ఆధిపత్యపోరు మొదలైంది. సూడాన్ ఆరోగ్యవ్యవస్థ దెబ్బతింటోందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. సూడాన్ నుండి



భారీగా వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. వేలాది మంది సరిహద్దు దేశాలైన చాడ్, సౌత్ సూడాన్‌లకు వలసపోతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 20వేలమంది సూడాన్ పౌరులు సరిహద్దుల్లోని చాడ్‌కు శరణార్థులుగా వెళ్లినట్లు తెలిపిన ఐరాస సూడాన్‌లోని నాలుగువేల మంది సౌత్ సూడాన్ ప్రజలు తిరిగి తమ స్వదేశం వెళ్లినట్టు వివరించింది. ఈ సంఖ్యభారీగా పెరుగుతుందని తెలిపింది. ఇప్పటివరకు సూడాన్‌లో 8 లక్షల మంది సౌత్ సూడాన్ ప్రజలు ఉన్నట్లు ఐరాస వెల్లడించింది. ఈ క్రమంలో సౌత్ సూడాన్ నుంచి వెళ్లి సూడాన్‌లో బతుకుతున్న తమ పౌరులను స్వదేశం తీసుకొచ్చేందుకు ఆ దేశం ప్రణాళికలు రచిస్తోందని ఐరాస పేర్కొంది. సూడాన్ దేశం గురించి ఇప్పుడు ప్రపంచమంతా మాట్లాడుకుంటోంది. సూడాన్ అనేది ఆఫ్రికా ఖండంలోని ఒకదేశం. ఈజిప్టుకు దక్షిణాన ఉండే ఈ దేశం జనాభా సుమారు 4.79 కోట్లు. ప్రపంచంలోని అతిపెద్ద దేశాల్లో సూడాన్ కూడా ఒకటి. సూడాన్‌లో మెజార్టీ ప్రజలు ముస్లింలే. ఆ దేశంలోని 4.60 కోట్లమంది ఏడాదికి సగటున రూ. 61వేలు మాత్రమే సంపాదిస్తారు. అంటే సగటు రోజువారీ సంపాదన రూ.167. యుద్ధం పేరు వింటేనే చాలు ప్రపంచ దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. 1914 నాటి మొదటి ప్రపంచ యుద్ధం మొదలు నేటివరకు జరిగిన, జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. జీవన భృతి కోసం సూడాన్ దేశానికి వెళ్లిన భారతీయులు చాలా మంది ఆ దేశంలో చిక్కుపడి ఉన్నారు. వారి క్షేమాన్ని గూర్చి ఇక్కడ వేల కుటుంబాలు బెంబేలు పడుతున్నాయి. స్వదేశానికి ప్రాణాలతో తిరిగి వెళతామా అని ఒకటే భయం. అలాంటి స్వదేశ వాసులకు అండగా ఉంటున్నాయి భారతీయ సైనిక దళాలు. ఆ దేశంలో చిక్కుకున్న భారతీయులను ప్రత్యేక విమానాలు, రక్షణ శాఖకు చెందిన నౌకల ద్వారా స్వదేశానికి తరలిస్తున్న భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పేరు ఆపరేషన్ కావేరి. సూడాన్ నుంచి సురక్షితంగా బయటపడ్డ భారతీయులు అక్కడ తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. సూడాన్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కట్టుబట్టలతో దేశాన్ని వీడామని, మళ్లీ ఆ దేశానికి వెళ్లే ప్రసక్తే లేదని కూడా తేల్చి చెప్పారు. ఇరుగు పొరుగు ఇళ్లపై బాంబుదాడులు, గాల్లో మిసైళ్లు ఎగురుతున్న దృశ్యాలు, గన్నుతో బెదిరిస్తూ అమాయకులను దోపిడీ చేస్తున్న ఘటనలను ప్రత్యక్షంగా చూశామని చెప్పొకొచ్చారు. సూడాన్‌లోని భారతీయులందరూ దాదాపుగా తమకు ఇవే అనుభవాలు ఎదురైనట్టు చెప్పుకొచ్చారు. అక్కడ సుమారు నాలుగువేల మంది భారతీయులు ఉంటారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 1100 మంది భారతీయులను కేంద్రం తరలించింది. ●

# చంద్రబాబు పర్యటన అట్టర్‌ఫ్లాప్

**: మంత్రి అంబటి**

**సత్తెనపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు చేసిన పర్యటన అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఎద్దేవ చేశారు. శుక్రవారం నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు. తురకా గంగమ్మకు నష్టపరిహారం చెక్కు ఇచ్చేందుకు తాను లంచం అడిగానని



ఆరోపించడంతోనే వీళ్లందరూ కలిసి ఆమెకు సహాయం చేస్తున్నట్లుగా నటిస్తున్నారన్నారు. బిసిలపై అంత ప్రేమ ఉంటే రోశయ్యకు ఎందుకు సహాయం చేయలేదని ప్రశ్నించారు. రోశయ్య నాపై ఎటువంటి ఆరోపణలు చేయలేదని అందుకనే అతనికి చంద్రబాబునాయుడు సహాయం చేయలేదన్నారు. గంగమ్మకు పవన్‌కళ్యాణ్ రూ.4 లక్షలు ఇస్తే చంద్రబాబు కేవలం రూ.2 లక్షలు మాత్రమే ఇచ్చి ప్రేమ నటిస్తున్నారని, బిసిలపై అంత ప్రేమ ఉంటే ఇంకా పెద్ద మొత్తంలో సహాయ చేయవచ్చు కదా అని అన్నారు. చంద్రబాబు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లుగా చెప్తున్నారని, ముఖ్యమైన వీడియోలను, ఫోటోలను ఆవిష్కరిస్తున్నట్లుగా ప్రచారం చేస్తున్నారని, ఎన్టీఆర్ చివరి సమయంలో చంద్రబాబునాయుడు గురించి చేసిన ఆవేదన వీడియోలను కూడా విడుదల చేస్తే బాగుంటుందని వ్యంగ్యంగా అన్నారు. సమావేశంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కరరెడ్డి, వైస్ ఛైర్మన్ షేక్.నాగూల్‌మీరా, బిసి సంఘం నాయకులు వరప్రసాద్, న్యాయవాది రామకృష్ణ, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు అంగన్‌వాడీ సహాయకురాల పోస్టులకు ఇంటర్వ్యూలు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్28, ప్రభాతవార్త:** ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెదనందిపాడు, వట్టిచెరుకూరు , ప్రత్తిపాడు మండలాల్లోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకురాల పోస్టులకు ఈనెల 29న ఉదయం 11 గంటలకు గుంటూరు మహిళా ప్రాంగణంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సుజాతదేవి తెలిపారు. యనమదల గ్రామం శివాయలయం ఏరియా, వట్టిచెరుకూరు మండలంలోని లేమల్లెపాడు, ముట్లూరు, (బిసి ఏరియా), పెదనందిపాడు మండలంలోని జిజి పాలెం, ఏబి పాలెం, గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న సహాయకరాల పోస్టుల ఖాళీలకు గతంలో దరఖాస్తులు చేసుకున్నవారు నేడు నేరుగా జరగనున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.. తప్పనిసరిగా కులధృవీకరణ, ఆదాయం,, విద్యార్హత, ఆధార్, రేషన్‌కార్డులు ఒరిజినల్ దృవపత్రాలతో హాజరుకావాలని కోరారు.

## చంద్రబాబును కలిసిన అర్బన్ పార్టీ అధ్యక్షుడు

**గుంటూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** తెదేపా అధినేత చంద్రబాబును గుంటూరు అర్బన్ పార్టీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.. శుక్రవారం జాతీయ పార్టీ కార్యాలయంలో చంద్రబాబుకు ఆయన పుష్పగుచ్ఛం అందించారు.. ఈసందర్భంగా పార్టీకి యువతే భవిష్యతు అని పార్టీకి నవనాయకత్వం రావాలని చంద్రబాబు అన్నారు.. పార్టీకి పూర్వవైభవం తీసుకురావటానికి తాము నిరంతరం అందరితో కలిసి కలుపుకుని పనిచేస్తామని ప్రభాకర్ తెలిపారు.



## భర్త కన్పించటం లేదని ఫిర్యాదు

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** భర్త కన్పించట లేదని భార్య చేసిన వైనమిది. తాళికట్టిన భర్త కన్పించకుండా పోయినట్టు భార్య వట్టిచెరుకూరు పోలీసు స్టేషన్‌లోఫిర్యాదు చేసింది.. స్థానిక ఎస్‌ఐ కలగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం మేజర్ పంచాయతీ గ్రామం అనంతవరప్పాడు దళితవాడకు చెందిన కామునూరి సురేష్ గత ఏడాది డిసెంబర్ 23న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదని, ఆతని భార్య మహాలక్ష్మి ఫిర్యాదు చేసింది.. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్రశ్రేణి మహిళా మల్లయోధులు నిరసన...శోచనీయం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**

దేశప్రతిష్టను పెంచిన మల్లయోధులైన మహిళా క్రీడాకారులు తమపై జరిగిన లైంగిక వేధింపులకు జరుగుతున్న బెదిరింపులకు కారకుడైన భారత్ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు,పార్లమెంట్ మెంబర్ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలంటూ నెలలుగా మొత్తుకుంటున్నా అధికార,పాలనా వ్యవస్థలు స్పందించకపోవడం దురా ్మర్గమని అవగాహన సంస్థ ఖండిస్తుంది.

మహిళా మల్లయోధులపై దారుణంగా ప్రవర్తిస్తున్నాడంటూ బ్రిజ్ భూషణ్‌పై చర్య తీసుకోవాలంటూ జనవరిలో క్రీడాకారులు వీధికెక్కి ఆందోళన నిర్వహించగా దేశమంతా తిలకించిందని,దేశప్రజలందర్ని కలచివేసిన ప్రభుత్వాన్ని మాత్రం కదిలించలేకపోయిందని అవగాహన సంస్థ విమరి ్శస్తుంది.అత్యుత్సాహంతో కేసులు కట్టే పోలీసులు తాజా ఫిర్యాదు తర్వాత 5రోజులైన ఎఫ్ఐఆర్ దాఖలు చేయకపోవడం,జాతీయ మహిళా కమీషన్ పరామరి ్శంచకపోవడం దారుణమని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తేనే న్యాయం సాధ్యమన్న సంకేతాలు ప్రజల్లోకి వెళితే పాలకులకే కాదు,మొత్తం వ్యవస్థకే తలవంపులని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## వినూత్న ఆవిష్కరణలు సృజనశీల ప్రక్రియలను ప్రోత్సహించాలి

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**

సాంప్రదాయ ప్రక్రియలకు ప్రత్యామ్నాయంగా క్రియాశీల,సరళ,బహుళ ప్రయోజన ఉపకరణాలు,మార్కెట్లో ప్రవేశపెట్టడానికి వినూత్న మేధోసంపత్తి అవసరమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇంజనీర్లు,సాంకేతిక నిపుణులు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో ప్రపంచ మేధోసంపత్తి దినోత్సవ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ చిన్న,మధ్యతరగతి వ్యాపార సంస్థలు లాభాల బాటలో సాగటానికి సామాన్యులకు అందుబాటులో శాస్త్ర సాంకేతిక విప్లవ ఫలాలలను నిలపడానికి దేశ ఆర్ధికంగా పరిపుష్ట కావడానికి సృజనశీల భావనలతోపాటు వినూత్న ప్రతిపాదనలతో కూడిన మేధో సంపత్తి ఆలోచనలు దోహదపడతాయనేది వాస్తవమన్నారు.ఇంజనీర్,సాంకేతిక నిపుణులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచమేధోహక్కుల దినం-2023నినాదంగా మహిళలు-మేధో సంపత్తి సృజనశీలీ,వినూత ్న ఆలోచనలకు ఊతం అనే అంశాన్ని తీసుకున్నారన్నారు.కార్యక్రమంలో న్యాయవాది ఎ.హరి,ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు ప్రసంగించారు.

## యార్డుకు 97వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 97,643 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 1,09,971 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 70,606 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 22,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.13,000నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.9,600 నుంచి రూ.19,500 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 22,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.23,500వరకు, బాడిగి రూ.10,000 నుంచి 25,000వరకు,తాలురకం రూ.5,500 నుంచి రూ.13,000 వరకు ధరపలికింది.

# ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**బాపట్ల.ఏప్రియల్28,ప్రభాతవార్త :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చెపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా,పంచాయితీ రాజ్ అధికారులతో శుక్రవారం స్పందన సమావేశపు మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అదికారులు 10రోజుల పాటు అన్ని గ్రామాల్లో పర్యటించి తాగు నీటి సమస్యలుగుర్తించి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. పైపు లైన్ లీకేజిలు అందుబాటులోని నీటి వనరుల సమస్యలన్నిటిని గుర్తించి నివేధిక ఇవ్వాలన్నారు. వేసవిలో తాగు నీటి ఇబ్బ ందులు ఉండకూడదన్నారు. దీనికోసం ముందస్తు జాగ్రత్తలు చెపట్టాలన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రభుత్వం మంజూరు చేసిన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాకు 723 పనులు మంజూరు కాగా పూర్తి స్థాయిలో ప్రారబం కాకపోవడం పై మండలాలవారిగా ఆయన సమీక్షించారు.మండల స్థాయి అధికారులు 10 రోజులకు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకుని అధికగా పనిచేయాలన్నారు. పంగులూరు మండలంలో 13 పనులు పెడ్డింగ్‌లో ఉండగా పొరిసపాడు 17 ,సంతమాగులూరులో 10,బాపట్లలో 22,కర్లపాలెం 18,చీరాలలో 36,చిన్నగంజాంలో 32,ఇంకోళ్లలో 14.మార్టూరులో 19,నగరంలో 46 పనులు పెండ్డింగ్‌లో ఉండటం పై ఆయన అరా తీసారు. నిర్ధేశించిన లక్ష్యం మేరకు గడువులోగా పూర్తి చేయాలన్నారు. సామజిక మరుగుదోడ్ల భవననిర్మాణాలు,జిల్లాకు 406 మంజూరు కాగా 48 పనులు ప్రారంబం కాకపోవడం పై మండి పడ్డారు, ప్రజాల వరసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణ పనులు వేగవంతంగా చెపట్టాలన్నారు. జగనన్న లేఅవుట్లలో భూమి చదును చేసే పనులు అత్యంత వేగంగా పూర్తి చేయాలన్నారు. భూమి చదును చేయకుండా గృహనిర్మాణాలలో పురోగతి ఏ విధంగా ఉంటుందన్నారు. ప్రభుత ్వ ప్రాధాన్యతను గుర్తించి అధికారులు పనిచేయాలన్నారు. అమర్తలూరు మండలంలో 37 పనులు మంజూరు కాగా 31 పనులు ప్రారంబం కాకపోవడం పై పిఆర్ ఇంజనీర్స్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు సంవత్సరాలుగా పనిచేయకుండా పురోగతి లేకుండా అధికారులు ఏమి చేస్తున్నారన్నారు. భట్టిప్రోలులో 42,కొల్లూరులో 12,చుండూరులో 25 పనులు పెడ్డింగ్‌లో ఉండటం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాలు,ఆర్‌బికేలు,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులలో పురోగతి లేకపోతే సహించేది లేదన్నారు. ఈ పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యదిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇటువంటి పనులపై అధికారులు నిర్లక్ష్యం వహించకూడదన్నారు. భవన నిరా ్మణాలకు రెండెళ్ళ క్రితం ఉపాధి హామీ పదకం కింద నిధులు కేటాయిస్తే అధికారికంగా మంజూరు చేసినప్పటికి పురోగతి ఎందుకు లేదన్నారు. కొల్లూరు మండలంలోన ఆరు సచివాలయ భవనాలు,రెండు రైతు భరోసా కేంద్రాల భవనాల నిర్మాన పనులు ప్రారంబం కాకపోవడం పై మండి పడ్డారు.విదులలో నిర్లిప్తత ప షోకాజ్ నోటీసులు జారి చేయాలని ఎస్‌ఈ ని అదేశించారు.మార్టూరు మండలంలో మూడు సచివాలయాలు,ఆర ్ ఆర్‌బికేలు,6 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు పెండ్డింగ్‌లో ఉండటం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.30 కోట్ల పనులకు సంబందించిన బిల్లులు పెండ్డింగ్‌లో ఉండటం పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు నిధులు వచ్చేలా రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడతానన్నారు. తదుపరి సమావేశం నాటికి ప్రారంభం కాని భవనాలు జిల్లాలో ఉండకూడదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూ ఎస్ ఇన్‌చార్జ్ ఎస్‌ఈ విజయ్‌కుమార్,పిఆర్‌ఎస్‌ఈ శ్రీనివాసులు,ద్వామా పిడి వై.శంకర్‌నాయక్,కార్యనిరా ్వహక కన్వీనర్‌లు,డీఈలు,ఎఈలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

## వైకాపా ప్రజావ్యతిరేక విధానాలతో ఏపి అధోగతిపాలు

**-బిఆర్ఎస్ ఏపి అధ్యక్షుడు డాక్టర్ తోట**

**గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక ఏకపక్ష విధానాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతిపాలవుతోందని భారత రాష్ట్ర సమితి ఏపి అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు.శుక్రవారం తోట సమక్షంలో పలు జిల్లాలకు చెందిన నేతలు (భారాస) భారత రాష్ట్ర సమితి తీర్థం పుచ్చుకున్నారు.రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఏపి రాజధాని ఏదో చెప్పుకోలేని అయోమయ స్థితిలో రాష్ట్ర ప్రజానీకముందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ క్రమంలో ప్రజలు బిఆర్ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టంచేశారు.ఏపిలో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగిందని చెప్పారు.బిఆర్ఎస్‌లో చేరిన వారిలో విజయవాడ తూర్పు నియోజకవర్గానికి చెందిన గంధం రవిబాబు,పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన తులా శ్రీనివాస్ తదితరులున్నారు.



## నేడు పాలిటెక్నిక్ ఐటిఐ విద్యార్థులకు జాబ్‌మేళ

**గుంటూరు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** స్థానిక నల్లపాడు గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ మైనార్టీస్ లో 29వ తేది శనివారం ఉదయం 10గంటలకు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాజశేఖర్ తెలిపారు.ఈ జాబ్ మేళాకు 27సంవత్సరాల్లోపు యువకులు మాత్రమే అర్హులు డిప్లొమా/ఐటిఐ ల్లో అన్ని బ్రాంచ్/ట్రేడ్‌ల విద్యార్థులు అరు ్హలు,రాత పరీక్ష,ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు.ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.15వేలు కనీస స్టైఫండ్ గా అందుతాయి.ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి,భోజన సదుపాయాలు కల్పించబడతాయి.వివరాల కోసం ట్రైనింగ్ అండ్ పే ్లస్‌మెంట్ అధికారి బా.బాలజి ని 91103 35351లో సంప్రదించవచ్చని తెలిపారు.

### టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు

# విస్తృత ఉపాధి అవకాశాలు

**--ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి.పూర్ణచంద్రరావు**

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**

గ్లోబలీకరణ నేపథ్యంలో టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు విస ్తృతమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆచార్య నాగార్జున విశ ్వవిదా ్యలయం టూరిజం అండ్ ట్రావెల్ మెనేజ్‌మెంట్ కోర్సుల విభాగాధిపతి ఆచార్య పి.పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాల్లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ,టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ ఆధ ్వర్యంలో రెండురోజుల కార్యశాలలో భాగంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆచార్య పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున రంగాల్లో టూరిజం అండ్ ట్రావెలిజం మూడవస్థానం ఆక్రమించి ఆయా దేశాల ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిసు ్తందన్నారు.తరచూ విహార యాత్రలు చేయడం ద్వారా విజ్ఞానం,వినోదంతోపాటు మానసిక వికాసం కలుగుతుందని చెప్పారు.అలాగే టూరిజం ద్వారా ప్రజలకు ఆయా ప్రాంతాల చరిత్ర,భాషలు,సంస్కృతులు,నాగరికత,ఆచార వ్యవహారాల గురించి పూర్తిగా తెలుసుకునే అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు.పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు,రైలు,విమాన,సముద్ర ప్రయాణాల ద్వారా లక్షలాదిమంది పర్యాటకుల సంఖ్య పెరిగిందని చెప్పారు.వేలాది సంవత్సరాల చారిత్రక,సాంస ్కృతిక నేపథ్యంలో కలిగిన ఉత్తర,దక్షణ భారతదేశంలో అనేక రాష్ట్రాలకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు వస్తూ జ్ఞాన సముపార ్జనతో పాటు ఆయా రాష్ట్రాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నారని వివరించారు.




## ఇంటర్మీడియట్ లో ప్రతిభ చాటిన మాజేటి గురవయ్య జూనియర్ కళాశాల విద్యార్థులు

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీమాజేటి గురవయ్య జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు 2022-23విద్యాసంవత్సరంలో కారొ ్పరేట్ కళాశాలలకు దీటుగా మరొకసారి కళాశాల ప్రతిష్టను ఇనుమడింప చేశారని కార్యదర్శి మరియు కరస్పాండెంట్ మాజేటి వెంకట రామకోటి ముత్యాలు పేర్కొన్నారు.జూనియర్, సీనియర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ఉన్న విద్యార్థులను పూల బోకేలు,హాట్ బాక్సులు,ఇతర విలువైన బహుమతులు కార్యగర్శి ముత్యాలు చేతుల మీదుగా అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ మాధవపెద్ది విజయలక్ష్మి మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ విద్యార్థి షేక్ సల్మాన్ 90శాతం మార్కులతో ఎంపిసీ గ్రూపులో మొదటి స్థానం,ఎంఈసీలో బి.గోవిందసాయి,కామర్స్‌లో 99శాతం మార్కులు సాధించారన్నారు.సిఈసిలో లుక్ ఒబెర్సన్ 95శాతం మార్కులు కామర్స్‌లో సాధించాడని చెప్పారు.పి.అభిలాష్,ఏ.నిరంజన్ రెడ్డి మెరుగైన 70శాతం మార్కులు సాధించారని తెలుగు సబ్జెక ్టల్లో ముగ్గురు విద్యార్థులు 99,98,97 మార్కులు సాధించి కళాశాల గౌరవ ప్రతిష్టలు ఇనుమడింప చేశారని సంతోషం వ్యక్తంచేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## హాస్యం ఒక ఆప్తమిత్రుని వంటిది...

గుంటూరు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : హాస్యం ఒక ఆప ్తమిత్రుని వంటిదని, అది నవ్విస్తుంది,కవ్విసు ్తంది,ఆనంద పరవశుల్ని చేస్తుందని అవగాహన సంస్థ హాస్యవల్లరి కార్యక్రమంలో పాల్గొన్న రచయితలు,కళాకారులు,హాస్యప్రియులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమాన్ని ప్రముఖ హాస్య కథారచయిత,నాటక రచయిత పి.వి.రామ్‌కుమార్ ప్రారంభిస్తూ నవ్వు అందరూ ఉత్సాహంగా,ఆనందంగా జీవించటానికి అవసరమైన పరిసరాలను సృష్టిసు ్తందని,గొప్ప ఔషధిలా పనిచేస్తుందన్నారు.కార్యక్రమంలో ప్రముఖ హాస్య ప్రియులు,హుమనిస్టు నాయకులు రాజేటి వెంకటేశ్వర్లు,నాటక రచయిత కావూరి సత్యనారాయణ ,రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి,గుప్త, శివరామయ్య,ఆర్‌పి నరసింహారావు, సాయిబాబాలు జోక్ ్స,కామెడి కిట్స్,హాస్య పాటలతో అందర్ని నవ్వించారు.

వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

★ I MEENAKSHI ATLURI D/o Ramakrishna Kodali R/o of Tenali shall henceforth be known as MEENAKSHI KODALI affidavit no 16AB 158757 sworn before notary P Suresh dated 23-3-2023. (Ro.No.4181)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మద్దిలపాలెం బ్రాంచ్, డి.నెం.54-11-59/2, వి.ఎస్. కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఎదురుగా, మద్దిలపాలెం, విశాఖపట్నం-530022

**స్వాధీనత ప్రకటన**

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 31/05/2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 15,73,723.45 (అక్షరాల పదిహేను లక్షల డబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయలు మరియు నలభై ఐదు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీమతి అంబటి అనురాధ** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **26-04-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్దిలపాలెం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 15,73,723.45 (అక్షరాల పదిహేను లక్షల డబ్బై మూడు వేల ఏడు వందల ఇరవై మూడు రూపాయలు మరియు నలభై ఐదు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు ఎస్.ఆర్.ఒ., నల్లపాడు గ్రామం, బ్లాక్ నెం. 3, సమీప డి.నెం. 2-16-83, డి.నెం. 256 & 273, మొత్తం 7937, 6 చ॥గ॥ లేదా 6636.62 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 40.5 చ॥గ॥ లేదా 33.86 చ॥మీ॥ వాటాతో "స్కై లార్క్ టవర్స్", 2వ అంతస్థులో 1000 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) ప్లింత్ ఏరియా గల డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 301, **స్థలానికి హద్దులు:** తూర్పు: చేబ్రోలు గాంధీ చౌదరి యొక్క ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: చేబ్రోలు రామయ్య అమ్మిన ఆస్తి సరిహద్దు 607'-3" క్రాస్ డిట్టో సరిహద్దు 33'-0", ఉత్తరం: పంచుమర్తి వెంకటరామయ్య కుమారుల యొక్క ఆస్తి. **ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు శూన్యాకాశం.

తేది: 26-04-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# నెమలిపురిలో కొనసాగుతున్న గడపగడపకు కార్యక్రమం

**- ఇంటింటికి తిరిగి సంక్షే ఫథకాలను వివరిస్తున్న మంత్రి అంబటి**

**రాజుపాలెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెమలిపురి గ్రామంలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందించి, ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. ప్రభుత్వసేవలపై ఆరా తీస్తున్నారు. అమ్మా పెన్షన్ అందిందా...సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి, వాలంటీర్ల పనితీరు ఎలా ఉంది అంటూ వారిని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గృహాలలో ఉన్న వృద్ధులను, వికలాంగులను పరామర్శించి వారికి అండగా ఉంటామని పేర్కొంటున్నారు. పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వ సంస్కరణలతో కూడిన పాలన ప్రజలు గుర్తుంచుకొని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని గమనించాలని మంత్రి కోరుతున్నారు. మండలస్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు సంయుక్తంగా గ్రామాలలో సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామానికి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరు చేసే రూ.20 లక్షలతో శాశ్వత వనరుల సమకల్పన, సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకు వినియోగిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎంపిపి తెలుకుట్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ సభ్యులు దొంతిరెడ్డి సునీతరెడ్డి, మండల నాయకులు బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల ఇన్‌చార్జి పులిబండ్ల అశోక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ అచ్యుత శివప్రసాద్, నెమలిపురి సర్పంచ్ కొర్రకూటి వెంకాయమ్మ, కందులూరి నాగేశ్వరరావు, మస్తాన్, నల్లగొర్ల సీతారామయ్య, బంక పాపారావు, తాటికొండ అంకమ్మరాజు, వేదాద్రి, కొర్రకూటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, గుత్త జిన్నియ్య, ఎంపిడిఓ తలుపుల శ్రీనివాసరావు, తహశీల్దార్ నళిని, పలుశాఖల స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటున్న మంత్రి అంబటి రాంబాబు


## పాదచారుల దాహార్తిని తీరుస్తున్న మజ్జిగ చలివేంద్ర సేవలు

**తెనాలి, ఏప్రియల్ 28, ప్రభాత వార్త :** నిరంతరం రద్దీగా ఉండే మార్కెట్ కూడలిలో వేసవి దాహార్తిని తీర్చే దిశగా ఆర్యవైశ్య సంఘాలు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్ర సేవలు ముదావహమని తెనాలి పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంఘాల సంయుక్త నిర్వహణలో పట్టణంలో వివిధ కూడళ్ళల్లో వేసవి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు పాదచారులకు ఎంతగానో తోడ్పడుతున్న క్రమంలో శుక్రవారం రద్దీగా ఉండే మార్కెట్ సెంటర్‌లో హర్షిత మెడికల్స్ ఎదుట ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు వైశ్య సంఘీయులు ఎప్పుడూ ముందుంటారని ఆ క్రమంలోనే పట్టణ ఆర్యవైశ్య సంఘం సందర్భాన్ని బట్టి సమాజానికి అవసరమైన సేవలను ఎంపిక చేసుకుని వాటిని నిర్విఘ్నంగా పూర్తి చేయడం గొప్ప విషయమని ఇందుకు సహకరిస్తున్న సంఘీయులు అభినందనీయులన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివావాసరావు మాట్లాడుతూ గత 18నెలలుగా పట్టణంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు సంతృప్తినిస్తున్నాయన్నారు. ముఖ్యంగా పేద ఆర్యవైశ్య సంఘీయులకు ప్రయోజనకరంగా ఉండేలా ఏర్పాటు చేసిన లీగల్ సెల్ సేవలను అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హర్షిత మెడికల్స్ నిర్వాహకులు కంకిపాటి రమేష్ మాట్లాడుతూ మార్కెట్ కూడలి సెంటర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పట్టణ ఆర్యవైశ్య సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. తన వంతుగా చలివేంద్రం నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తూనుగుంట్ల సుబ్బారావు, వాసు, కొల్లా గురునాధ గుప్తా, చుండూరు సాయి, ఎం.ఎస్.ఆర్.గుప్తా, మాదాల పూర్ణచంద్రరావు, జవ్వాది శ్రీనివాసరావు, కొండవీటి ప్రసాద్, పూర్ణ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

**కత్తెర సురేష్‌కుమార్**

**తెనాలి,ఏప్రియల్ 28, ప్రభాత వార్త :** పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీఠ వేశారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం నియోజక కేంద్రమైన తాడికొండ జయభారత్ కాలనీలో సురేష్‌కుమార్ పర్యటించారు. నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



చేయూత, ఆసరా, అమ్మఒడి, విద్యాదీవెన, పెన్షన్ వంటి పదకాలు అమలు తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వం జగన్మోహనరెడ్డి ప్రభుత్వమన్నారు. వారి ప్రయోజనాలకు పెద్ద పీఠ వేస్తున్నట్లు తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేశారా అంటూ ప్రశ్నించారు. కేవలం పచ్చ చొక్కా వాళ్ళకు మాత్రమే పదకాలు అందేవని ఆ పరిస్థితి నేడు లేదన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచ్ పోకల సరోజని, నరసింహారావు, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, వైసిపి నాయకులు దూళిపాళ్ళ నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, ఉండవల్లి నరసింహారావు, ఆళ్ళ హనుమంతరావు, మాదాసు రత్నకుమారి, ఏసురత్నం, మీర్జావలి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ప్రాంతంలో వైకాపాకే మద్దతు లభిస్తుంది

**కత్తెర హెనీ క్రిస్టినా**

**తెనాలి, ఏప్రియల్ 28, ప్రభాత వార్త :** రాజధాని ప్రాంతంలో ప్రజలు జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయనే భావన ప్రజల్లో మెండుగా ఉందని జడ్‌పిపి కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. తుళ్ళూరు మండలంలో చెరువు గ్రామంలోని శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాటమీద నిలబడే వ్యక్తిగా జగనన్న మ్యానిపెస్టోలో ఇచ్చిన హామీలు ఎంత వరకు అమలయ్యాయో, గడప గడపకు తిరిగి తెలుసుకున్నామని అన్నారు. రాజధాని ప్రాంతంలో ప్రతి ఒక్కరూ జగన్ పరిపాలనే కావాలని అంటున్నారని ప్రతి గడపలో జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతగానో ఉపయోగంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు పి.రమణారెడ్డి, సురేష్, బండి ప్రసాద్, శేషగిరిరావు, నేలపాటి నాగేంద్రం, బెజ్జం రాంబాబు, సందీప్, రామారావు, ఆరేపల్లి జోజి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాకారుడు వెంపటి సత్యనారాయణకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఏప్రియల్ 28, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పెమ్మసాని థియేటర్ వేదికగా ప్రతి రోజు ఎన్టీఆర్ నటించిన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించే క్రమంలో శుక్రవారం విశేష ప్రజాదరణ పొందిన యమగోల చిత్రాన్ని ప్రదర్శించారు. చిత్రసీమలో సరికొత్త ట్రెండ్‌కు మార్గం చూపిన చిత్రంగా ఆబాల గోపాలాన్ని అలరించిన యమగోల చిత్రం చూసేందుకు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శత జయంతి సత్కారాల పండులో భాగంగా ప్రముఖ పౌరాణిక, సాంఘీక, నాటక కళాకారుడు, రేడియో, టివి ఆర్టిస్టు, గాయకుడు వెంపటి



సత్యనారాయణకు ఎన్టీఆర్ పురస్కారాన్ని థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్, ఆవుల చక్రవర్తి, కాకుమాను సత్యం, పి.రామమోహనరావు, కొరటాల జ్ఞానేంద్రప్రసాద్, కనగాల వెంకటేశ్వరరావులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా సత్కార గ్రహీత వెంపటి సత్యనారాయణ మాట్లాడుతూ విభిన్నమైన పాత్రలకు ప్రాణప్రతిష్ట చేసిన మహానీయుడు నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను సంవత్సర కాలం పాటు నిర్వహిస్తూ నాలాంటి ఎందరో కళాకారులను గుర్తించి సత్కరిస్తున్న నిర్వాహక కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. కళలను, కళాకారులను ఆదరించే సమాజం పరిడవిల్లుతుందని ఆ దిశగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఎక్కడా లేని విధంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సోమవరపు సాంబశివరావు, దేవరపల్లి భావాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, కోగంటి వెంకటేశ్వరరావు, శాఖమూరి చలపతిరావు, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మే 3న దుగ్గిరాల్లో పసుపు రైతుల రాష్ట్ర స్థాయి సదస్సు

**తెనాలి, ఏప్రియల్ 28, ప్రభాత వార్త :** కొనుగోళ్ళ కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాల్ పసుపుకు రూ.10వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మే 3వ తేదిన దుగ్గిరాలలో పసుపు రైతుల రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గుడివాడ, కొలకలూరు, నందివెలుగు పసుపు రైతులను కలసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. గుడివాడ



గ్రామంలో ఏటా 300ఎకరాలు పసుపు సాగు చేస్తున్నాం అని ఎకరాకు కౌలుతో కలిపి లక్షా 50వేల వరకు ఖర్చు అవుతుందని, పసుపు ధర పెరగకపోతుందా అనే ఆశతో గత ఏడు సంవత్సరాలుగా కోల్డ్ స్టోరేజ్‌లలో పసుపు పంటను నిల్వబెట్టి అద్దెలు కట్టలేక అవస్థలు పడుతున్నామని తులాబంధుల శ్రీనివాసరావు, దానబోయిన శ్రీనివాసరావు, కిషోర్‌లు తెలిపారు. పసుపు ధర పెంపుదల కోసం చేపట్టే సదస్సును జయప్రదం చేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారని ములకా శివసాంబిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర స్థాయి సదస్సును రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి, ఎం.హరిబాబు, పాశం రామారావు తదితర ప్రముఖులు పాల్గొంటారని పసుపు రైతులందరూ సదస్సు జయప్రదం చేయడంలో సమాయత్తం కావాలన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## స్వామివారి ఉత్సవ సేవలను భక్తిశ్రద్ధలతో తిలకించాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరుగుతున్న స్వామివారి బ్రహోత్సవాలను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో తిలకించాలని, భక్తులు పూరి_స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దేవాలయంలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో కొంత అసౌకర్యం ఏర్పడినప్పటికీ భక్తులు పెద్ద మనస్సుతో అంగీకరిస్తారని కోరారు. తొలి రోజు జరిగిన పూజా



కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, లక్ష్మీ సరస్వతి దంపతులు పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకస్వాములు అందుకు సంబంధించిన పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, ధర్మకర్తల మండలి సభ్యురాలు మంద్రు అనిత, నాయకులు గూడవల్లి గంగాధరరావు, అంబటి వెంకటేశ్వరరావు, నాగిశెట్టి నరసింహా, దేగల శ్రీరామమూర్తి, అక్కి నాగరాజు, అమిరినేని సాంబశివరావు, యందేటి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## శేషవాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న భావదేవుడు

**పొన్నూరురూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** శ్రీ సుందరవల్లీ, రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి బ్రహోత్సవాలలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం రాత్రి శ్రీ స్వామివారు శేషవాహనంపై పురప్రజలకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ సా వ్యమివారికి తిరుమంజ నోత్సవం, పంచామృతస్నపన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో శ్రీస్వామివారి ఉభయదేవేరులతో పెండ్లికుమారునిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆగమరత్న, యాజ్ఞీకస్వామి ఎన్ఎస్‌కెఆర్ భట్టాచార్యులు(రాంబాబు) శేషవాహనము యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సాక్షి భావదేవుడు శ్రీమన్నారాయణుడు అలంకరణలో శేషవాహనంపై వేంచేపుచేసి భక్తులకు కనువిందు చేశాడు. వైకుంఠములో నిత్యశూరులలో



ప్రధానమైనవాడు అనంతుడు. ఆయన స్వామివారికి గొడుగుగా, ఆసనముగా, పాన్పుగా, వాహనముగా వివిధ రీతులలో తన సేవలను వినిగించుతాడు. అటువంటి శేషవాహనముపై వేంచేసిన స్వామివారిని దర్శించిన వారికి హితోధిక ఆయురారోగ్య, ఐశ్వర్యాలు, సర్పదోషములు తొలగి భగవత్ కృపకు పాత్రులవుతారని శాస్త్రవచనమని వివరించారు. దేవాలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఉదయం జరిగిన తిరుమంజనోత్సవంలో అర్చకులు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాధబాబు, పరాశరం కిషోర్‌లు పూజాధికార్యక్రమాలను నిర్వహించారు. గ్రామోత్సవంలో దర్శనమిస్తున్న స్వామివారికి భక్తులు నారికేళములు, మామిడిపండ్లు తదితర పండ్లను సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. దేవాలయం వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టబడ్డాయి. అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ నేతృత్వంలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## నేడు కానుకలు లెక్కింపు

**పొన్నూరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి దేవస్థానం(పుట్ట)లో వేంచేసియున్న శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను ఈ నెల 29వ తేదీ లెక్కించనున్నట్లు దేవాలయం మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొనాలని కోరారు.


## ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిన ఘనత జగన్‌దే

**- మాజీ కౌన్సిలర్ షేక్ నయీంబాషా**

పొన్నూరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త: అత్యధికశాతం ఉన్న పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి వారిలో విశ్వాసాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని మాజీ కౌన్సిలర్ షేక్ నయీంబాషా అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వార్డు వాలంటీర్లు, గృహసారథులు ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరించారు. గత ప్రభుత్వాలకు, జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని వివరించారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలకు సమాధానాలను రాబట్టారు. ప్రజలు జగన్మోహనరెడ్డి పథకాల పట్ల సుముఖంగా ఉన్నట్లు నయీంబాషా చెప్పారు. గృహ యజమానుల అనుమతితో స్టిక్కర్లను అతికించారు. ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ మిస్డ్ కాల్ చేయించారు. ముబారక్‌నగర్‌లో ఎన్నో ఏళ్ళ నుంచి అభివృద్ధికి నోచుకోలేదని, కిలారి వెంకట రోశయ్య ఎమ్మెల్యేగా గెలిచాక పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు వేయించారన్నారు. అభివృద్ధి అంటూ జరిగిందంటే అది ఒక్క కిలారి రోశయ్య వల్లేనన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ కరీముల్లా, వాలంటీర్లు స్రవంతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కెఎల్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్

**తాడేపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** కెఎల్ విశ్వవిద్యాలయం విజయవాడ,హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన కెఎల్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వడ్డేశ్వరంలోని వర్సిటి క్యాంపస్‌లో కౌన్సిలింగ్ ప్రారంభమైంది.అలాగే పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల కోసం నిర్వహించిన కెఎల్ మాట్ -2023లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు కూడా కౌన్సిలింగ్‌లో పాల్గొని అడ్మిషన్స్ తీసుకున్నారు.కె.ఎల్.మ్యాట్ పరీక్షలో మొదటి ర్యాంకు సాధించిన శీలం జాహ్నవికి ఎంబిఏ సీటు ధృవీకరణను యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారధి వర్మ,కెఎల్ ఈఈఈ కన్వీనర్ డాక్టర్ సుమన్,అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు అందించారు.కెఎల్ ఇంజనీరింగ్‌లో మొదటి ర్యాంకు సాధించిన ఎం.జయచంద్రకు బిటెక్ సిఇసి విభాగంలో సీటు కేటాయిస్తు ధృవపత్రాన్ని అందజేసి కౌన్సిలింగ్



ప్రక్రియను ప్రారంభించారు.అనంతరం ఉపకులపతి డాక్టర్ సారధి వర్మ మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో మూడు విధతలుగా జాతీయస్థాయిలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు తమ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన చెప్పారు.అదేవిధంగా తమ విద్యాసంస్థలో ఇంజనీరింగ్,డిగ్రీ,పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు మేనెల 5వ తేదివరకు కౌన్సిలింగ నిర్వహిస్తున్నామన్నారు.తమ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ర్యాంకులు పొందిన విద్యార్థులకు ఉపకార వేతనాల ద్వారా ఫీజుల్లో రాయితీ ఇస్తున్నట్లు సారధివర్మ తెలిపారు.కెఎల్ ఈఈఈ -2023కౌన్సిలింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎ.జగదీష్ మాట్లాడుతూ తమ వర్సిటీలో ప్రారంభమైన కౌన్సిలింగ్‌కు విద్యార్థులు నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు.మెరిట్ విద్యార్థులకు తాము ఫీజు రాయితీలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు వచ్చిన ర్యాంకులు,ఇంటర్‌లో వచ్చే మెరిట్ మార్కుల ఆధారంగా వారు కోరుకున్న విభాగాన్ని పొందవచ్చని చెప్పారు.కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,కో-ఆర్డినేటర్లు డాక్టర్ టి.కె.రామకృష్ణ,డాక్టర్ ఎం.కిషోర్‌బాబు,డాక్టర్ జె.శ్రీనివాసరావు,సెంథిల్ అతిధన్,డాక్టర్ టి.పవర్‌కుమార్,డాక్టర్ కె.అమరేంద్ర,డాక్టర్ ఎ.రామకృష్ణ,డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే సిఎంపై చంద్రబాబు విమర్శలు

**కత్తెర సురేష్‌కుమార్**

**తెనాలి, ఏప్రియల్ 28, ప్రభాత వార్త :** నేడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడు తనదైన సైకో విధానాలను అమలు చేయడం ఓటమి భయమేనని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సురేష్‌కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మేడికొండూరు సభలో పిచ్చిపట్టినట్లు వ్యవహరించారని, ఆయనకు



మతి భ్రమించిందన్నారు. చంద్రబాబు ఒక సామాజిక వర్గానికి మేలు చేయాలన్న ఆలోచన తప్ప సామాన్య బాధలు పట్టవన్నారు. రాజధాని ప్రాంతంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందుతున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు మతి భ్రమించి మాట్లాడుతున్నారని సురేష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార కాంక్ష కోసం ప్రతి సభలోను సిఎం జగన్‌ను తిట్టడం పనిగా పెట్టుకున్నారని, చంద్రబాబు పాలసీ విభజించి పాలించడమేనన్నారు. చంద్రబాబు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా, ఎల్లో మీడియాలో ఎన్ని వ్రాతలు వ్రాసినా ప్రజలు క్షమించరని, మరో 50సంవత్సరాలు రాష్ట్రానికి సిఎం జగన్మోహనరెడ్డేనని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జడ్‌పిటిసి దాసరి కత్తీర్ణమ్మ, మాజీ ఎంపిపి రామచంద్రయ్య, జెసిఎస్ కన్వీనర్లు తాళ్ళ శ్రీనివాసరెడ్డి, బండి ప్రసాద్, వంశీ, మున్నంగి సుధాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సాంబశివరావు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌ల ఆరోపణ**

**తెనాలి, ఏప్రియల్ 28, ప్రభాత వార్త :** ఉపాధ్యాయ పోస్టుల భర్తీ విషయంలో మెగా డిఎస్సీ ద్వారా 50వేల పోస్టులను గ్రూపు1, గ్రూప్2 ఉద్యోగాలు పెంచాలని మండలానికి ఒక ఫుడ్‌స్టేఫీ అధికారిని నియమించాలని, ఉద్యోగాలు భర్తీ చేయకపోతే నిరుద్యోగులకు రూ.15వేలు వంతున నిరుద్యోగ బృతి ఇవ్వాలని ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎప్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎఐవైఎఫ్ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నేడు ఆ ఊసే మరిచిందన్నారు. నిరుద్యోగులు నిరాశ చెందుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, సబ్ రిజిస్ట్రార్లు, డిప్యూటీ తహాశీలార్లు, గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీ ఉన్న ఉద్యోగాలు శ్వేత పత్రం విడుదల చేసి నోటిఫికేషన్ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 20వేలకు పైగా ఉన్న ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేసి పోలీసులపై పనిభారం తగ్గించాలని, రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉంచేందుకు పోలీసు ఉద్యోగాల భర్తీ తప్పని సరి అన్నారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి రాజేష్, పొట్లూరి అశోక్, కె.నాగేంద్ర, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేక్షకుల కరతాళ ధ్వనులే కళాకారులకు ఆశీర్వచనాలు

**తెనాలి, ఏప్రియల్ 28, ప్రభాత వార్త :** నాటక రంగం ద్వారా సమాజంలోని అసమానతలను వెలుగులోకి తెచ్చే క్రమంలో ఎన్నో వ్యయప్రసాలను అధిగమించి ఓ నాటికను తయారు చేసి ప్రదర్శించే క్రమంలో ప్రేక్షకుల నుంచి లభించే కరతాళ ధ్వనుల ఆదరణే కళాకారులకు ఆశీర్వచనాలని నాటక కళను మరింతగా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం వేదికగా ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నాటక కళాపరిషత్ జాతీయ స్థాయి ద్వితీయ ఆహ్వాన నాటికల పోటీలు మూడవ రోజైన శుక్రవారం ప్రారంభ సకు ఎన్.రవీంద్రారెడ్డి అధ్యక్షత



వహించగా శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ నిర్వాహకులు ద్వాదశి వెంకట చంద్రశేఖర్ విశిష్ట అతిదిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పరిషత్‌లు తెనాలి ప్రాంతంలో వ్యయ ప్రసాలను అధిగమించి తమ కార్యకలాపాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న తెనాలి కళామ్మతల్లికి తీరడం లేదన్నారు. వైఎస్ఆర్ నాటక కళాపరిషత్ ద్వారా యువతరం ముందుకు వచ్చి పరిషత్‌ను నిర్వహించే విధానం అభినందనీయమన్నారు. మరో వక్త వెంపటి సత్యనారాయణ మాట్లాడుతూ నాటక పరిషత్తుల నిర్వహణ నల్లేరుపైన నడక కాదని, ప్రేక్షకుల ప్రోత్సాహం ఎంతైనా అవసరమన్నారు. కళలు, కళాకారులు ఆదరణ పొందిన ప్రాంతమే సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆ దిశగా తెనాలి ప్రాంతంలో నాటక కళకు లభిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. ఇదే సభలో సత్తెనపల్లి రాంబాబు, బొమ్మారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొనగా అనంతరం అమృతలహరి థియేటర్ ఆర్ట్స్ గుంటూరు వారు ప్రదర్శించిన నాన్న నేను వచ్చేస్తా నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాళ్ళాబత్తుల వెంకటేశ్వరరావుకు రచనకు అమృతలహారి దర్శకత్వం వహించడమే కాక చక్కని పాత్రోచితమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారు. తరాల మధ్య అంతరాలను వివరించే క్రమంలో తండ్రి కూతురిపై చూపే ప్రేమకు, తల్లి కూతురిపై చూపే ప్రేమకు గల వ్యత్యాసాన్ని సహజమైన నటనతో వివరించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు అధ్యక్షత వహించగా కొలకలూరు గ్రామానికి చెందిన నటుడు, దర్శకుడు గోపరాజు విజయ్‌ను సత్కరించారు. అనంతరం కళాంజలి హైదరాబాద్ వారు రైతే రాజు నాటికను ప్రదర్శించారు. కంచర్ల రాజశేఖర్ రచనకు కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించిన రైతేరాజు నాటిక ప్రేక్షకులను ఆలోచింప చేసింది. మూడో ప్రదర్శనగా ఉషోదయ కళానికేతన్ కత్రపాడు వారు ప్రదర్శించిన ప్రక్షాళన నాటిక కొత్తధనాన్ని ప్రేక్షకులను చూపించింది. చెరుకూరి సాంబశివరావు రచనా దర్శకత్వంలో సహజసిద్ధమైన నటనతో ప్రేక్షకులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆరాధ్యుల కన్నా, అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి తదితర సభ్యులు పర్యవేక్షించారు.

## డొక్కా సీతమ్మ సేవలు మరువలేనివి

**అమృతలూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** అన్నార్తులకు డొక్కా సీతమ్మ చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. స్వర్గీయ ఎన్‌టి రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా 100 సేవా కార్యక్రమాలలో భాగంగా ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్, కాట్రగడ్డ వెంకటేశ్వరరావు, గ్రంధి సురేష్‌ల సహకారంతో శుక్రవారం మండల కేంద్రమైన అమృతలూరులో స్థానిక కాళీకృష్ణ మందిరం వద్ద డొక్కా సీతమ్మ జ్ఞాపకార్థం మజ్జిగ, స్వీట్,



హాట్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ డొక్కా సీతమ్మ, ఆమె భర్త జోగన్న దంపతులలాంటి మహానీయులు ఆ రోజుల్లో తమకు ఉన్నదంతా ఖర్చు చేసి ఆకలిగొన్నవారికి అర్ధరాత్రి కూడా లేదనకుండా అన్నంపెట్టిందన్నారు. ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంతలో ఇతరులకు సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి రాపర్ల వెంకట సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, న్నపనేని అనిల్, అత్తోట రమేష్, వేసపోగు దేవదాసు, గిరికపాటి రాంగోపాల్, చేకూరి నరేంద్ర, చేకూరి నవీన్, దేవరపల్లి జగదీష్, చేకూరి శ్రీను పాల్గొన్నారు.

## చలివేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాలి

**- అర్బన్ సిఐ మాతంగి బాబి**

**పొన్నూరు, ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి మంచినీటి చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేయాలని అర్బన్ సిఐ మాతంగి బాబి కోరారు. స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం మంచినీటి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ సేవ కార్యక్రమాల ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చన్నారు.



సమాజాభివృద్ధికి, అవసరార్థులను ఆదుకొనేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న ఆర్యోక్తిని అనుసరించి సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై షేక్ హాసిం, రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేస్తాం

**దేవస్థాన భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం**

**కారంపూడి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** అడ్డూ అదుపూ లేకుండా అక్రమంగా మట్టి మాఫియా జోరుగా సాగుతోంది. దేవస్థాన భూమల్లోనే యథేచ్ఛగా మట్టి మాఫియా జరుగుతున్నా దేవాదాయ శాఖాధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామ శివారులోని శ్రీసింగరుట్ల లక్ష్మీ నరసింహస్వామి భూముల్లో అక్రమ మైనింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు దేవాదాయ శాఖాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వస్తున్నారు.



దేవస్థాన అగ్రహార భూమి 3938 ఎకరాలు ఉండగా, శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ క్వారీల కింద 511.28 ఎకరాలు భూమిని కౌలుకు ఇచ్చారు. 998.10 ఎకరాల భూమి ఆక్రమణదారుల వద్ద భూమి ఉందని దేవాదాయ శాఖాధికారులే తెలుపుతున్నారు. దేవస్థాన భూముల పరిరక్షణకు రెవెన్యూ శాఖాధికారులతో సర్వే చేయించి భూములను కాపాడుతామని చెప్పారు. మైనింగ్ అక్రమ మట్టి మాఫియాను గుర్తించామని దేవస్థాన ఈవో సైదమ్మబాయి శుక్రవారం విలేకరులకు తెలిపారు. అక్రమంగా మట్టిని తరలించే వారిపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేస్తామన్నారు. దేవస్థాన భూమలు అమ్మకాలు, కొనుగోలు చేయడం నిషేదమని, అలా జరిగితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సింగరుట్ల లక్ష్మీ నరసింహస్వామి అగ్రహార భూములను పూర్తిస్థాయిలో కాపాడతామన్నారు.

# పిల్లలకు, గర్భిణీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

**కారంపూడి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కారంపూడిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తహీనత ఉన్న గర్భిణీలకు నాణ్యమైన భోజనం అందించి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. వయసు తగ్గ ఎదుగుదల లేని పిల్లలను గుర్తించి వారికి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు స్టాక్ పాయింట్ నుంచి నిత్యావసర సరుకులు సక్రమంగా వస్తున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త స్టాక్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. అవసరమైన అంగన్‌వాడీ కేంద్రాల నూతన భవనా నిర్మాణాలకు స్థలాన్ని కేటాయిస్తామన్నారు. మిషన్ వాత్సల్య పథకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలన్నారు. పిల్లల ఆధార్ కోసం బాలల ఆధార్ నంబరు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కసిన్యా నాయక్, సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రాధమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**కారంపూడి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో పాఠశాల విద్యా కమిటి చైర్మన్ బండ్ల అప్పారావు మాట్లాడుతూ నాడు, నేడు పథకం కింద పాఠశాల అభివృద్ధి జరిగిందన్నారు. గోరు ముద్ద పథకం కింద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు మందాల అంజిరెడ్డి, హెచ్‌ఎంలు స్వరూపారాణి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జనార్ధనస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**కారంపూడి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** మండలంలోని చింతపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీభూనీళా సమేత జనార్ధనస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 29వ తేదీ నుంచి మే 9వ తేదీ వరకు జరుగుతాయని ఈవో పి సైదమ్మబాయి శుక్రవారం తెలిపారు. 29న అంకురార్పణ, నివేదన, నీరాజనాలు, 30న దేవాలయంలో విష్ణు సహస్రనామ స్తోత్రాలు, ఉత్సవ మూర్తులకు అభిషేకాలు, మే 1న శ్రీభూనీళా సమేత జనార్ధనస్వామి కల్యాణ మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమం, 2వ తేదీన స్వామి వారి గ్రామోత్సవం, పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిస్తాయని దేవస్థాన ఈవో సైదమ్మబాయి తెలిపారు. పూజా కార్యక్రమాలను యాజ్ఞీక స్వామి కొండవీటి వేణుగోపాలచార్యులు, అర్చకులు మారేపల్లి జగదీష్‌బాబు నిర్వహిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు దేవాదాయ శాఖ ఆధ్వర్యాన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు.



# పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం

**మాచర్ల క్రైం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** పోలీస్‌స్టేషన్ సమీపంలో ఓ మహిళా పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన శుక్రవారం మాచర్ల పట్టణంలో జరిగింది. పట్టణంలోని రోప్‌లైన్ కాలనీలో నివాసముంటున్న నాగలక్ష్మి తన ఇంటిని ఆక్రమించారని, దీనిపై పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గంజర్ల లక్ష్మితో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. పోలీస్‌స్టేషన్ నుంచి బయటకు వచ్చాక అక్కడకు కూతవేటు దూరంలోని బస్టాండ్ సెంటర్ వద్ద లక్ష్మి తన ఇంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. గమనించిన పోలీసులు ఆమెను పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తన పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించినందున ఆత్మహత్యాయత్నంకు పూనుకున్నట్లు లక్ష్మి తెలిపారు.

# ఇరువర్గాల దాడులు : నలుగురికి గాయాలు

**మాచర్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ఇరువర్గాల దాడిలో నలుగురు గాయాలపాలైన సంఘటన మండలంలోని కంభంపాడులో శుక్రవారం జరిగింది. అధికార పార్టీకి చెందిన నేతలు రెండు వర్గాలుగా ఏర్పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆరికట్ల చంద్రారెడ్డి, చిట్టి నాగిరెడ్డిల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. కాగా మధ్యాహ్న సమయంలో వీరువురు మెయిన్ బజార్లో తారసపడి ఘర్షణకు దారితీశారు. మాటా మాటా పెరిగి ఇరు వర్గీయులు రాళ్లు, కర్రలు, మద్యం సీసాలతో దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో చంద్రారెడ్డి వర్గానికి చెందిన రాముడు, నాసరయ్యలతోపాటు చిట్టి నాగిరెడ్డి, భాస్కరరెడ్డి, రామిరెడ్డిలు గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గాయాలపాలైన వారిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# తెదేపా నేత కృష్ణను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మాచర్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** మండలంలోని కంభంపాడుకు చెందిన తెదేపా నేత బెల్లకొండ కృష్ణను శుక్రవారం మాచర్ల రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా ముందస్తు బెయిల్ పొందిన కృష్ణను అధికార పార్టీ నేతలు అక్రమంగా అరెస్ట్ చేయించారని తెదేపా నేతలు ఆరోపిస్తున్నారు. బెయిల్ ఆర్డర్ ఉన్నప్పటికీ పోలీసులు కృష్ణను వదిలిపెట్టడం లేదని విమర్శిస్తున్నారు. తమ నేతను శారీరకంగా హింసించాలని చూస్తున్నారని మండిపడ్డారు. పోలీసు యంత్రాంగం చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైంది కాదని తెదేపా నేతలు విమర్శలకు దిగుతున్నారు.

# ఉర్దూ అకాడమి లైబ్రరీ ఉచిత కంప్యూటర్ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**ఉర్దూ డైరెక్టర్ సెక్రటరీ డా.ఎన్.అయూబ్ హుస్సేన్**

**పిడుగురాళ్ళ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** పిడుగురాళ్ళ పట్టణంలోని మాచర్ల బస్టాండ్ వద్ద ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దు అకాడమిలైబ్రరీ మరియు ఉచిత కంప్యూటర్ శిక్షణా కే ంద్రాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ సెక్రటరీ డా.ఎన్.అయూబ్ హుస్సేన్ తనిఖీ చేయడం జరిగింది.తనిఖీలలో భాగంగా ఉర్దూ భాష అభివృద్ధి కొరకు తోడ్పడాలని సూచించారు.సెంటర్ అభివృద్ధికి,ముస్లీం మైనార్టీ విద్యార్ధిని విద్యార్ధులకు ఉచిత కంప్యూటర్ శిక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు.వైబ్రరిని పట్టణంలోని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఉచిత కంప్యూటర్ సెంటర్‌ని ముస్లీం మైనార్టీ విద్యర్ధిని విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని లైబ్రరీ ఇన్‌చార్జ్ షేక్ జిలాని కంప్యూటర్ ఇన్‌చార్జ్ షేక్ జానిమియం తెలియజేయడమైనది.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# రూ.16 కోట్ల 30 లక్షల ఆరోగ్యశ్రీ నిధులు పొంది సిఎంను ధూషిస్తారా

**: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

**నరసరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ నాయకులు రూ.16 కోట్ల 30 లక్షల నిధులు ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనుమతితో నిధులు పొంది ఆరోగ్యశ్రీలో లబ్ధి పొంది తిరిగి ఆయననే సైకో అంటూ దిక్కుమాలిన ఆరోపణలు చేస్తారా అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఘాటుగా విమర్శించారు. కనీసం ముఖ పరిచయం కూడా లేకుండా సేఫ్ కంపెనీకి సంబంధించిన ఉదంతంలో వైకాపాకు, వ్యక్తిగతంగా తమకు సంబంధాలు పెట్టాలని చూసి విమర్శలు చేయడం నీతిమాలిన బుద్ధి జ్ఞానం లేని పనులని ఆయన ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేఫ్ ఫార్మా కంపెనీని తెలంగాణ, విదేశాలలో ఉంటున్నటువంటి శ్రీధర్‌రెడ్డి, గోవిందరెడ్డి అనే వారు 2019లో కొనుగోలు చేశారని తెలిపారు. కనీసం ఆ సేఫ్ కంపెనీ నరసరావుపేట నియోజకవర్గంలో కూడా లేదన్నారు. దానిని నిర్వహించేవారు ఏ రోజు తన వద్దకు రాలేదని, కనీసం వారితో పరిచయం లేదన్నారు. ఎక్కడో సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన వ్యవహారాన్ని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి, రెడ్డి అని రెండు అక్షరాలు ఉండే తమ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం అన్యాయమన్నారు. తెలిసి తెలియక మాట్లాడటం విడ్డూరమన్నారు. ఎమ్మెల్యేను విమర్శిస్తే పాపులారిటీ రాదని గుర్తు పెట్టుకోవాలన్నారు. విమర్శలు చేసే సమయంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అశోక్ అనే 26 ఏళ్ళ యువకునికి ఆపరేషన్ చేసి రూ.లక్షా 60 వేలు సదరు నాయకుడు డబ్బులు కట్టించుకున్నాడన్నారు. తిరిగి ఆరోగ్యశ్రీలో రూ.60 వేలు క్లైమ్ చేసుకొని ఆ డబ్బులు కొట్టేశాడన్నారు. చివరకు కాలు పోతుందనే భయంతో అశోక్ తమ హాస్పటల్‌కు రావడం జరిగిందని, ఆయనకు పూర్తి ఉచితంగా శస్త్ర చికిత్స చేసి ఆధారాలతో ఎమ్మెల్యే గోపిరెడ్డి చూపారు. టిడిపి హయాంలో రెండేళ్లకు పైగా ఆరోగ్యశ్రీ తమ హాస్పటల్‌కు రాకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో విలువలతో పాలన చేస్తున్నాం కనుకే రూ.16 కోట్ల 30 లక్షలు ఆరోగ్యశ్రీ నిధులు సదరు నియోజకవర్గ నాయకుని హాస్పటల్‌కు చెల్లించామన్నారు. ఇప్పటికైనా అర్థరహితమైన, అవగాహన లేని ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి సూచించారు.



# భారత ప్రధానిపై అణుచిత వ్యాఖ్యలను ఖండించిన బిజెపి

**నరసరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** దేశ ప్రధాని నరేంద్ర మోడీపై అణుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆ పార్టీ నాయకులు స్పందించారు. శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు ఆలోకం సుధాకర్‌బాబు, రంగిశెట్టి రామకృష్ణ తదితరులు మాట్లాడారు. దేశాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్తున్న నాయకులపై వైకాపా ఎమ్మెల్యేలు విమర్శలు చేయడం శోచనీయమన్నారు. చేసిన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణలు తెలపాలన్నారు. వినుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఆరోపణలు చేయడం ఏమిటన్నారు. రాష్ట్రానికి సంబంధించి విశాఖ ఉక్కు, పోలవరం గురించి అవాస్తవాలను మాట్లాడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా తన తప్పును తెలుసుకొని మసులుకోవాలన్నారు. ఆయన శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతామని బిజెపి నాయకులు ఆలోకం సుధాకర్‌బాబు, రంగిశెట్టి రామకృష్ణలు అన్నారు.

# డాక్టర్ సింగరాజు సాయికృష్ణకు హెల్త్‌కేర్ అవార్డు

**నరసరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** అనన్య హాస్పటల్స్ అధినేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణకు హెల్త్‌కేర్ అవార్డు లభించింది. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఇ.వి.వేణుగోపాల్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. కరోనా కష్టకాలంలో పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులు, వైద్యసిబ్బంది, జర్నలిస్టులకు ఉచితంగా విస్తృతమైన వైద్యసేవలను డాక్టర్ సాయికృష్ణ అందించారు. ఆయన సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వ అదనపు చీఫ్ సెక్రటరీ అజయ్‌మిశ్ర అవార్డును ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సింగరాజు సాయికృష్ణ మాట్లాడుతూ తమ సేవలకు గుర్తింపు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమాజానికి తమవంతు సేవలు అందిస్తున్నామని తెలిపారు. హెల్త్‌కేర్ అవార్డు పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు సమాజంలో తమ బాధ్యతను పెంచిందన్నారు. కరోనా సమయంలో ప్రత్యక్ష సేవలతో పాటు పరోక్షంగా వివిధ టీవీ ఛానల్స్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేశామని డాక్టర్ సింగరాజు సాయికృష్ణ తెలియజేశారు. పలువురు ప్రముఖులు అవార్డు గ్రహీత సాయికృష్ణకు అభినందనలు తెలిపారు.



# రాష్ట్రంలో డ్రగ్ మాఫియా రాజ్యమేలుతుంది

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో డ్రగ్ మాఫియా రాజ్యమేలుతుందని, దేశంలో, ప్రపంచంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా వాటి మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో కనిపిస్తున్నాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు నాయకులు పులిమి రామిరెడ్డి తదితరులు మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఏపి మత్తు పదార్థాల తయారీ, మాదకద్రవ్యాల కేంద్రంగా మారిందన్నారు. డ్రగ్స్ మూలాలు సేఫ్ కంపెనీలో ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారని తెలిపారు. స్థానిక అధికారపార్టీ నాయకులు డ్రగ్స్ మాఫియాను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. 2019 తర్వాత వైకాపా నాయకులు సేఫ్ ఫార్మా కంపెనీని కొనుగోలు చేశారని తెలిపారు. సదరు కంపెనీ నుండి ట్రమడాల్ టాబ్లెట్స్ విదేశాలకు సరఫరా అయినట్లు తెలిపారు. సూడాన్ దేశానికి సరఫరా చేస్తూ సేఫ్ కంపెనీ పట్టుబడిందన్నారు. గతంలో థైరాయిడ్ మాత్రలు పట్టుకున్నారని, తాజాగా ట్రమడాల్ టాబ్లెట్స్ పట్టుకోవడం జరిగిందన్నారు. తొలుత డాక్టర్ అరవింద్‌బాబు, పార్టీ నాయకులు సేఫ్ ఫార్మసీ కంపెనీ వద్దకు వెళ్ళి విచారణ చేశారు. కారణమైన వారిపై కలెక్టర్, ఎస్పీ చర్యలు తీసుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు.



# పిచికారి యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**రెంటచింతల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** డ్రోన్ పిచికారి యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో బ్రహ్మారెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పురుగు మందులు పిచికారి చేసేందుకు మండలానికి మూడు డ్రోన్లు మంజూరయ్యాయన్నారు. ఈ యంత్రాలకు ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తుండగా, 50 శాతం బ్యాంకు రుణాల ద్వారా పొందవచ్చని, మిగతా 10 శాతం రైతులు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. డ్రోన్ ద్వారా రోజుకు 8 నుంచి 11 ఎకరాల్లో పురుగుమందును పిచికారి చేయవచ్చన్నారు. ఇంజనీరింగ్ నిరుద్యోగులపై డ్రోన్ ఆపరేటింగ్‌పై 12 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. ఇప్పటికే రెంటాల, పాలువాయి, తుమృకోట గ్రామాల నుంచి యువతను ఎంపిక చేశామన్నారు.

# వ్యవసాయం దండగన్నది చంద్రబాబు కాదు

**రెంటచింతల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** వ్యవసాయం దండగన్నది తమ పార్టీ అధినేత చంద్రబాబు కాదని తెదేపా రైతు విభాగం జిల్లా కార్యదర్శి చేరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడు ఉమ్మడి జిల్లా పర్యటనకు అనూహ్య స్పందన వస్తుండడంతో అధికార పార్టీ నేతలు ఆరోపణలకు దిగుతున్నారన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు, మూలి రాయపరెడ్డి, మొండెద్దు శౌర్రెడ్డి, బాలయ్యచౌదరి, పోట్ల సతీష్‌చౌదరి, మాజీ సొసైటీ చైర్మన్ పున్నారావు, మాజీ ఎంపీటీసీలు రమేష్, శివయ్య, రాజ్‌కుమార్, సన్నెగంటి సిద్ధయ్య, మునినాయక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు దగా అనే పుస్తకాన్ని గోదా జాన్‌పాల్ ఆవిష్కరించారు. స్థానిక ఎన్‌జిఓహోంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికార వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బలహీన వర్గాలవారిపై దాడులు పెరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పథకాలను తిరిగి అమలు చేయాలన్నారు. అదే విధంగా విశాఖ రైల్వేజోన్, ప్రత్యేక హోదా, అమరావతి నిర్మాణం చేయాలన్నారు. జై భీమ్ భారత్‌పార్టీ 170 నియోజకవర్గాలలో పోటీ చేస్తుందని గోదా జాన్‌పాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయరావు, సుగుణ, రాయపూడి మేరీ, సామేలు, సాంబశివ, బ్రహ్మం, జయరావు, ఉన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆస్థిపన్నులను తగ్గించాలని వినతిపత్రం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలో పెంచిన ఆస్తి పన్నులను తక్షణమే తగ్గించాలని వినియోగదారుల సంక్షేమ సంఘం నాయకులు కుంచాలస్వామి, ఉమాకాంత్ రావులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు ఆర్డీవో ఎం.శేషిరెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా 15 శాతం చొప్పున పన్ను పెంచుకుంటూ పోతున్నారని తెలిపారు. పట్టణ ప్రజలు పన్నుల పెంపుకు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళాలని కోరారు. ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెంచే విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు. ఆస్తిపన్నులపై పునరాలోచన చేసి తగ్గించాలన్నారు. గతంలో మాదిరిగా ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పన్నులు పెంచాలని, జోన్‌లు ఏర్పాటు చేయాలని వినియోగ దారుల సంఘం నాయకులు కుంచాల స్వామి, ఉమాకాంత్‌రావులు ఈ సందర్భంగా కోరారు.

# శ్రీదత్త వైద్యశాల ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీరు పంపిణీ

**నరసరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** శ్రీదత్త వైద్యశాల ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీరు పంపిణీ చేస్తున్నట్లు హాస్పటల్ చైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట, పిడుగురాళ్ళ పట్టణాలలో తమ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవిలో పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వేసవికాలం పూర్తయ్యే వరకు ఈ చలివేంద్రాలను కొనసాగిస్తామన్నారు. తమ సేవలకు సహకారం అందిస్తున్న వారికి డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.పి.నవీన్‌కుమార్, మేనేజర్ ప్రసాద్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

**రొంపిచర్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని నల్లగార్లపాడులో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఓ కుటుంబానికి మిషన్ వాత్సల్య టీం మంజూరు చేయించాలని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన 15 నిమిషాల వ్యవధిలో తహశీల్దార్ అంకారావుచే ఆ పథకం వారికి అందే విధంగా ఆదేశాలు జారీ చేసి మంజూరు చేయించారు. పింఛన్ సర్టిఫికెట్‌ను కుటుంబసభ్యురాలికి అందించారు. 18 సంవత్సరాలలోపు ఉండి తండ్రి, తల్లి లేని పిల్లలకు నెలకు రూ.4 వేలు పింఛన్ కింద అందుతాయని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. అదే విధంగా గ్రామంలో గడపగడపకు వెళ్ళి అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించామన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైనవారు ఏవైనా పథకాలు అందకుంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా గ్రామంలో రూ.6 కోట్ల 78 లక్షల 64 వేల 409లు సంక్షేమ పథకాల ద్వారా నివాసితులకు అందజేశామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపి కార్యకర్త కుటుంబానికి డాక్టర్ అరవింద్‌బాబు ఆర్థిక సహాయం

**నరసరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని గోనెపూడి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన రమణయ్య అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న డాక్టర్ అరవింద్‌బాబు రమణయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారికి మనోధైర్యం చెప్పి డాక్టర్ అరవింద్‌బాబు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# విభిన్న ప్రతిభావంతునికి ట్రై సైకిల్ బహూకరణ

**నకరికల్లు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** విభిన్న ప్రతిభావంతుడు చెన్నయ్యకు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ట్రై సైకిల్‌ను బహూకరించారు. నల్లగార్లపాడు గ్రామానికి చెందిన చెన్నయ్యకు గతంలో ట్రై సైకిల్ అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో ట్రై సైకిల్‌ను డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అందజేశారు. తెలుగుదేశంపార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ చేయూత

**నకరికల్లు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** అగ్ని ప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ చేయూతగా నిలిచింది. వివరాలను జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. మాదల గ్రామంలోని ఎస్సీ కాలనీలో అగ్ని ప్రమాదం జరిగింది. బాధితులు చింతపల్లి పిచ్చయ్యను రెడ్‌క్రాస్ ప్రతినిధులు పరామర్శించి వంటపాత్రలు, దుప్పట్లు, టార్పలిన్ పట్టలు, ఐజీన్ కిట్స్, నిత్యావసర వస్తువులు, రూ.5 వేలు నగదు, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఎం.శరత్‌బాబు, శ్రీనివాసగుప్తా, జి.వి.ఎస్.రాము, బత్తుల మురళి, ముప్పాళ్ళ తహశీల్దార్ భవానీశంకర్ పాల్గొన్నారు.

# విద్యార్థులను, యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్నారు

**నరసరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** విద్యార్థులను, యువతను మత్తుకు బానిసలుగా ప్రభుత్వం చేస్తుందని తెలుగుయువత, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు రఫీ, కుమ్మెత కోటిరెడ్డి, కూరపాటి హనుమంతరావు, సుధాకర్, భార్గవసాయి, నాగూర్, శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. పల్నాడు జిల్లా కేంద్రంగా డ్రగ్స్ మాఫియా నడుస్తుందన్నారు. ఇప్పటికే కొన్ని వందల కోట్లలో ట్రమడాల్ టాబ్లెట్స్ అక్రమ రవాణా జరిగిందన్నారు. వీటి వలన ప్రభుత్వం యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలను చేస్తుందన్నారు. సాక్ష్యాత్తు ఆరోగ్యశాఖామంత్రి నియోజకవర్గంలో ఇటువంటి పరిస్థితి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. గతంలోనే సేఫ్ కంపెనీపై ఆరోపణలు వచ్చాయని, అప్పుడే ఆ కంపెనీ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డిని విచారిస్తే అనేక విషయాలు బయటకు వచ్చేవని తెలిపారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారన్నారు. అది చూసి ఓర్వలేకనే వైకాపా నాయకులు విమర్శలు చేస్తున్నారని ఈ సందర్భంగా టిఎన్‌ఎస్‌ఎఫ్, తెలుగుయువత నాయకులు పేర్కొన్నారు.

# కృష్ణవేణి డిగ్రీ విద్యార్థుల 2కెవాక్

**నరసరావుపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం 2కెవాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా 2కె వాక్‌ను ప్రారంభించిన నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. తమ విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే పిలుపును ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా జై జవాన్..జై కిసాన్ అనే నినాదాలను, దేశభక్తి నృత్యాలను చేశారన్నారు. అదే విధంగా ఐకానిక్ ఫెస్ట్ 2023 నిర్వహించి దానిలో భాగంగా వంటలు, క్రికెట్, ఆటల పోటీలు, చెస్, క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు డైరెక్టర్ నాసరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



## మంగళగిరి బార్ అధ్యక్షునిగా లెనిన్ విజయం



**మంగళగిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మంగళగిరి బార్ అసోసియేషన్ ఎన్నికలు అత్యంత ఉత్కం"ఠె"గా జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా జొన్నాదుల లెనిన్‌బాబు తన సమీప ప్రత్యర్థి వాకా రామ్‌గోపాల్ గౌడ్‌పై 3ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. లెనిన్‌కు 61ఓట్లు రాగా, రామ్‌గోపాల్ గౌడ్‌కు 58ఓట్లు లభించాయి. జనరల్ సెక్రటరీగా బేతపూడి నాయుడమ్మ 23ఓట్ల మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి మాలపల్లి సురేంద్రబాబుపై విజయం సాధించారు. ఉపాధ్యక్షునిగా సత్యాల బాలశౌరికి 45ఓట్లు, తోట నరసింహారావుకు 45, లంకపల్లి పెద్దబుజ్జికి 34ఓట్లు లభించాయి. టాస్ వేయగా తొలి ఆరు నెలలు బాలశౌరి, తదుపరి ఆరు నెలలు తోట నరసింహారావు ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ట్రెజరర్‌గా సూరబోయని మురళీకృష్ణ 29ఓట్లు మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి బుల్లా పూర్ణచంద్రరావుపై 29ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మురళీకి 75ఓట్లు రాగా, పూర్ణచంద్రరాబుకు 46ఓట్లు లభించాయి. లేడీ సెక్రటరీ నలుగురు పోటీ చేయగా కె.స్వరూపరాణికి 39, సింగంశెట్టి ఇందిరా ప్రియదర్శినికి 30ఓట్లు, వింజమూరి భారతీదేవికి 30, టి.రాజ్యలక్ష్మికి 15ఓట్లు లభించాయి. టాస్ వేయగా మొదటి ఆరు నెలల పాటు కె.స్వరూపరాణి, తదుపరి ఇందిరా ప్రియదర్శిని లేడీ సెక్రటరీగా వ్యవహరిస్తారు. జాయింట్ సెక్రటరీగా రెంటపల్లి రాజేష్, లైబ్రరీ సెక్రటరీగా పి.సురేష్, పది ఈసీ మెంబర్లుగా ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కూర్మాల దుర్గాప్రసాద్, సహాయ అధికారులు టి.మధుసూదనరావు, టి.రోశయ్య తెలిపారు. మొత్తం 131ఓట్లు ఉండగా, 124ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల సందర్భంగా కోర్టు ప్రాంగణంలో కోలాహాల వాతావరణం నెలకొంది.

## 19వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

**మంగళగిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మంగళగిరి 15వ వార్డు 9వ సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్, వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలకు సక్రమంగా సంక్షేమపథకాలు అందుతున్నాయా లేవా అని ఆరా తీశారు. ఎసీ స్, ఎస్టీ ట, బిసి, మైనార్టీల సమస్యలను తెలుసుకొని అనేక సంక్షేమ పథకాలను నవరత్నాల పేరుతో రూపొందించి ప్రజలకు అందిస్తున్న ఏకైక నాయకుడు జగనన్న అని కొనియాడారు. మా పయనం ఎప్పటికీ జగనన్నతోనే అని అంటున్న ప్రజలు అంటున్నారని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం 15వ వార్డు 9వ సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమాన్ని గంజి చిరంజీవి ప్రారంభించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను వారి ఇంటి ప్రహరిగోడకు, వారి ఫోన్‌కి స్టిక్కర్‌ను వాని అనుమతితో వారి ఇష్టపూర్వకంగా అతికించి 82960 82960కి ఫోన్ చ చేయించి జగనన్నకు మద్దతు తెలియజేసు _న్నారు. కార్యక్రమంలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ కలకోటి స్వరూపా రాణి, కలకోటి బోయేజ్, కలకోటి పెద్దరాజు, నందిగం వసంతరావు, టంగుటూరి జాన్, వందనం గృహసారధులు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీ 4.0జాతీయ సదస్సులో ఎస్ఆర్ఎం విసి

**మంగళగిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఈనెల 25,25తేదీల్లో ఢిల్లీలో జరిగిన ఇండస్ట్రీ 4.0జాతీయ సదసు స లో ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు ఈ సదస్సుకు హాజరయ్యారు ."జీవితం-ఉపాధి" అన్న అంశంపై వైస్ చాన్సలర్లు నడుమ జరిగిన చర్చా గోష్టిలో ఏపి ఎస్ఆర్ఎం వైస్ చాన్సలర్ మనోజ్ కుమార్ అరోరా మాట్లాడారు. 2023-24విద్యా సంవత్సరంలో ఏపి ఎస్ఆర్ఎం వరి స టీ యూజి, పిజీ, ప్రోగ్రాముల నిర్వహణ కోసం తయారు చేసుకున్న సమగ్ర భవిష్యత్ ప్రణాళికను, ఏర్పరచుకున్న లక్ష్యాలను వివరించారు. విద్యార్థులకు అందించే పాఠ్యాంశాల్లో 21వ శతాబ్దపు నైపుణ్యాలు, సహ పాఠ్య విభాగాలు, ఉన్నత విద్య, సామాజిక సేవలు, ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, క్షేత్రస్థాయి చదువులు అంతర్భాగంగా ఉంటాయన్నారు. సమగ్ర పాఠ్యాంశాలు, క్రమశిక్షణ, సృజనాత్మకత, అంతర్జాతీయ సహకారం, సమగ్రత వంటి కీలక అంశాలను ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా మాట్లాడారు.



## బాధ్యత భవితనిస్తే...భద్రత బ్రతుకునిస్తుంది.

### --జెమ్స్ స్కూల్ విద్యార్థులచే రోడ్ సెప్టీ అవగాహన ర్యాలీ

**మంగళగిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలనీ, బాధ్యత భవితనిస్తే...భద్రత బతుకునిస్తుందన్న విషయాన్ని వాహనచోదకులు గుర్తెరగాలని గుంటూరు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ ఎస్‌కె కరీం పేర్కొన్నారు. కాజా టోల్ ప్లాజా దగ్గర ఎస్ఆర్ఎం ఫౌండేషన్, జెమ్స్ స్కూల్ సంయుక్తంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీని డిటిసీ కరీమ్ జెండా ఊపి ప్రారంభించారు. జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి జాయ్ అధ్యక్షతన జరిగిన రోడ్ సెప్టీ అవగాహన సదస్సులో డిటిసి కరీమ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఏడాదికి సుమారు 5లక్షల రోడ్డు ప్రమాదాలు నమోదవుతుండగా, అందులో 1.50లక్షలమంది మృత్యువాత పడుతున్నారని, అదే ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదికి సుమారు 25వేల రోడ్డు ప్రమాదాలు నమోదవుతుండగా 12వేల మందికి పైగా చనిపోతున్నారని, మిగతా వారు తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల పాలవుతున్నారన్నారు. గు ంటూరు జిల్లా గణాంకాలను పరిశీలిస్తే ఏడాదికి 12వేల రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాని ఇందులో సుమారు 1200మంది మృత్యువాత పడుతున్నారని డిటిసి కరీమ్ ఆవేదన వ్యక్తంచేశారు. ద్విచక్ర వాహనాలను నడిపే సమయంలో హెల్మెట్, కార్లు నడిసే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలనే అంశాన్ని భాద్యతగా తీసుకోవాలన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ ఆర్ ప్రేమ్‌కుమార్, ఎస్ఆర్ఎం ఫౌండేషన్ కార్యదర్శి వెంకటగిరి, జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాణి జాయ్ ప్రసంగించారు. రోడ్డు భద్రతా ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా జెమ్ స స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మైమ్ షో విశేషంగా ఆకట్టుకుంది. హెల్మెట్ వాడకం వల్ల ప్రయోజనాలను వివరిస్తూ, సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలను నడిపితే ఎదురయ్యే అనర్థాలను మైమ్ షోలో విద్యార్థులు చక్కగా వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.




**--ఆకట్టుకున్న రోడ్‌సెప్టీ ర్యాలీ...**

జెమ్ స స్కూల్ విద్యార్థులు నిర్వహించిన రోడ్‌సెప్టీ ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 300మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు రోడ్ సేఫ్టీ ప్లేకార్డులు చేతపట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. డిటిసి కరీమ్, జయలక్ష్మి మోటార్స్ సీఈవో శ్రీనాథ్, అపెక్స్ సొల్యూషన్స్ అధినేత అశోక్, ఏపి ఎస్ఆర్ఎం స్టూ డెంట్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్, అసిస్టెంట్ డైరెక్టర్ రేవతి, చీఫ్ లైజన్ ఆఫీసర్ పూళ్ళ రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామివారి కళ్యాణం

**యడ్లపాడు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రంహ్మేద్రస్వాముల వారి 86వ కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 26వ తేదీ నుండి నిర్వహిస్తున్న అరాధనలో భాగంగా స్వామివారి కళ్యాణం జరపటం జరిగిందని అలయ అర్చకులు కనగాల వసంతా చార్యులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు దంపతులు కూర్చొని స్వామివారి కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధికంగా పాల్గొని స్వామిరిని దర్శించుకున్నారు. అనంతర ం జరిగిన భారీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను బోయపాలెం గ్రామసు _లు పర్యవేక్షించారు.

## వ్యవసాయ కూలీలను పలకరించిన ఎమ్మెల్యే శంకరరావు

**క్రోసూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కాలే కడుపు ఎంతటి కష్టాన్నైనా చేయిస్తుంది..కన్నబిడ్డ ఆకలి మండుటెండను కూడా ఎదిరిస్తుంది. అందుకే మండుటెండను, మిర్చి ఘాటును లెక్క చేయకుండా కూలీలు పొలంలో పనులు చేస్తుంటారు. వారి యోగక్షేమాలు కనుక్కునే వారే ఉండరు. కానీ పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు కష్టం విలువ తెలిసిన మనిషి. బాలెమర్రు నుంచి క్రోసూరు వెళ్తూ మార్గమధ్యంలో పొలంలో మిర్చి కోతలు కోస్తున్న కూలీలను పరామర్శించారు. వారి కూలీ వివరాలు తెలుసుకున్నారు. గంటకు సుమారు రూ.50ల కోసం మండుటెండలో పని చేస్తున్నారని తెలుసుకున్నారు. కన్నబిడ్డల కోసం, కన్నవారి కోసం కష్టాన్ని భరించడం తప్పడం లేదని వారు తెలిపారు. ఉపాధిహామీ కూలీకి వెళ్తే రూ.200లు పైగా వస్తాయి కదా అని చెప్పారు. పేదల కోసం ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ పథకాలు అన్నీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జగనన్న పథకాల వల్లే మూడు పూటలా తినగలుగుతున్నామని కూలీలు చెప్పారు.

## శ్రీ మద్దిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 84వ ఆరాధనోత్సవాలు



**సత్తెనపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** శ్రీ మద్దిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 84వ ఆరాధనోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా తాళం భజన పోటీలను ఆశ్రమ మఠాధిపతులు లలితాంబ మాతాజీ ప్రారంభించారు. ఆశ్రమ వ్యవస్థాపక ధర్మకర్త స్వప్రకాష్ గురూజీ ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదానం చేశారు. గురూజీ ఆధ్వర్యంలో మొదటి రోజు పోటీలలో తొమ్మిది సమాజాలు పాల్గొన్నాయి. పోటీలలో పాల్గొన్న సమాజాలకు పారితోషకాలను, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ బాధ్యులు చింతాడ గిరినాథ్‌శర్మ, సూర్యప్రకాష్, కమలాదేవి, ఉమాదేవి, డాక్టర్ ప్రవల్లిక, డాక్టర్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## అజీజ్ కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మాలపాటి

**క్రోసూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని హసనాబాద్ గ్రామానికి చెందిన షేక్.అజీజ్ కుటుంబాన్ని శుక్రవారం పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పరామర్శించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావుపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు షేక్.అజీజ్‌ను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఎస్.ఐ. దండించారు. పోలీసులు ఇకనైనా పద్ధతులు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని శ్రీధర్ హెచ్చరించారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. అధికార వైకాపా పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. శ్రీధర్ వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 30న చైతన్య కళా స్రవంతి 44వ వార్షికోత్సవం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** చైతన్య కళా స్రవంతి 44వ వార్షికోత్సవాన్ని ఈ నెల 30వతేదీన నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కమతం శ్రీనివాసరావు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా తెలుగు సినిమా పాటల పోటీలు ట్రాక్ ఆధారంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ.2వేలు, తృతీయ బహుమతి రూ.1000లు, ప్రత్యేక బహుమతులుగా రూ.500ల చొప్పున పది మందికి అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సరస్వతీ ఇంగ్లీష్ మీడియం ఉ న్నత పాఠశాలలో జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు : ప్రధాన కార్యదర్శి జి.అమర్నాథ్, సెల్ : 9390132978ను సంప్రదించాలన్నారు.

## వేమగిరిలో టిడిపి మహానాడు

**క్రోసూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు వేదిక ఖరారయ్యింది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలో గల కడియం మండలం వేమగిరి నాలుగు లైన్ల జాతీయ రహదారి పక్కన గల స్థలంలో ఈ మహానాడు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సుమారు 38 ఎకరాల విస్తీర్ణం గల ఈ స్థలంలో మహానాడు నిర్వహించడానికి నిర్ణయించారు. ఎందుకంటే ఈ జాతీయ రహదారిని ఆనుకొని సుమారు 100 ఎకరాల ఖాళీ ప్రదేశాలు ఉన్నాయి. అవి పార్కింగ్‌గా వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి ఆధ్వర్యంలో ఈ వేదిక ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ఈ నెల 29న పార్టీ పెద్దలు ఈ ప్రదేశానికి వచ్చి అధికారికంగా వెల్లడిస్తారని బుచ్చయ్యచౌదరి తెలిపారు. 2006 మే 27, 38, 39 తేదీలలో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ వద్ద ఈ మహానాడు జరిగింది. ఆ తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మహానాడు వచ్చే నెలాఖరులో జరగనుంది. ఈ మహానాడుకు పలు ప్రదేశాలు పరిశీలించినప్పటికీ వేమగిరిలోనే అనుకూలంగా ఉంటుందని నిర్ణయించుకున్నట్లు బుచ్చయ్య చౌదరి వెల్లడించారు.



## యశోదకు ఎమ్మెల్యే శంకరరావు ఘననివాళి

**క్రోసూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** క్రోసూరు గ్రామానికి చెందిన చిలక ఏసుపాదం భార్య చిలక యశోద మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారి స్వగృహానికి వెళ్ళి యశోద మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన యశోద మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

## రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

**సత్తెనపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** హాస్పటల్ అభివృద్ధి కమిటీ, దివంగత పోలిశెట్టి ఆంజనేయులు ఫ్రెండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకట్రావు మాట్లాడుతూ శిబిరంలో 95 మంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రక్తదానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, మాబు, డాక్టర్ లక్ష్మణరావు, హెడ్‌నర్సు రమణమ్మ, డాక్టర్లు, బాబు మిత్ర బృందం పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు వాసిరెడ్డి వీరభద్రరావును పరామర్శించిన ఎమ్మెల్యే

**క్రోసూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** మండలంలోని అందుకూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు వాసిరెడ్డి వీరభద్రరావు ఇటీవల మోకాళ్ళ శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శుక్రవారం వారి స్వగృహానికి వెళ్ళి వీరభద్రరావును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కొలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## టిడిపిలో చేరిన దివ్వెల శ్రీనివాసరావు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో గ్రాండ్ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబునాయుడు శ్రీనివాసరావుకు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి దిక్సూచి తెలుగుదేశం పార్టీయేనని, చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి మంచి జరుగుతుందనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దివ్వెల శ్రీనివాసరావును టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం ఆర్యవైశ్య నాయకులు కటకం రామకృష్ణ, జవ్వాజి రామ్మోహన్‌రావు, దేవతి శివప్రసాద్, నోముల రమణ, యక్కల సుబ్బారావు తదితరులు ఘనంగా సత్కరించారు.




## సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారం

**అమరావతి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** బిజెపికి వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 14 నుండి ప్రారంభమైన కార్యక్రమంలో భాగంగా అమరావతిలో సిపిఎం కార్యక్రమం నిర్వహించింది. నాయకులు జి.రవిబాబు ఈ సందర్భంగా మాట్లాడారు. బిజెపి తొమ్మిది సంవత్సరాల కాలంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించకపోగా ఉన్న ఉద్యోగులను తీసి వేసిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పన్నులు పెంచడంతో విపరీతంగా పెరిగాయన్నారు. ఈ నెల 30న పెదకూరపాడులో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు రవిబాబుతో పాటు సూరిబాబు, ఎస్.డి.మొహిద్దీన్ వలి, ఎం.సుబ్రహ్మణ్యం, ఎస్.కె.కరిముల్లా, వెంకటేశ్వరరాజు, తిమ్మిశెట్టి హనుమంతరావులు తెలియజేశారు.



## శ్రీశైలం కాకతీయ కమ్మవారి సత్రం అధ్యక్షుడిగా ఎన్నికైన తేళ్ల సుబ్బారావుకు సతాకరం

**చిలకలూరిపేట, ఏప్రిల్‌ట8, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రం అయిన శ్రీశైలంలో కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం నూతన అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షులు, చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అయిన తేళ్ల సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జరిగిన కాకతీయ సేవాసమితి జనరల్ బాడీ సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా తేళ్ల సుబ్బారావును ఎన్నుకున్నారు. ఇప్పటివరకు కమ్మవారి సత్రం అధ్యక్షుడిగా పనిచేసిన కాకతీయ రత్తయ్య ఇటీవల మృతిచెందారు. కాగా ఆయన కాంస్య విగ్రహన్ని సత్రంలోని భోజన హాలుముందు ఎర్పాటుచేయగా దానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, వితరణశీలి, సంఘసేవకులు దండా బ్రహ్మనందం అవిష్కరించారు. కాగా అధ్యక్షుడిగా ఎన్నికైన తేళ్ల సుబ్బారావును శుక్రవారం మాజీమంత్రి ప్రత్తిపాటి తన నివాసంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఉభయతెలుగు రాష్ట్రాలలోని ప్రతిష్టాత్మకమైన కాకతీయ అన్నదాన సత్రానికి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు తనకు ఏంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో వారు చేపట్టిన ఎన్నో పదవులకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన విధంగానే ఈ పదవియొక్క ప్రతిష్టనుకూడా మరింత ఇనుమడింపచేయాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, గుర్రం నాగపూర్ణచంద్రరావు, గంగా శ్రీనివాసరావు, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, ఎస్ ఎస్ సుభాని, తుపాకుల అప్పారావు, షేక్ రఫీ తదితరులు అభినందనలు తెలిపారు.



## ప్రహరీగోడ నిర్మాణానికి చైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన

**చిలకలూరిపేట, ఏప్రిల్28, ప్రభాతవార్త:** పట్టణ ఫరిధిలోని పసుమర్రులో ఉన్న కబర్‌స్థాన్ చుట్టూ రూ5లక్షల వ్యయంతో నిర్మించే ప్రహరిగోడ నిర్మాణానికి శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవింద్‌రావులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమ ంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైసిపి కౌన్సిలర్లు షేక్ మస్తాన్‌వలి, కోటానాయక్, పసుమర్రు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. అదేవిధంగా 34వ వార్డు పరిధిలో చైర్మన్ కమీషనర్ కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని వాటర్ సమస్యలను వారు పరిశీలించారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ ఎఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు.



## సొసైటీ చైర్మన్‌గా నియమితులైన ఆంజనేయులుకు ఘనసత్కారం

**చిలకలూరిపేట, ఏప్రిల్28, ప్రభాతవార్త:** కొమరవల్లిపాడు సొసైటీ చైర్మన్‌గా నియమితులైన కొండవీటి అంజనేయులను శుక్రవారం బీసి సంఘ నాయకులు శాలువాకప్పిఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి నాయకునికి సొసైటీ చైర్మన్‌గా పదవి ఇవ్వడం పట్ల మంత్రి రజనికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహత్మాజ్యోతిరావు పూలే సంక్షేమసంఘ నాయకులు ఉప్పాల భాస్కరరావు, కస్తూరి వెంకటేశ్వర్లు, గుంజి పదా ్మవతి, ఉండవల్లి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు సన్మానం

**చిలకలూరిపేటటౌన్, ఏప్రిల్28, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా వాసవి ప్లాటినం, వాసవి ఫ్యామిలిస్, వాసవి గ్రేటర్, డైమండ్ క్లబ్‌ల ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన న్యాయవాదులైన కొలిశెట్టి సతీష్‌కుమార్, గార్లపాటి వెంకటరవికుమార్‌లను ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ ఐసిపి తవ్వా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలతో పనిచేస్తూ, నా ్యయం వైపు నిష్పక్షపాతంగా నిలబడి సమాజానికి సేవచేస్తున్న న్యాయవాదులను సన్మానించుకోవడం మనందరి కర్తవ ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిపి అరవపల్లి సత్యనారాయణ, పివి సత్యనారాయణ, సతీష్, మరియు క్లబ్‌ల పిఎస్‌టీలు పాల్గొన్నారు.

## నేడు నాదెండ్ల మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నాదెండ్ల, ఏప్రిల్28, ప్రభాతవార్త:** సబ్‌స్టేషన్‌లో ఫిరంగిపురం ఫీడర్ మరమ్మత్తుల కారణంగా నాదెండ్ల మండలంలో నేడు ఉదయం 7.30నుండి మధ్యాహ్నం 3గంటలవరకు సాతులూరు, చందవరం, గొరిజవోలు, డైరి ఇండస్ట్రీ, పెయింట్స్ గొడౌన్స్, దొండపాడు, పొనుగుపాడు గ్రామములు పరిధిలోలోని గృహ, వాణిజ్య, చిన్న, భారీ పరిశ్రమలకు, వ్యవసాయమునకు, విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా విద్యుత్ డిఈఈ ఆర్ అశోక్ కుమార్ కోరారు.

## నేడు మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**చిలకలూరిపేట, ఏప్రిల్28, ప్రభాతవార్త:**

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం ఉదయం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌నందు ఉదయం 11 గంటలకు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. కావున సదరు సమావేశంనకు సభ్యులందరూ హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

## ఘనంగా శ్రీ బొల్లు మొరవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం

**యడ్లపాడు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలోని కొండవీడు కొండలపై వేంచేసియున్న శ్రీ బొల్లు మొరవెంకటేశ్వరస్వామి వారి తిరుణాల మరియు కళ్యాణ ం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని అలయ ప్రధాన అర్చకులు తెలుపుతున్నారు. గ్రామంలో తిరుణాల సందర్భంగా ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో దంపతులు పాల్గొన్నారు. కొండవీడు కొండల శిఖరంపైన సుమారు నేల నుండి నాలుగు వేల మీటర్ల ఎత్తులో ఈ దేవాలయం నిర్మించారు. నాడు రెడ్డి రాజులు నిర్మాణం గావించిన వాటిలో ఒక్క ఈ దేవాలయం నేటికి నిత్యపూజలు అందు కుంటున్న స్వామి శ్రీ బొల్లు మొరవెంకటేశ్వరస్వామి. భక్తులు కోరిన కోర్కెలు తీర్చేస్వామిగా అయన ప్రసిద్ధిచెందారు. అన్ని మీటర్లు ఎత్తునుసైతం భక్తులు సునాయాసంగా వెళ్ళి స్వామివారిని దర్శించుకుంటున్నారు.




## స్వామివారి అశ్సీసులు అందరిపై ఉండాలి

**యడ్లపాడు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** చరిత్రకలిగిన పురాతన దేవాలయం క్రమం తప్పకుండా ప్రతి ఏడాది స్వామివారిని దర్శించుకుంటూ భారీ ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు, స్వామివారి కళ్యాణం నిర్వహించటం అభినందనీయమని, కొండవీడు కొండలపై వేంచేసియున్న శ్రీ బొల్లు మొరవెంకటేశ్వరస్వామి వారి కృపా కటాక్షాలు అందరిపై చూపాలని స్వామివారిని ప్రార్థిస్తున్నానని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలోని కొండవీడు కొండలపై వేంచేసియున్న శ్రీ బొల్లు మొరవెంకటేశ్వరస్వామి వారి తిరుణాల సందర్భంగా గురువారం రాత్రి గ్రామంలో జరిగిన తిరుణాల మహోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. మంత్రికి స్థానిక నాయకులు మరియు గ్రామ సర్పంచ్ మొలమంటి వెంకటసుబ్బయ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార ్యక్రమంలో గ్రామస్థులు మరియు పరిసరగ్రామాల నుండి భారీగా ప్రజలు తరలివచ్చారు.



# మణిపూర్‌లో సిఎం సభా వేదికకు నిప్పు పెట్టిన ఆదివాసీ సంఘం



ఇంఫాల్,ఏప్రిల్ 28: మణిపూర్‌లో నిరసనకారులు ముఖ్యమంత్రి పాల్గొనాల్సిన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన సభా వేదికను దహనం చేశారు. శుక్రవారం చురాచాంద్‌పూర్‌లో సిఎం బీరెన్‌సింగ్ పర్యటించాల్సి ఉండగా..గురువారం రాత్రి అక్కడి సభా వేదికకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దాంతో, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ ప్రాంతంలో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. జనం గుమికూడకుండా 144 సెక్షన్ విధించారు. ఇంటర్‌నెట్ సేవల్ని నిలిపివేశారు. బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తడి నేలలతోపాటు రిజర్వ్ రక్షిత అటవీప్రాంతాలపై సర్వే నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆదివాసీ గిరిజన నాయకుల వేదిక అనే సంస్థ ఈ ఘటనలకు పాల్పడిందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రార్థనా స్థలాలను కూల్చివేస్తోందని గిరిజన నేతలు ఆరోపించారు. శుక్రవారం సిఎం బీరెన్‌సింగ్..చురాచాంద్‌పూర్ జిల్లాలో కొత్తగా నిర్మించిన జిమ్, క్రీడావసతి కేంద్రాన్ని ప్రారంభించాల్సి ఉంది. అందుకోసం ఏర్పాటు చేసిన సభావేదికతోపాటు క్రీడావసతి కోసం తెచ్చిన క్రీడా పరికరాలు, ఇతర వస్తువులను గిరిజనులు ధ్వంసం చేసి, నిప్పంటించారు. ఈ ఘటన గురించి తెలియగానే పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

## బీహార్ జెడియు నేత దారుణ హత్య

పాట్నా, ఏప్రిల్ 28: బీహార్‌లోని జెడియు సీనియర్‌నాయకుడు కైలాశ్‌మహతో హత్యకు గురయ్యారు. ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తు తెలియని దుండగులు ముందురోజు రాత్రి పొద్దు పోయాక ఆయన్ను కాల్చిచంపేసారు. కటిహార్ జిల్లాలోని బరారీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయన ఇంటిక ఇసమీపంలో ఈ సంఘటన జరిగింది. 70 ఏళ్ల కైలాశ్‌పై దుండగులు అతిసమీపంనుంచి పలుమార్లు కాల్పులుజరిపారు. ఆయన పొట్ట తలలోకి తూటాలు చొచ్చుకుపోయాయి. భూతగాదాయే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, భద్రత కల్పించాలని కైలాశ్ కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదులుచేసాడు. అంతలోనే ఈ హత్యజరగడం గమనార్హం. 70 ఏళ్ల జెడియునేత గత కొంతకాలంగా ప్రాణహాని హెచ్చరికలు అందుకుంటున్నాడు. దీనితో పోలీసుల దృష్టికి సైతం తీసుకెళ్లాడు. కైలాశ్ హత్యపై కేసునమోదుచేసామని, నిందితులను పట్టుకుంటామని కటిహార్ ఎస్‌డిపిఒ ఓంప్రకాష్ తెలిపారు. నిందితులు ఆయనపై నాలుగైదు రౌండ్లు కాల్పులుజరిపినట్లు చెప్పారు.

## గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ముక్తార్ అన్సారికి ఐటి నోటీసు

లక్నో,ఏప్రిల్ 28: ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం వేస్తున్నతరుణంలో వారిన ఆర్థిక మూలాలను మొత్తం కూడా ధ్వంసంచేస్తోంది. అక్రమంగా కూడబెట్టిన సంపదపై ఫోకస్‌పెట్టిన యుపి ప్రభుత్వానికి తోడు ఇపుడు ఆదాయపు పన్నుశాఖ కూడా గాంగ్‌స్టర్ రాజకీయ నాయకుడు ముక్తార్ అన్సారికి నోటీసులు జారీచేసింది. ప్రస్తుతం ముక్తార్ బందా జైలులో ఉంటే జైలుకుతీసుకువెళ్లి మరీ నోటీసులు అందచేసారు. 0.207 హెక్టార్ల భూమి 12కోట్లకు ముక్తార్ అన్సారి కొనుగోలుచేసారు. గణేశ్‌దత్ మిశ్రాపేరిట రిజిస్ట్రేషన్‌చేసారు. ఈ మిశ్రా అన్సారి కంపెనీలో ఉద్యోగిగా ఉన్నాడు. ఐటిశాఖ ఇందుకు సంబంధించి నోటీసులు జారీచేస్తూ మిశ్రాతో ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలని కోరింది. 23కిపైగా బినామీ ఆస్తులు ముక్తార్ అన్సారికి చెందిన వాటిని ఐటిశాఖ గుర్తించింది. మౌజా కపూర్పుర్ ప్రాంతంలో ఈ ఆస్థిని రిజిస్టరుచేసినట్లు తేలింది. రికార్డులు స్కానింగ్‌ద్వారా అధికారులు ఈ భూమి వివరాలను గుర్తించారు. మిశ్రాపేరిట అన్సారి సుష్మా, గీతారాయ్‌లనుంచి ఈ భూమిని 3.71 కోట్లకు కొనుగోలుచేసినట్లు ఉంది. అన్సారి భార్య అఫ్సన్ అన్సారిపేరిట ఉన్న నిర్మాణ కంపెనీపైనా ఐటిశాఖ ఫోకస్‌పెట్టింది. అన్సారి మామకు 1500 వాటాలు ఉన్నట్లు తేలింది. జెమ్‌షెడ్‌రాజాకు 3425 షేర్లు, ఆయన కుమారుడు అబ్బాస్ అన్సారికి 19,170 షేర్లు ఉన్నట్లు వెల్లడించింది. కంపెనీ ఇప్పటివరకూ 1.06 కోట్ల రూపాయల రుణాన్ని మిశ్రాపేరిట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణం తీసుకుంది. 90 లక్షల విలువైన స్థిరాస్థిని తనఖాకిందచూపించారు. వీటన్నింటికీ కూడా అన్సారికి పంపించి వివరాలుకోరినట్లు ఐటి అధికారులుత ఎలిపారు. అన్సారి ఆతడి భార్యపైనా కేసులు నమోదఅయిన తర్వాత ఐటిశాఖ కూడా దర్యాప్తును ముమ్మరంచేసింది. మనీలాండరింగ్ చట్టంపరిధిలో 2021లోనే అన్సారి, భార్యలపై కేసులునమోదయ్యాయి. మిశ్రాపేరిట అన్సారి అనేకస్థిరాస్తులను కొనుగోలుచేసారు. సుమారు 290 కోట్ల విలువైన ఆస్తులను యుపి ప్రభుత్వం స్వాధీనంచేసుకుంది. అలాగే 282 కోట్ల విలువైన అన్సారి స్థిరాస్తులను కూడా పోలీసులు ఖాళీచేయించారు.



## తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య



చెన్నై, ఏప్రిల్ 28: తమిళనాడులో దారుణ ఘటన చోటు చేసుకుంది. సినీ ఫక్కీలో బిజెపి నేత దారుణ హత్యకు గురయ్యాడు. రాజకీయ ప్రత్యర్థులు కారుపై నాటు బాంబులతో దాడిచేసి నడిరోడ్డుపైనే హత్య చేశారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కాగా ఈ హత్య ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, బిజెపి నేత పిపిజి శంకర్, శ్రీపెరుంబుదూరు పక్కనున్న వరకపురం పంచాయతీ కౌన్సిల్ అధ్యక్షుడిగా, బిజెపి ఎస్సీ, ఎస్టీ విభాగం రాష్ట్ర కోశాధికారిగా పనిచేస్తున్నారు. అయితే పార్టీ విధులు ముగించుకుని శంకర్ గురువారం రాత్రి చెన్నై నుంచి కారులో బెంగళూరు జాతీయ రహదారి మీదుగా తన ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో శంకర్, పూనమల్లి సమీపంలోని నజరత్‌పేట జంక్షన్ వద్దకు కారు రాగానే ఓ ముఠా కారుపై నాటు బాంబు విసిరింది. దీంతో శంకర్ కారు దిగి పరుగు తీశాడు. దీంతో ప్రత్యర్థి ముఠా శంకరను వెంబడించింది. అనంతరం శంకర్‌ను వారు దారుణంగా హత్యచేశారు. ఇక ఈ హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. శంకర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సిసిటీవీలో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే శంకర్ హత్యకు ఎన్నికల సమయంలో జరిగిన గొడవలే కారణమా? రేరియల్‌ఎస్టేట్‌కు సంబంధించిన వ్యవహారమే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## బిజెపిలో చేరిన బీహార్ జెడియు మాజీనేత అలోక్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: జెడియు మాజీ నేత అజయ్ అలోక్ శుక్రవారం రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపిలోకి రావడం తన కుటుంబంలోకి చేరినట్లుగానే భావిస్తున్నట్లు అలోక్ చెప్పాడు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో దేశంలో ఇపుడు మోడి మిషన్ అమలవుతోందని, బిజెపి సిద్ధాంతాలను తాను బలంగా నమ్ముతున్నానని అందువల్లనే తాను బిజెపిలోకి వచ్చినట్లు తెలిపారు. బీహార్ అధికార పార్టీ జెడియు అలోక్‌పై బహిష్కరణ వేటువేసింది. పార్టీ మాజీ అద్యక్షుడు ఆర్సీపిసింగ్‌కు అత్యంత సన్నిహితంగా వెళుతున్నాడన్న భావనతో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అలోక్‌పై వేటువేసారు. అలోక్ మంచి విశ్లేషఖులని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని చెపుతూ ఆయన్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శాంతిభద్రతలపై రాజీపడిన నితీష్‌కుమార్ తాను రూపకల్పన చేసిన సొంత పార్టీకి ఆయనే తూట్లు పొడుచుకుంటున్నారని ఆయన అన్నారు. శాంతి భద్రతలు, అవినీతి, మతపరమైన విద్వేషాలపరంగా రాజీపడిపోతున్నారని ఎద్దేవాచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7517, మృతులు 28
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,32,344

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7517 కేసులు నమోదయ్యాయి. మృతి 28 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,32,344కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,47,024మంది కోలుకోగా 53,852మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,468 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,64,380కి చేరగా,80,10,995మంది వరకు కోలుకున్నారు.1,48,511మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,92,022కి చేరింది.అందులో 68,07,602మంది కోలుకున్నారు. 71, 800మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,838కి చేరింది.అందులో 40,43,869 మంది కోలుకున్నారు. 40,345మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,657కి చేరింది. అందులో 35,66,279మంది కోలుకున్నారు. 38,066 మంది మరణించారు.

## ఇంటర్‌లో 90% మార్కులు లేవని ఇల్లు అద్దెకివ్వనన్న ఓనర్

బెంగళూరు, ఏప్రిల్ 28: బెంగళూరులో అద్దె ఇళ్లల్లో ఉండే వారి కష్టాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే! బాధితులు తమ వెతలను నిత్యం నెట్టింట్లో పంచుకుంటూ ఉంటారు. ఇలాంటి ఓ ఘటన ప్రస్తుతం వైరల్‌గా మారింది. తన బంధువుకు ఇంటర్‌లో 90శాతానికిపైగా మార్కులు రాని కారణంగా ఇంటి యజమాని అద్దెకు ఫ్లాట్ ఇవ్వలేదంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టుపై ప్రస్తుతం పెద్ద చర్చనే జరుగుతోంది. ఇందుకు సంబంధించి తన బంధువు, ఇళ్ల బ్రోకర్‌తో జరిపిన వాట్సాప్ సంభాషణ షేర్ చేశాడు. తన కజిన్ ఓ ఫ్లాట్ యజమానిని సంప్రదించినట్లు అతడు పేర్కొన్నాడు. ఆ తర్వాత ఫ్లాట్ యజమాని కోరిక మేరకు లింక్డ్‌ఇన్ ప్రొఫైల్, జాబ్ జాయినింగ్ లెటర్, విద్యార్హతలు, పాన్, ఆధార్ కార్డులతో పాటూ తన గురించి వివరిస్తూ ఓ 300పదాల వ్యాసం కూడా తన బంధువు రాసి పంపించాడని తెలిపాడు. రెండు రోజుల తర్వాత మధ్యవర్తి నుంచి తన కజిన్‌కు మేసేజ్ వచ్చిందని పేర్కొన్నాడు. ఫ్లాట్ యజమాని ఇల్లు అద్దెకు ఇవ్వనన్నాడని మధ్యవర్తి తన బంధువుతో చెప్పినట్లు వెల్లడించాడు. ఇంటర్‌లో 90శాతం మార్కులు రాకపోవడంతోనే ఫ్లాట్ అద్దెకు ఇవ్వనని యజమాని చెప్పినట్లు మధ్యవర్తి పేర్కొనడంతో తన బంధువుకు దిమ్మతిరిగినంత పనైందని వాపోయాడు.



## పవార్, ఉద్ధవ్‌కు షాక్!

### పరిశ్రమల మంత్రి ఉదయ్ సమంత్ సంచలన వ్యాఖ్యలు

ముంబై, ఏప్రిల్ 28: మహారాష్ట్రలో మరోసారి పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ సంచలన కామెంట్స్ చేశారు. ఉద్ధవ్ వర్గం శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)కి చెందిన 33 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బాంబు పేల్చారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు పొలిటికల్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే, మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే గ్రూప్‌లో ఉన్న 13 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు షిండే గ్రూప్‌తో టచ్‌లో ఉన్నారని మంత్రి ఉదయ్ సమంత్ పేర్కొన్నారు. అలాగే మహాబలేశ్వర్‌లోని సిఎం షిండేతో మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే రహస్యంగా సమావేశమయ్యారని అన్నారు. కాగా ఉదయ్ సమంత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. సిఎంకు మద్దతు తెలిపేందుకు రెడీగా ఉన్నారని స్పష్టం చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గం అప్రమత్తమైనట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, ఖర్ఘర్ ఘటన తర్వాత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను ఆ పదవి నుంచి తప్పిస్తారనే చర్చలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. కాగా షిండే వ్యవహార శైలి వల్ల బిజెపి మంత్రులు, నాయకుల్లో ఆగ్రహం పెరుగుతోందని, సిఎం పలు ఫైళ్లను క్లియర్ చేయడం లేదని తెలిసింది. బిజెపి రాష్ట్ర నేతలు హైకమాండ్‌కు సమాచారం అందించినప్పటికీ, కర్ణాటక ఎన్నికల వరకు వేచి ఉండాలని రాష్ట్ర నాయకత్వానికి చెప్పినట్లు వర్గాలు తెలిపాయి.

ఇదే సమయంలో ఎన్సీపి నేత అజిత్ పవార్, బిజెపి నేతలతో టచ్‌లోకి వచ్చినట్లు కూడా తెలుస్తోంది. దీంతో అజిత్ పవార్ మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి అని ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ స్పందించి తన చివరి శ్వాస వరకు ఎన్సీపిలోనే ఉంటానని స్పష్టం చేశారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో బాంబు కలకలం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబు ఉందంటూ ఓ యువకుడు పోలీసులకు తప్పుడు సమాచారం ఇవ్వడం కలకలం రేపింది. మొదట బాంబు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. చివరికి అదంతా బూటకని తేలడంతో వారు కంగుతిన్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఇందిరా గాంధీ విమానాశ్రయంలో బాంబు పెట్టారు..వెంటనే అప్రమత్తం కావాలి అని ఓ యువకుడు పోలీసులకు కాల్ చేసి చెప్పాడు. దీంతో తక్షణమే ప్రత్యేక బృందాలు ఎయిర్‌పోర్టుకు చేరుకొన్నాయి. బాంబు కోసం గాలింపు చేపట్టాయి. అయినా బాంబు జాడ లభించలేదు. దీంతో అధికారులు సదరు యువకుడికి తిరిగి ఫోన్ చేశారు. కానీ అప్పటికే ఆ యువకుడు ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో ఇదంతా బూటకమని తేలింది. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు అతని ఫోన్ లొకేషన్ తెలుసుకొన్నారు. అతను ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాపూర్ చెందిన 20ఏళ్ల జాకీర్‌గా పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# జార్ఖండ్ రాజ్‌భవన్‌లో మన్‌కీబాత్ వీక్షణకు ఏర్పాట్లు

## వంద మంది విభిన్న రంగాల అతిథులకు ఆహ్వానం

రాంచి, ఏప్రిల్ 28: ప్రధాని నరేంద్రమోడీ నెలవారీ నిర్వహిస్తున్న మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమానికి 100 మంది అతిథులతో వీక్షించే ఏర్పాట్లుచేసినట్లు జార్ఖండ్ రాజభవన్ వర్గాలు తెలిపాయి. ప్రధానిమోడీ ఆరోజు ఇచ్చే మన్‌కీ బాత్ ప్రసంగం వీక్షించేందుకు వందమంది ప్రత్యేక అతిథులను కూడా ఆహ్వానించారు. వీరిలో పద్మా అవార్డీలు, క్రీడాకారులు, ఉపకులపతులు, పౌర సమాజానికి చెందిన పలువురిని ఆహ్వానించినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. మోడీ కీలక ప్రసంగం వినేందుకు వీలుగా రాజ్‌భవన్ దర్బార్ హాలులో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. 2014 అక్టోబరు మూడవ తేదీ మొట్టమొదటి మన్‌కీబాత్ ప్రసారం అయిన సంగతి తెలిసిందే. వందవ ఎపిసోడ్‌ను వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని ప్రముఖులందరి సమక్షంలో వందవ ఎపిసోడ్ వీక్షించనున్నట్లు గవర్నర్ సిపిరాధా కృష్ణన్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని ప్రసంగం ముగిసిన తర్వాత అహూతులందరికీ విందును కూడా ఏర్పాటు చేసారు. పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 81 నియోజక వర్గాల్లో ప్రతి చోటా కనీసం 100 మంది వ్యక్తులతో వంద కేంద్రాల్లో మన్‌కీబాత్ వీక్షించే కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. పార్టీ నాయకులు కూడా ప్రధాని ప్రసంగం వినాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రతి పోలింగ్ బూత్‌నుంచి బిజెపి నేతలు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, మన్‌కీబాత్ యాప్‌పై తాముచేసిన కార్యక్రమాల వివరాలను అప్‌లోడ్ చేయాలని కోరారు. గత ఏడాది నవంబరు 27వ తేదీ ప్రసారం అయిన మన్‌కీబాత్‌లో జార్ఖండ్‌కు చెందిన లైబ్రరీమాన్‌గా పిలుచుకునే సంజయ్ కచ్చప్‌ను ప్రస్తావించారు. మారుమూల ప్రాంతాల వారికిసైతం విద్యాబోధన మద్దతు అందించారని, జార్ఖండ్‌లోని కోల్హన్ డివిజన్‌లోని 18 ప్రాంతాల్లో 18 లైబ్రరీలు సొంతంగా ఏర్పాటుచేసారని ప్రధాని ప్రస్తావించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి రామేశ్వర్ ఒరాన్ కచ్చప్‌ను సత్కరించి లైబ్రరీమాన్‌గా టైటిల్ అందించారు.

## రూ.360 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్వాధీనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తాజాగా 360 కోట్లరూపాయల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఒకగ్రూపు కంపెనీల నుంచి స్వాధీనంచేసుకున్నారు. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న చెట్టినాడ్‌గ్రూప్‌పై నిర్వహించిన దాడుల అనంతరం ఈమొత్తాలను గుర్తించ స్వాధీనం చేసుకున్నట్లు తేలింది. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న టాన్‌జెడ్‌కోపైనా ఇడి అధికారులు దాడులునిర్వహించారు. ఈనెల 24వ తేదీ పది ప్రాంతాల్లో సోదాలు దాడులు నిర్వహించారు. తమిళనాడు విద్యుత్‌పంపిణీసంస్థ ఆద్వర్యంలోజరిగిన మోసం కుంభకోణానికి సంబంధించి ఈ సోదాలునిర్వహించారు. విశాఖపట్టణం పోర్టునుంచి బొగ్గురవాణాకు సంబంధించి అధికమొత్తాలు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వందలకోట్ల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులు అందాయి. ఇడి కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. తమిళనాడు డైరెక్టరేట్ విజిలెన్స్ అవినీతినిరోధక శాఖపరిధిలో ఈ సోదాలునిర్వహించారు. చెట్టినాడ్ గ్రూపునకు అనుబంధంగా ఉన్న సౌత్ ఇండియా కార్పొరేషన్ కార్యాలయాల్లోను, టాన్‌జెడ్‌కో మాజీ డైరెక్టర్, టాన్‌జెడ్కో ఇతర అధికారులు, మరికొందరు కీలక అధికారులపైనా దాడులునిర్వహించారు. మద్రాస్‌లోని వెస్టన్ ఏజెన్సీస్ కార్యాలయంలోకూడా ఈ సోదాలు నిర్వహించారు. 360 కోట్ల విలువైన డిపాజిట్లను సౌత్ ఇండియా కార్పొరేషన్‌నుంచి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వరంగ సంస్థఅయిన టాన్‌జెడ్కోలోని కొందరు అధికారులు కుమ్మక్కు కావడం వల్లన 2001: 2019మధ్యకాలంలో టాన్‌జెడ్కోకు విపరీత నష్టాలు సంభవించాయని ఇడి అధికారులు తేల్చారు.

ప్రాథమికంగా ఆరునెలలపాటు బిడ్‌ను కేటాయించారని, తర్వాత 19 ఏళ్ల పాటు పొడిగించారని, సంబంధిత పార్టీలు ఇన్‌జెక్షన్ ఉత్తర్వులు తెచ్చుకోవడంతో టెండరును పొడిగిస్తూ వెళ్లారని తేలింది. 100 ఏళ్లనాటి చెట్టినాడ్‌గ్రూప్ విభిన్నరంగాల్లో విస్తరించింది. సిమెంట్ ఉత్పత్తి, లాజిస్టిక్స్, నిర్మాణరంగాల్లో బలీయంగా ఉంది. ఆదాయపు పన్నుశాఖ కూడా కంపెనీగ్రూప్ కార్యాలయాల్లో సోదాలునిర్వహించి 700 కోట్ల రూపాయలమేర పన్ను ఎగవేతకు పాల్పడినట్లు గుర్తించింది. సిబిడిటి విభాగంకూడా ఇందుకు సంబంధించి జరిపిన ఐటి సోదాల్లో 23 కోట్లరూపాయలు స్వాధీనంచేసుకుంది.



## సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు

ముంబై, ఏప్రిల్ 28: 2013 జూన్‌లో సంచలనం సృష్టించిన బాలీవుడ్ నటి జియా ఖాన్ మృతి కేసులో ముంబై సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. నటుడు సూరజ్ పంచోలీ దోషిగా నిరూపించే సాక్ష్యాలు లభ్యం కాకపోవడంతో కోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించింది. అంతకుముందు సూరజ్ తన ఇంటి నుంచి కోర్టుకు బయలుదేరుతున్న సమయంలో మీడియాతో మాట్లాడలేదు. చాలా ముభావంగా కనిపించారు. తల్లి జరీనా వహాబ్‌తో సూరజ్ కోర్టుకు బయలుదేరి వెళ్లాడు. సూరజ్ పంచోలీ కడిగిన ముత్యంలా బయటపడతారని అతని కుటుంబసభ్యులు చెప్పారు. 2013 జూన్ 3వ తేదీన బాలీవుడ్ నటి జియాఖాన్ ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. అయితే తాను రాసిన లేఖ ఆధారంగా జియా ఖాన్ ఆత్మహత్యకు సూరజ్ పంచోలీ కారణమని పేర్కొంటూ సెక్షన్ 306 కింద అరెస్టు చేయడం జరిగింది. జియో ఖాన్ రాసినట్లుగా చెబుతున్న లేఖను పోలీసులు జూన్ 10వ తేదీన స్వాధీనం చేసుకున్నారు. నటులు ఆదిత్య పంచోలీ జరీనా వహాబ్‌ల కుమారుడైన సూరజ్ పంచోలీ మృతురాలు జియాఖాన్‌తో సంబంధం నెరిపేవాడు. జియా ఖాన్ మృతికి కారణం ప్రియుడు సూరజ్ పంజోలీ అని జియా తల్లి రబియా ఖాన్ ఆరోపించారు. 2013 అక్టోబరులో సిబిఐ విచారణ కోరుతూ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. అంతేకాకుండా తన కూతురిది ఆత్మహత్యకాదని హత్యని ఆమె ఆరోపించారు. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు జులై 2014లో మహారాష్ట్ర పోలీసుల నుంచి కేసు సిబిఐకి బదలీ అయింది. తన కూతురు జియా ఖాన్ సూరజ్‌తో రిలేషన్‌షిప్‌లో ఉండేదని చెప్పింది. 2012 నుంచే సూరజ్ జియా ఖాన్‌లు డేటింగ్‌లో ఉండేవారని చెప్పుకొచ్చింది.

## యోగి ప్రభుత్వాన్ని స్టేటస్ రిపోర్ట్ కోరిన సుప్రీం




న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: గ్యాంగ్‌స్టర్, సమాజ్‌వాదీ పార్టీ లోక్‌సభ మాజీ సభ్యుడు అతిక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రాఫ్ అహ్మద్ దారుణ హత్యోదంతంపై దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజక వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. శుక్రవారం నుంచి విచారణ మొదలుపెట్టింది. దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన ఈ జంట హత్యలపై సమగ్రంగా విచారణ చేపట్టనుంది. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ విశాల్ తివారీ ఈ పిల్‌ను దాఖలుచేసిన విషయం విదితమే. ఇటీవలే అతిక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అతని అంత్యక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన అతిక్ అహ్మద్, అష్రాఫ్ అహ్మద్‌పై ముగ్గురు వ్యక్తులు ప్రయాగ్ రాజ్‌లోని ఓ ఆసుపత్రి వద్ద అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ప్రయాగ్‌రాజ్‌లో చోటు చేసుకున్న ఈ హత్యోదంతం ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతల వైఫల్యాన్ని చాటుతోందంటూ అడ్వొకేట్ విశాల్ తివారీ వ్యాఖ్యానించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర్యంగా పనిచేసే ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పాటు కావాలని కోరారు. విచారణ సందర్భంగా విశాల్ తివారీ తన వాదనలను వినిపించారు. 2017 నుంచి ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్‌లో 183 ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయని, అందులో ఫేక్ ఎన్‌కౌంటర్లే అధికంగా ఉన్నాయని విశాల్ తివారీ తెలిపారు. వాటన్నింటిపైనా సిబిఐ అధికారులు కూడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహత్గీ తన వాదనలను వినిపించారు. వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలను లేవనెత్తింది. వాటన్నింటికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సమాధానాలను ఇవ్వాలని ఆదేశించింది. అతిక్ అహ్మద్-అష్రాఫ్ అహ్మద్‌లను తరలించడానికి వినియోగించిన పోలీసు వాహనాన్ని నేరుగా ఆసుపత్రిలోకి ఎందుకు తీసుకెళ్లలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారించింది. ఆసుపత్రి ఆవరణ బయట వాహనాన్ని నిలిపివేసి అక్కడి నుంచి వారిని ఎందుకు లోనికి నడిపించుకుంటూ తీసుకెళ్లాల్సి వచ్చిందో వివరించాలని యోగి ప్రభుత్వాన్ని ఆదేశించింది ధర్మాసనం. పోలీసులు వారిని అలా తీసుకెళ్లడం వల్లే నిందితులు వారిపై కాల్పులు జరిపినట్లు భావించాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. దీనిపై ఓ సమగ్రమైన స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాలని సూచించింది. అసద్ ఎన్‌కౌంటర్‌పైనా అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గతంలో వికాస్ దూబే ఎన్‌కౌంటర్‌పై ఏర్పాటు చేసిన జస్టిస్ బిఎస్ చౌహాన్ కమిటీ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. దీనికి ముకుల్ రోహత్గీ సమాధానాలను ఇచ్చారు. దీనిపై విచారణను జరిపించడానికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని అన్నారు.

## ప్రపంచదేశాల్లో 68.69 కోట్లకు చేరిన వైరస్ కేసులు
## 68.62 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

జెనీవా, ఏప్రిల్ 28: ప్రపంచదేశాల్లోకరోనా రోజురోజుకూ కొత్త కేసులతో బెంబేలెత్తిస్తోంది. చిన్నదేశాల్లో అయితే మరింతగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.62 లక్షలమందిచనిపోయారు. మరో 39,355 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.87 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లమందికికరోనాసోకి 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.15లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.64 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు. మరో 15,593 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,623 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,717మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 27,125 మందిచనిపోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,58,054 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు ప్రకటించిన హెల్త్‌బులిటెన్ల వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

## వివాదాల కేంద్ర బిందువు రెజ్లింగ్‌సమాఖ్యచీఫ్
### నిస్సత్తువ జీవితంకంటే చనిపోవడమే మేలు
### తొలిసారి వీడియో విడుదల చేసిన బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్

లక్నో, ఏప్రిల్ 28: మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ ఎంపి బ్రిజ్ భూషణ్‌శరణ్‌సింగ్‌పై కేసునమోదుచేయాలన్న డిమాండ్‌తో నిరవధిక ఆందోళనచేసిన రెజ్లర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు ఢిల్లీపోలీసులు చీఫ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టంచేసారు. ఈ మేరకు శుక్రవారం సుప్రీం బెంచ్‌కు అఫిడవిట్ దాఖలు చేసారు. ఆరు సార్లు ఎంపి అయిన 66 ఏళ్ల బ్రిజ్‌భూషణ్‌శరణ్ సింగ్ తరచూ వివాదాల్లోనే కొనసాగారు. ఒక రెజ్లర్‌ను వేదికపైనే కొట్టిన సంగతి తెలిసిందే. తన స్నేహితుడి హత్యను కెమేరాసాక్షిగా వెల్లడించి మరోసారి వివాదాల్లో ఇరుక్కున్న శరణ్‌సింగ్ ఇపుడు తాజాగా రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌గా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సమాఖ్యకు గడచిన 12 ఏళ్లుగా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఏసియా సమాఖ్యకు ఉపాధ్యక్షుడుగా కూడా ఉన్నారు. లోక్‌సభలో కైసర్‌గంజ్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్‌ను అందరూ శక్తిశాలి అని పిలుచుకుంటారు. యువకునిగా ఎక్కువకాలం అయోధ్యలోని అఖాడాల్లోనే గడిపాడు. ఐదుసార్లు బిజెపి ఎంపిగా ఎన్నికయ్యాడు. 2009లో ఎస్‌పి అభ్యర్థిగా కూడా ఎన్నికయ్యాడు. గతంలో గోండా, బలరామ్‌పూర్‌లనుంచి ఎన్నికయితే ఇపుడు కైసర్‌గంజ్ నుంచి ఎన్నికయ్యారు. హిందూత్వ సిద్ధాంతాలను బలంగా నమ్మే శరణ్‌సింగ్ ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పిలతో మంచి సంబంధాలున్న వ్యక్తి. 1989లో అయోధ్యమసీదు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. కర్‌సేవకునిగా చెప్పుకునే బ్రిజ్‌భూషణ్ బాబ్రీ మసీదు ఉద్యమంలోకూడా పాల్గొన్నాడు. ఎల్‌కె అద్వాని, ఎంఎంజోషి, ఉమాభారతి, కల్యాణ్ సింగ్‌లతో పాటు బ్రిజ్‌భూషణ్‌పేరు కుడా ఆనాడు పోలీసులు నమోదు చేసారు. అదేసమయంలో దావూద్ ఇబ్రహిం గ్యాంగ్ సభ్యులకు సహకరించాడన్న ఆరోపణలున్నాయి. అరుణ్‌గావ్లి అనుచరుడి కాల్చివేతలో నిందితుడిగా కూడా ఉన్నాడు. సుభాష్ ఠాకూర్, జయేంద్ర ఠాకూర్, పరేశ్‌దేశాయ్‌లు అరుణ్‌గావ్లి హత్యకేసులో నిందితుడు. టాడా చట్టం కింద కూడా డికంపెనీతో లింకులున్నాయని కేసులునమోదయ్యాయి. ప్రస్తుతం ఆయనపై హత్యాయత్నం, దాడులు, దోపిడీ కేసులున్నాయి. సుమారు 50కిపైగా విద్యాసంస్థలు నడుపుతున్నాడు. ఫార్మసీ, లా, వ్యవసాయం ఇతర కోర్సులు ఆయన సంస్థల్లో అభ్యసిస్తున్న విద్యార్థులు లక్షమందికిపైగా ఉన్నారు. ప్రతి ఏటా పలువురు విద్యార్థులకు ఫీజులు రాయితీ కూడా ఇస్తుంటాడని తేలింది. ఆతని కుమారుడు ప్రతీక్‌భూషణ్ గోండానుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెజ్లింగ్ సమాఖ్యలో పెద్దకుమారుడు కరణ్‌సింగ్ పాలకవర్గసభ్యుడు



# అట్టహాసంగా టిడ్కో గృహాల ప్రారంభోత్సవం


పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**కావలి(నెల్లూరు), ఏప్రిల్ 28 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడులో శుక్రవారం టిడ్కో జగనన్న నగర్ గృహాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ శాఖ మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సియం జగన్ భారీ ఫ్లెక్స్‌కు మహిళలు పాలాభిషేకం చేశారు. టిడ్కో గృహాల్లోకి లబ్దిదారుల ప్రవేశం చేయించారు. కొంతమంది లబ్దిదారులు నూతన గృహాలలో పాలు పొంగించి పూజలు నిర్వహించారు. దివంగత మాజీ సియం రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి సురేష్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్‌లతో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి గృహ సముదాయాన్ని, అభివృద్ధి పనులను చూపించారు. అనంతరం జరిగిన సభలో జ్యోతిప్రజ్వలన గావించారు.

ఈ కార్యక్రమాలలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, కావలి వైసిపి నేతలు ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, వేముల చెన్నకేశవనాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్,గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, పానుగోటి అనూరాధ, దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, షాహుల్ హమీద్, కుందుర్తి సోదరులు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, జంపాని రాఘ వులు, బిల్డర్ కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వడ్లమూడి వెంక టేశ్వర్లు, కనపర్తి రాజశేఖర్, పందిటి కామరాజు, తిరివీధి ప్రసాద్, రావులకొల్లు బాలకృష్ణ, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి భారతి రాజ్యాంగం వచ్చినట్లుంది: ప్రత్తిపాటి ధ్వజం

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), ఏప్రిల్28,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిన్నటివరకు రాజారెడ్డి రాజ్యాంగం నడిస్తే ఇప్పుడు భారతి రాజ్యాంగం నడుస్తున్నట్లు కనపడుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినాష్‌రెడ్డి అరెస్ట్ విషయంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తే రకరకాల అనుమానాలు కలుగుతున్నాయని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, చట్టాలు అమలు కావటంలేదనే అభిప్రాయం బలంగా వినిపిస్తుందన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసును సిబిఐ ఒక కొలిక్కి తీసుకురావటానికి ప్రయత్నం చేస్తుంటే, దానికి అధికారపార్టీ అనేక ఆటంకాలు సృష్టిస్తుందని ప్రత్తిపాటి అన్నారు. ఒకప్పుడు బీహార్‌లో ఇలాంటి అరాచకాలు జరిగేవని ఇప్పుడు మన రాష్ట్రంలో కూడా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రజలకు వ్యవస్థలమీద నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. డబ్బులు, అధికారం ఉంటే ఈ రాష్ట్రంలో ఏదైనా సాధించవచ్చనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. రెండు చేతులతో ఓట్లు వేసి గెలిపించిన ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అనేక ఇబ్బందులు పెడుతున్నారని ప్రత్తిపాటి వివరించారు. అధికారంలోకి వస్తే ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తానని మేనిఫెస్టోలో పెట్టి తీరా అదికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా వారిని అనేక ఇబ్బందులు పెడుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. హామీలు అమలుచేయాలనే డిమాండ్ చేస్తున్న ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటువేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇదే ఉపాధ్యాయులను బార్‌షాపుల దగ్గర, మరుగుదొడ్ల దగ్గర డ్యూటీలు వేసి అవమానించారన్నారు. ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికలలో కూడా వారిని బెదిరించి ఓట్లు వేయించుకొని చావుతప్పి కన్నులొట్టపోయినట్లు గెలిచారన్నారు. ప్రతిపక్ష నేతల ఆస్తులపై దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేశారని ప్రత్తిపాటి విమర్శించారు. ఇప్పుడు ఉపాధ్యాయులను కూడ అలాగే ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తుందని ఈ సందర్భంగా వివరించారు. ఉద్యోగస్తులపై వేదింపులకు పాల్పడటం అనేది వారి పతనానికి నాంది అన్నారు. ప్రజలు ఎలాగు మీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారు. వాళ్లల్లో తీవ్రమైన అసంతృప్తి ఇప్పుడు ఉద్యోగస్తులలో కూడా వచ్చిందని, వారు తిరిగుబాటు చేస్తే మీరు ఎక్కడ ఉంటారో ఆలోచించుకోవాలన్నారు.



చంద్రబాబు సభలకు జనం లేరని మాట్లాడుతున్న చిలకలూరిపేట, సత్తెనపల్లి మంత్రులకు చూపు సరిగాలేదేమో కళ్లు చూపించుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. చంద్రబాబు సభలకు జనం తండోపతండాలుగా రావటంతో 4 నుంచి5గంటల వరకు సభ ప్రారంభం ఆలస్యమైనా ఆయనకోసం వేచిచూసి ప్రజలు సభలను విజయవంతం చేస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. బహిరంగసభలో చంద్రబాబునాయుడు చెప్పే ప్రతి మాట పూర్తిగా విని ప్రజలు వాటినుంచి విశేషమైన స్పందన చూపిస్తున్నారన్నారు. జగన్ పరిపాలన ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నామని మీరనుకుంటే ఇంటింటికి స్టిక్కర్లు అంటించాల్సిన అవసరం ఏముందన్నారు. మీరిచ్చిన పథకాలు రద్దవుతాయనే భయంతో ఆ స్టిక్కర్లు అంటిస్తున్నా ఉరుకొని మీరు అటు వెళ్లగానే ఆ స్టిక్కర్లను ప్రజలు తీసివేస్తున్నారంటే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో ఆర్ధమవుతుందని ప్రత్తిపాటి తెలిపారు.

## పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ జయంతి ఉత్సవాలు
## ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ

**సచివాలయం. ఏప్రిల్ 28. ప్రభాతవార్త.** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి వారు పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ గారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ నృత్య దినోత్సవ కార్యక్రమాన్ని ఏప్రిల్ 29. 2023 సాయంత్రం 5 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి నేతృత్వంలో ఘనంగా నిర్వహించబోతున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి రజత్ భార్గవ తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పర్యవేక్షణలో శ్రీమతి వంగపండు ఉష, ఛైర్‌పర్సన్, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి మరియు ఎల్. జోగి నాయుడు, క్రియేటివ్ హెడ్, ఏపీ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి నేతృత్వంలో నిర్వహించడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, జనవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీ ప్లానింగ్ బోర్డు మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, ఇతర మంత్రులు, శాసనసభ్యులు అధికారులు, అతిధులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఆంధ్రనాట్య కళాకారులు మరియు కేంద్ర సంగీత నాటక అకాడెమీ పురస్కార గ్రహీత కళాకృష్ణ గారిచే ప్రత్యేక నృత్య ప్రదర్శనతో పాటు ప్రఖ్యాత నృత్యకళాకారులు పద్మభూషణ్ వెంపటి చిన్న సత్యం కుటుంబ సభ్యులు, వెంపటి శ్రీమోయి, వెంపటి లక్ష్మి కామేశ్వరి మరియు సంప్రదాయ శిక్షణాలయం వ్యవస్థాపకురాలు మరియు ప్రముఖ నర్తకి స్వాతీ సోమనాథ్ నృత్యం ఏర్పాటు చేయబడిందన్నారు. అలాగే వందలాది శాస్త్రీయ నృత్య కళాకారులు వారి గురువులతో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కావున ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి రజత్ భార్గవ కోరారు.

# వేదవిద్యార్థులే సమాజానికి దశ దిశ నిర్దేశం

## వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం
## ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్




**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** వేదవిద్యలో ఉత్తీర్ణులైన విద్యార్థులు సమాజానికి దశ దిశ నిర్దేశం చేయాలని రాష్ట్రగవర్నర్,ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. వేలాదిసంవత్సరాల క్రితమే గణిత,వైజ్ఞానిక, ఆర్థిక, సాంకేతిక,జ్యోతిష్య శాస్త్రాలను మన పూర్వీకులు వేదాల్లోని వైదిక అంశాలను మేళవించి ప్రపంచానికి తెలియజెప్పారన్నారు. వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉందన్నారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో శుక్రవారం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం 7వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ హోదాలో హాజరైన గవర్నర్ జస్టిస్ నజీర్ వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వీటిలోని అంశాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఉద్ఘాటించారు. భారతీయులకు పూర్వీకుల నుండి వారసత్వంగా వేదాలు అందాయని, ప్రపంచవ్యాప్తంగా వీటిని వ్యాప్తిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వేదపరిరక్షణ ప్రచారానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతగానో కృషి చేస్తోందని అభినందించారు. భాస్కరుని గణితశాస్త్రం, ధన్వంతరి వైద్యశాస్త్రం, విరాట సంహిత, భరద్వాజ విమానశాస్త్రం, కౌటిల్యుని అర్థశాస్త్రాలు వీటికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అంతటి గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలను వేదవిద్య అందించిందని తెలిపారు. ప్రాచీన తాళపత్ర గ్రంథాలను డిజిటైజ్ చేయడం ద్వారా మన విజ్ఞాన సంపదను భావి తరాలకు అందించడానికి టిటిడి విశేష కృషి చేస్తోందన్నారు. దాదాపు మూడువేల తాళపత్రాలను డిజిటైజ్ చేయడం గొప్పవిషయమన్నారు. ప్రపంచానికి భారతదేశం విజ్ఞాన సూచికగా నిలవడానికి మన సనాతమైన వేద విద్యేకారణమన్నారు. భాషజ్ఞానాన్ని ఒక తరంనుండి మరొక తరానికి అందించే అపారమైన సాధనఅన్నారు. సంస్కృతం భారతీయ భాషలన్నింటికీ తల్లిలాంటిదన్నారు. ప్రపంచంలోని ఇతర భాషలపైకూడా సంస్కృత భాషా ప్రభావం ఉన్నట్లు గుర్తించారన్నారు. మనదేశంలో ఇప్పటికీ కొన్ని గ్రామాలు సంస్కృతంలోనే మాట్లాడుతూ విద్యాబోధన జరుగుతోందన్నారు.

-పురస్కారాల ప్రదానం: ఎస్వీవేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో భాగంగా వేదవిద్యకు విశేష కృషి చేసిన హైదరాబాద్‌కు చెందిన వేదపండితుడు బ్రహ్మశ్రీ వి.సుబ్రమణ్యం శాస్త్రి సలక్షణ ఘనాపాటి ,చెన్నైకి చెందిన బ్రహ్మశ్రీ ఆర్. మణిద్రావిడ శాస్త్రికి మహామహోపాధ్యాయ పురస్కారాలను గవర్నర్, ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అన్నవరంకు చెందిన బ్రహ్మశ్రీ కె, రామస్వామయాజి శాస్త్రి, మైసూరుకు చెందిన బ్రహ్మశ్రీ వంశీకృష్ణఘనాపాటికి వాచస్పతి పురస్కారాలను అందజేశారు. 390మందికి బ్యాచలర్స్‌డిగ్రీ, 125మందికి మాస్టర్‌డిగ్రీలు, 8మందికి ఎంపిల్‌లు, 16మందికి పిహెచ్‌డి పట్టాలు ప్రదానం చేశారు. జాతీయస్థాయిలో క్రీడలు, సాంస్కృతిక అంశాలు పరిశోధకా పత్రాలు పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ నజీర్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి జెఇఒ సదాభార్గవి, డిఇఒ భాస్కర్‌రెడ్డి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసిబి అధికారుల దృష్టి

## వరుసగా మూడు సార్లు దాడులు
## సబ్ రిజిస్ట్రార్‌ను విచారించిన ఏసిబి అధికారులు


బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**బద్వేలు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందా? కాకపోతే జిల్లాలోనే ఏ కార్యాలయంపై దాడి చేయని ఏసీబి అధికారులు బద్వేలునే టార్గెట్ చేస్తున్నారంటే ఇక్కడ ఏం జరుగుతోంది? అవినీతిలో జిల్లాలోనే మొదటి స్థానమా? ఏసీబి అధికారులు గత కొద్ది రోజులుగా బద్వేలు కార్యాలయంపై ప్రత్యేక దృష్టి పెట్టి అవినీతి జరుగుతున్న తీరును క్షుణ్ణంగా నిఘా పెట్టి ఒక్కసారిగా దాడి చేశారంటే ఇక్కడ జరుగుతున్న వ్యవహారం పూర్తిగా అవినీతి అని స్పష్టంగా బట్టబయలైంది. బద్వేలులో భూములు, స్థలాల క్రయ విక్రయాలు ఎక్కువగా జరగడమేగాక 8 మండలాలకు బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా ఉండడంతో అవినీతిలో నిలువు దోపిడీ జరుగుతున్నట్లు సమాచారం. గతంలో కూడా వరుసగా మూడు సార్లు ఏసీబి అధికారులు దాడులు చేశారు. అప్పుడు కూడా కఠినమైన చర్యలు తీసుకున్నారు. ఏసీబి అధికారుల నిఘాలో ఎక్కువగా బయటపడేది ఎక్కువగా మామూళ్ల వసూళ్ల చేస్తున్నట్లు కనపడుతుంది. బద్వేలులో 20 శాతం రిజిస్ట్రేషన్ భూములు ఉండగా పోరుమామిళ్ళ ప్రాంతంలో ఎక్కువగా రిజిష్టర్ భూములు క్రయ విక్రయాలు జరుగుతుంటాయి. ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు కూడా పోరుమామిళ్ళ ప్రాంతం నుండి మరియు బద్వేలు ప్రాంతం నుండి కూడా ఎక్కువగా జరుగుతుంటాయి. నిత్యం కొనుగోలు, అమ్మకాలు జరుగుతుండడం వలనే రోజూ ప్రజలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిటలాడుతుంది. ముఖ్యంగా సమయపాలన కూడా పాటించకుండా అధికారులు పనులు చేస్తూ వచ్చిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కార్యాలయంలో ఎక్కువగా అవినీతి జరుగుతుందని వరుస ఏసీబి దాడులతోనే బట్టబయలవుతుంది. రాష్ట్రంలో ఏసీబి దాడులు కార్యాలయాలపై ఒక్కసారి చేపడితే జిల్లాలో బద్వేలు ఎస్ఆర్వో కార్యాలయాన్నే టార్గెట్ చేశారంటే అర్థమవుతుంది. ఇదిలా ఉంటే ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయంలో రాజ్యమేలుతున్నారని పలువురిలో చర్చనీయాంశంగా మారింది. వారు చెప్పిందే వేదం, ఆడిందే ఆట, పాడిందే పాటగా మారిందనే ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యంగా ఈసీలు, ఏవైనా ముఖ్యమైన పత్రాలు కావాలంటే వారు ఎంత అడిగితే అంత ఇవ్వాల్సిందే. దీంతో సబ్ రిజిస్ట్రార్‌కు, ప్రైవేట్ వ్యక్తుల మధ్య లావాదేవీలు ఎక్కువ జరుగుతుంటాయి. ఉదయం 6 నుండే కార్యాలయంలో ఆ ప్రైవేట్ వ్యక్తులు పనులు చేయడమే గాక రికార్డులు కూడా వారి ఆధీనంలో పెట్టుకొని పనులు చేస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయంలో పని చేయకూడదనే నిబంధన ఉన్నప్పటికీ నలుగురు వ్యక్తులను నియమించడం, ముగ్గురు వ్యక్తులు ఏసీబి అధికారులకు దొరకడం, వీరందరికీ జీత భత్యాలు ఎవరిస్తున్నారనే విషయంతోనే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. రిజిస్ట్రేషన్ చేయాలంటే ముడుపులు ముట్టచెప్పనిదే కాగితంపైన పెన్ను పెట్టరు ఆ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది. క్రింది స్థాయి నుండి సబ్ రిజిస్ట్రార్ వరకూ ప్రతి ఒక్కరికీ మామూళ్ళ ముట్టచెప్పనిదే పనులు జరగవనే విమర్శలున్నాయి. ఎవరైనా అడ్డం తిరిగితే వారి పనులు ఆలస్యంగా నిర్వహిస్తారు. మనకెందుకులే అని అడిగినకాడికి మామూళ్లు ఇచ్చి పనులు చేయించుకొని వెళ్తుంటారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాత్రి 7, 8 గంటలైనా కూడా ప్రజలతో కిటకిటలాడడమేగాక లావాదేవీలు కూడా అప్పుడే నిర్వహిస్తారు. బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందని దీనిని బట్టి అర్థమవ్వడమేగాక ఏ సబ్ రిజిస్ట్రార్ వచ్చినా మామూళ్ల ముట్టచెప్పనిదే పనిచేయరనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు అధిక మొత్తంలో నగదు వసూలు చేస్తుంటారు. గతంలో ఇలాంటి సంఘటన జరిగి ఆర్డీవో కూడా సిబ్బందిని, అధికారులను హెచ్చరించారు. అయినా వారి పంథాలో మార్పు ఉండదు. వారు అనుకున్నది మాత్రం చేస్తూ పోతుంటారు. ఇలా బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరుపై ఏసీబి అధికారులు ఎప్పటికీ దాడులు చేస్తూనే ఉంటారని దీనిని బట్టి అర్థమవుతుంది. దీనికి తోడు ఫిర్యాదులు కూడా ఎక్కువగా వెళ్ళడం వల్లే ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.

## దేశాన్ని ఒక్కటిగా ఉంచేది హిందూసాంప్రదాయమే
### -జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో వివిధ సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్నా భారతదేశాన్ని ఒక్కటిగా ఉంచేది హిందూ సాంప్రదాయమేనని జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్ తెలిపారు. దేశప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవదేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ రాధాకృష్ణన్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలోనికి చేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేశంలోనే ఆదర్శ సిఎంగా జగన్
### -ఎంపి మార్గాని భరత్

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నవరత్నాలలో ఇతర రాష్ట్రాలకంటే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచారని ఎంపి మార్గాని భరత్ అన్నారు. సంక్షేమం పేరుతో గుర్తుకు వచ్చే ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. తిరుమలలో ఆరునెలలకాలంలోనే శుభ్రత, పచ్చదనం చాలా మెరుగుపడిందని అన్నారు. దళారీ వ్యవస్థను అరికట్టడానికి టిటిడి ఇఒ ధర్మారెడ్డి చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయన్నారు. శుక్రవారం ఉదయం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి భరత్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# రైతుల అభ్యున్నతికి సిఎం శ్రీకారం

## రైతుల సంతోషాన్ని ఓర్వలేని ప్రతిపక్షాలు - ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** రాష్ట్రంలోని రైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రతిరైతు సుఖసంతోషాలతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట ఉద్యానకళాశాల ఆవరణంలో పలు భవనాలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో సెనెట్ హాలు నందు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి పంటలకు రైల్వేకోడూరు ప్రసిద్ధి చెందిందని, అదేవిధంగా పాడిపంటలకు వచ్చే చీడపీడలను అణచివేయడంలో ఈ కళాశాల నందు శాస్త్రవేత్తలు అద్భుతంగా పని చేస్తున్నారని ఆయన ఉద్యాన కళాశాల సిబ్బందికి కితాబును ఇచ్చారు. అదేకోవలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ వాతావరణాన్ని చూసి ఇక్కడ ఉద్యాన కళాశాల యూనివర్సిటీని ఏర్పాటు చేయడం ఆయన రైతుబిడ్డ అనడానికి ఒక ఉదాహరణ అని అన్నారు. ముఖ్యంగా అరటి, బొప్పాయ, మామిడి పంటలకు ఈ ప్రాంతం ఎంతో అనువైన ప్రాంతమని ఈ ప్రాంతంలోని రైతులు చక్కటి పంటలతో సమృద్ధిగా పాడి పంటలను ప్రేరేపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మనుషులోని మాటగా తాను వ్యవసాయ మంత్రి అయినా తన మిత్రుడు కొరముట్ల శ్రీనివాసులు రాబోయే రోజుల్లో వ్యవసాయశాఖ మంత్రిగా ఉండాలని ఈ విషయాన్ని అందరితో పంచుకోవాలని మంత్రి అనడంతో పాల్గొన్న విద్యార్థులు, ఉద్యానకళాశాల అధ్యాపకబృందం చప్పట్లతో మారుమ్రోగించారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుభరోసా కేంద్రాలు, రైతులకు ఉపయోగపడే ప్రతి గ్రామ సచివాలయంలో ఉద్యానశాఖ, అగ్రికల్చర్ తదితర శాఖలను ఏర్పాటు చేసి రైతులు వేరే ప్రాంతానికి వెళ్లకుండా వారి గ్రామాల్లో ఉండే సచివాలయంలోని సిబ్బందిని ఏర్పాటు చేసి రైతుబిడ్డగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడపడుతున్నారని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. అదేకోవలో ఈ ప్రాంతంలో ఉన్న ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తలు అందరూ చక్కటి విద్య ద్వారా విద్యార్థులకు చక్కటి బోధనను అందజేసి రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా ఈ కళాశాలలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, వైస్‌ఛాన్సలర్ జానకిరామ్, డాక్టర్ కె.గోపాల్, సిహెచ్ రూట్, స్వరాజ్యలక్ష్మి, సదరున్నీసా, శ్యామ్‌సుందర్‌రెడ్డి, యువరాజు, బాలక్రిష్ణ, శివరామక్రిష్ణ, కోడూరు అగ్రికల్చర్ ఎడి కవిత, ఎఒ సుధాకర్, వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అధికారులు నియంతలుగా వ్యవహరిస్తున్నారు


## - ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించవద్దు - తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫైర్

**యల్లనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** మండలంలోని దంతలపల్లి గ్రామంలో ఉపాధి పనుల విషయంలో ఇరువర్గాల వారు ఘర్షణ పడ్డారు. దీంతో ఒక వర్గానికి చెందిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయగా మరొక వర్గంపై బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేయడంపై శుక్రవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యల్లనూరు పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యల్లనూరు మండలంలో వైఎస్ఆర్ పార్టీ రావడానికి కార్యకర్తలు సాయశక్తులా పనిచేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత యల్లనూరు మండలంలో కొంత మంది నాయకులు వైఎస్ఆర్ పార్టీ స్థాపించినప్పటి నుండి పనిచేసిన వారిని పట్టించుకోవడంలేదన్నారు. మండలంలోని దంతపల్లి నుండే గతంలో ఫ్యాక్షన్ మొదలైందన్నారు. యల్లనూరు మండలంలో దాదాపు 30 గ్రామాలు వుండగా వాటిలో 18 గ్రామాల్లో ఫ్యాక్షన్ వుండేదన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వారన్నారు. కక్షలు, కార్పణ్యాల కోసం తమ జీవితాలను బలి చేసుకోవద్దని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరారు. దళిత మహిళ ఎంపిపి అయినా మండల అధికారులు సరైన గౌరవం ఇవ్వడంలేదన్నారు.

# చంద్రబాబు పగటి కలలు కనడం మానాలి

## - రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ విజయం ఖాయం
## - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో: తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు పగటికలలు కంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సిపి పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని, కేవలం కేడర్‌ను కాపాడుకోవడం కోసమే చంద్రబాబు తంటాలు పడుతున్నారని తెలిపారు. నగరంలోని 40వ డివిజన్‌లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు ఏడాది కాలంగా గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రజల గడప వద్దకు వెళ్తున్నామని, జగన్ నాయకత్వం పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు తోడు సచివాలయ వ్యవస్థ పనితీరు బాగుందని ప్రజలు చెబుతున్నారన్నారు. జనం సంతోషంగా ఉంటే చంద్రబాబు మాత్రం బాధపడుతున్నారని అన్నారు. అధికారం రాదన్న ఫ్రస్టేషన్‌లో సీఎం జగన్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏకంగా రూ.2 లక్షల కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. చంద్రబాబుకు ప్రజా సంక్షేమం పట్ల విజన్ లేదని, కేవలం అధికారంలోకి రావడం మాత్రమే ఆయన విజన్ అన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు చంద్రబాబు ఎప్పుడూ వ్యతిరేకమేనని అన్నారు. గతంలో వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ఇస్తామంటే అవహేళన చేశారని గుర్తు చేశారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా అన్ని వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తిగా వైఎస్ జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ప్రజల్లో వైసీపీకి ఆదరణ పెరిగిందని, మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, కార్పోరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, వైసీపీ నాయకులు ఖాదర్, షరీఫ్, సందీప్, ఇసాక్, నల్లప్ప, గజ్జల లక్ష్మణ్, గౌతమి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## టిటిడికి స్మార్టుమీటర్లు విరాళం



**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో టిటిడి అవసరాలకు ఉపయోగించడం కోసం ఐబాట్ ఎనర్జీ ఇండియా సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ టిటిడికి స్మార్టుమీటర్లు విరాళంగా అందించింది. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలకు 2,500 స్మార్టుమీటర్లను సంస్థ సిఇఒ కర్నూలుకు చెందిన శ్రీధర్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ స్మార్టు మీటర్లు విలువ సుమారు 2కోట్లు రూపాయలు ఉంటుం దన్నారు.

## కొత్త ఉత్పాదనలతో డిఫెండర్ శ్రేణి విస్తరణ

**గుంటూరు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** డిఫెండర్ కొనుగోలుదారులకు సంప్రదాయ ఆఫ్ రోడ్ సామర్థ్యం,ఉన్నతమైన సౌకర్యాన్ని అందిస్తాయని,డిఫెండర్ మేనేజింగ్ డైరెక్టర్ మార్క్ కామెరూన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,డిఫెండర్ 139అవుట్ బ్లౌండర్ అనేది డిఫెండర్ కుటుంబానికి ఎంతో అవసరమైన చేకూర్పు అని అన్నారు.

## బయో ఎనాలిటికల్ అంశంపై సెయింట్ ఆన్స్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో వర్క్‌షాప్

**గుంటూరు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో బయోటెక్నాలజీ సబ్జెక్టుకు సంబంధించి బయో ఎనాలిటికల్ అనే అంశంపై శుక్రవారం ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. జెకెసి కళాశాల బయోటెక్నాలజీ విభాగాధిపతి ఎం.గురవయ్య రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి బయోటెక్నాలజీకి సంబంధించిన నూతన ఆవిష్కరణలు,బయో ఎనాలటికల్ అంశాలపై విద్యార్థులకు విశ్లేషణాత్మకంగా వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ రెవ.డాక్టర్ సిస్టర్ కె.ఫాతిమారాణి సెమినార్లో పాల్గొన్నారు.లైఫ్ సైన్సెస్ విభాగ అధ్యాపకులు బి.సైమన్,డి.జోయాశ్రీ,జి.అనిత, కె.విద్యాధర,కె.రంజిత తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నరసరావుపేట,బాపట్ల,తెనాలి,అమరావతి గుంటూరు తదితర ప్రాంతాల్లోని పలు కళాశాల సంబంధించిన లైఫ్‌సైన్సెస్ బిఎస్సి కోర్సులకు సంబంధించిన వందమందికి పైగా విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## విలియం షేక్‌స్పియర్ రచనలు ఉత్కృష్టం

**-సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ నాగమాధురి**

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాత ఆంగ్ల రచయిత కవి విలియం షేక్‌స్పియర్ సాహిత్యం అజరామరమని,విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జె.నాగ మాధురి పేర్కొన్నారు.స్థానిక హిందూ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విలియం షేక్‌స్పియర్ జయంతి పురస్కరించుకొని ఆతిథ్య ప్రసంగం డాక్టర్ నాగ మాధురి గావించారు.కళాశాల కార్యదర్శి,కరస్పాండెంట్ డాక్టర్ చెరువు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ షేక్‌స్పియర్ రచనల ప్రభావం ఆంగ్ల భాష ఔన్నత్యాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు.డాక్టర్ నాగ మాధురిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ప్రిన్సిపాల్ పి.ఎం.ప్రసాద్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కెవిఎస్ దుర్గాప్రసాద్,ఏవో కాళిదాసు,ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ బాలశౌరి,అధ్యాపకులు డాక్టర్ నవీన్‌కుమార్,ఈ.సుదర్శన్,సిహెచ్ అరుణ,వి.బ్యూలారాణి,డాక్టర్ విజయరత్నకుమార్,తదితరులు పాల్గొన్నారు.



## చిన్న మధ్య తరహా పరిశ్రమలకు మరింత చేయూత

**గుంటూరు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** చిన్న,మధ్య తరహా వ్యాపార సంస్థలకు వ్యాపార నిర్వహణ పరిష్కారాలను గత మూడు దశాబ్ధాలుగా అందిస్తున్న ట్యాలీ సొల్యూషన్స్ ఇప్పుడు తమ మూడవ ఎడిషన్ ఎంఎస్‌ఎంఈ హానర్స్‌ను ప్రకటించిందనీ ఆ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడిన వ్యాపార సంస్థలు మరియు వ్యాపారవేత్తలను గుర్తించేందుకు ప్రారంభించిన వార్షిక కార్య క్రమం అని పేర్కొన్నారు.ప్రాథమిక స్థాయిలోనే తమ అత్యుత్తమ విధానాల ద్వారా ఎంఎస్‌ఎంఈలు చూపుతున్న సానుకూల ప్రభావం,వైవిధ్యతను గుర్తించి,వేడుక చేసే కార్యక్రమం హానర్స్ అని పేర్కొన్నారు.

## వినియోగదారులకు విస్తృత సేవలు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** నగరంలోని ఎల్జీ వినియోగదారులకు మరింతగా విస్తృత విధానంలో సేవలందించడానికి స్థానిక ఇన్నర్ రింగ్‌రోడ్లో మట్టుపల్లి షోరూంను బుధవారం ప్రారంభించినట్లు రీజనల్ బిజినెస్ హెడ్ (ఏపి) వెంకటకృష్ణ కరాటం తెలిపారు.షోరూమ్‌ను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రకాల ఎలక్ట్రానిక్ గూడ్స్ అందుబాటులో ఉంటాయన్నారు.కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ విజయవాడ పి.కిషోర్‌బాబు,షోరూమ్ అధినేత మట్టుపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సంపూర్ణ రక్ష

**గుంటూరు విద్య, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** టాటా ఎఐఎ లైఫ్ సంపూర్ణ రక్ష సుప్రీమ్,వైటాలిటి ప్రొటెక్ట్ రైడర్ తమ కుటుంబాల భవిష్యత్తును కాపాడాలనుకునే వారికి వెల్‌నెస్ ప్రయోజనాలతో సమగ్ర రక్షణను మరింత శక్తివంతంగా అందిస్తాయని ఆ సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.ఎఐఎ వైటాలిటి అనేది ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన,సైన్స్ ఆధారిత వెల్‌నెస్ ప్రోగ్రామ్ అని తెలిపారు.ఇది వినియోగదారులకు వారి ఆరోగ్యాన్ని అర్థం చేసుకోవడంలో మెరుగుపరచడంలో సహాయపడుతుందని,వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లో నమోదు చేసుకున్నప్పుడు,వినియోగదారులు తమ ప్రీమియంపై ఐదుశాతం వరకు ముందస్తు తగ్గింపును పొందుతారని వెల్లడించారు.

## 30న అవగాహన..లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**
అవగాహన సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్‌వ్యాధి-కారణాలు-చికిత్స అంశాలపై ఏప్రిల్ 30న ఆరోగ్యసభ నిర్వహించనున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆదివారం ఉదయం 11గంటలకు నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ టి.వి.శివరామకృష్ణ ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## మేడే స్పూర్తితో కార్మిక చట్టాల రద్దును ప్రతిఘటించండి

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మేడే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చికాగో అమరుల స్పూర్తితో సంఘటిత కార్మికోద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిస్తూ ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో లాడ్జిసెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద మేడే కరపత్రాల ఆవిష్కరణ జరిగింది.సమాఖ్య నగర కార్యదర్శి పోతురాజు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం శ్రామిక ప్రజల శ్రమశక్తితో ఏర్పాటైన ప్రభుత్వ రంగ సంస్థలను,సహజ సంపదలను కార్పొరేట్ వర్గాలైన అదాని,అంబానీల్లాంటి అతికొద్దిమందికి కారుచౌకగా కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడీదారీ వర్గానికి అనుకూలమైన 4లేబర్‌కోడ్‌లను తెచ్చి కార్మికులకు ఏవిధమైన హక్కులు లేని 12గంటల పనివిధానంతో బానిస శ్రమను తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు.కార్యక్రమంలో ఆశీర్వాదం,నీలాంబరం,సుధాకర్,యోహాన్,ప్రసాద్, కృష్ణ,రాజశేఖర్,బండ్లమూడి స్టాలిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలం

**కొల్లిపర,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురంలో యువచైతన్యం కార్యక్రమం జరిగింది.తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆలపాటి మాట్లాడుతూ యువత ప్రభుత్వ వైఫల్యాను ప్రజలకు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి కీలకపాత్ర పోషించాలన్నారు.కార్యక్రమంలో నాయకులు రావి సూర్యకిరణ్‌తేజ,గుదిబండి గోవర్ధనరెడ్డి,కొల్లి కోటిరెడ్డి,విప్పల రమేష్‌రెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మిగనూరు నియోజక వర్గంలో యువగళం

**- స్వాగతం పలికిన బివి.జయనాగేశ్వర రెడ్డి - యువగళంలో జనహోరు**

**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్నోళ్లకు అండగా నిలబడాలనుకుంటున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి ఏపిలో యువగళం పాదయాత్ర చేపట్టి నుంచి అధికార పార్టీ బెదిరింపులు, హెచ్చరికలు, అంతకుమించిన అవరోధాలు ఎదురవుతున్నా అయితే యువనేత లోకేష్ ఇవేమీ లెక్కచేయడం లేదు. జనం ఎక్కడ ఆపద, హానీలో ఉన్నా అక్కడికి వెళ్లి కష్టా కన్నీళ్లు తుడిచి భరోసా ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ వైసిపి ఆరాచకాలను ప్రజలకు వివరిస్తూ సైకో పాలన పోవాలి..సైకిల్ రావాలనే సంకల్పంతో చేపట్టిన యాత్ర యువగళం పాదయాత్ర. బాధితులకు పరామర్శ, భరోసా విషయంలో వెనక్కి తగ్గేదేలేదన్నట్టు లోకేష్ పాదయాత్రలో ముందుకెళ్లుతున్నారు." యువగళం పేరిట పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ఎమ్మిగనూరు నియోజక వర్గంలో ఘన స్వాగతం లభించింది. మంత్రాలయం నియోజక వర్గం దాటి ఇబ్రాహీంపురం నుంచి ఎమ్మిగనూరు నియోజక వర్గంలోకి నారా లోకేశ్ అడుగు పెట్టాడు. దీంతో ఎమ్మిగనూరు మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి అపూర్వస్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో తరలిరావడంతో రహదారి జనసంద్రంగా మారింది. నారా లోకేశ్ రాకకోసం టిడిపి శ్రేణులు మండుటెండను లెక్కచేయకుండా రహదారిపై ప్రజలు వేచి చూశారు. యువ నేత రాగానే పూలవర్షం కురిపించారు. బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో హోరెత్తించారు. వేలాదిగా తరలివచ్చిన జనం నారా లోకేశ్ ను చూడగానే కేరింతలు కొడుతూ, విజయసంకేతాలు చూపిస్తూ నినాదాలు చేశారు. నారా లోకేశ్ పార్టీ శ్రేణులను ఉత్సాహపరుస్తూ ఆయన ముందుకు సాగారు. నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రతీచోటా సక్సెస్ అవుతుండటంతో అధికార పార్టీ నాయకుల్లో భయం మొదలైందని మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి ఆరోపించారు. నారా లోకేశ్ పాదయాత్రతో అవినీతి ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయన్నారు. పాదయాత్రలో తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరినీ లోకేశ్ ఆప్యాయంగా పలకరిస్తూ..వారి సమస్యలను వింటూ..భరోసా ఇస్తూ ముందుకు సాగారు. అదేవిధంగా అకాల వర్షంతో నష్టపోయిన మిరప రైతులను పరామర్శించారు. రైతులతో ముఖాముఃఖ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 30వ తేదిన ఎమ్మిగనూరు వీవర్స్‌కాలనీ క్రీడా మైదానంలో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. కావున ఈ సభను టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఉపాధ్యాయులకు కుటుంబ సంక్షేమ నిధి

### కొత్త పథకాన్ని ప్రారంభించనున్న టిఎస్ యుటిఎఫ్

### మే 2న నల్గొండలో ప్రారంభించనున్న నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అకాల మరణం చెందుతున్న ఉపాధ్యాయుల కుటుం బాలను ఆదుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) సరికొత్త పథకాన్ని ప్రారంభిం చనుంది. అర్థాంతరంగా మరణించిన ఉపాధ్యాయుల కు టుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించి స్వాంతన చేకూర్చాలనే ఉద్దేశంతో కుటుంబ సంక్షేమ నిధి(ఎఫ్‌డబ్ల్యూఎఫ్) పథకానికి శ్రీకారం చుట్టింది. నల్గొండ జిల్లా టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం కేంద్రంగా సంఘ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఈ పథకం అమలు జరగనుంది. ఈ పథకాన్ని మే 2న నల్గొండలో ప్రారంభిం చనున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఒక్కరి కోసం అందరూ.. అందరి కోసం ప్రతి ఒక్కరూ అనే నినాధంతో పరస్పర సంఘీబావం ప్రాతిపదికన జూన్ 30లోపు ఈ పథకంలో చేరి.. జులై 1 తరువాత నుంచి మరణించిన టీఎస్ యూటీఎఫ్ సభ్యుల కుటుంబాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందజేయ నున్నట్టు తెలిపారు. కనీసంగా 5వేల మందిని ఇందులో సభ్యులుగా చేర్పించి.. ప్రతి ఒక్కరి నుంచి రూ. 100 చొప్పున విరాళం వసూలు చేసి మరణించిన ఉపాధ్యా యుడి కుటుంబానికి 15 రోజుల్లో రూ. 5 లక్షలు అందించాలని లక్ష్యంగా నిర్ణయిం చుకున్నట్టు తెలిపారు. ఈ పథకం నిర్వహణ కోసం జనరల్ కౌన్సిల్, కార్యవర్గం, బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్ అనే మూడు దొంతరల పాలకవర్గం ఎన్నుకోబడు తుందన్నారు. పూర్తిస్థాయి పాలకవర్గం ఏర్పడే వారకు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీనే ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యవర్గంగా రాష్ట్ర ఆఫీస్ బేరర్లుగా వ్యవహరిస్తారని చావ రవి తెలిపారు. ప్రస్తుతం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో నిర్ణయం మేరకు చావ రవి ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా కె జంగయ్య, కార్యదర్శిగా ఎం రాజశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా టి లక్ష్మారెడ్డి, కోశాధికారిగా జి నాగమణి వ్యవహరిస్తారని తెలిపారు.

### మే 2న రాజీవ్ స్వగృహ ప్లాట్లకు లాటరీ: హెచ్ఎండిఎ

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ బండ్లగూడ, పోచారంలలో మిగిలిన ప్లాట్లకు సంబందించిన లాటరీని మే 2వ తేదీన తీయనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు టోకెన్ మొత్తాన్ని చెల్లించిన వారు మాత్రమే అర్హులు. వచ్చిన దరఖాస్తులను అన్నింటికి సంబంధించి మే 2వ తేదిన ఉదయం 11గంటలకు లాటరీ నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

## తెలుగుభాష ఔన్నత్యంపై సమాలోచన సదస్సు

### తెలుగు విశ్వవిద్యాలయంలో వైభవంగా సాగుతున్న ఎన్టీరామారావు శతజయంతి ఉత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో గత మూడు రోజులుగా వైభవంగా జరుగుతున్న డా. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో శుక్రవారం మూడవరోజు విశ్వ విద్యాలయంలోని సమావేశ మందిరంలో విశ్వవిద్యాలయ భాషాభివృద్ధి పీఠం ఆధ్వర్యంలో తెలుగుభాషా ఔన్నత్యంపై సమాలోచన సదస్సు ఎంతో ఆసక్తికరంగా, ఉపయుక్తం జరిగింది. ఆచార్య జి.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య టి.కిషన్‌రావు, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ భట్టురమేష్ హాజరయ్యారు. సదస్సులో భాషాభివృద్ధిలో పత్రికల పాత్ర అనే అంశంపై సీనియర్ సంపాదకుడు డా. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రికలకు భాషే ఇంధనమని, ప్రాంతీయ భాషల అభివృద్ధితోనే పత్రికలు వర్ధిల్లుతాయని స్పష్టం చేశారు. తొలినాళ్లలో పత్రికల ద్వారా నార్ల వెంకటేశ్వరరావు, గోరాశాస్త్రి తదితరులు తెలుగుభాషకు చేసిన కృషి అనితరసాధ్యమన్నారు. నేటికీ తమిళ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రాంతీయ భాషాభిమానం తెలుగురాష్ట్రాల్లో ఎన్టీరామారావు తర్వాత కనసాగడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. భాష ఔన్నత్యం అంశంపై ఆచార్య వెన్నెలకంటి ప్రకాశం ప్రసంగిస్తూ భాషలన్నీ మానవ సంపర్క సాధనాలేనని, అన్నింటికీ భాషే ఆధారంగా నిలుస్తుందని, మనిషి మనుగడకు, కల్పనాశక్తికి భాషేమూలమని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఆచార్య పి.వారిజారాణి తెలుగు చలనచిత్రాలలో ఎన్టీఆర్ భాషా ప్రయోగాలనే అంశంపై మాట్లాడుతూ ఎన్టీరామారావుని దృష్టిలో పెట్టుకొని సినీరచయితలు సినిమాకు ఎంతో సందర్భోచితంగా సంభాషణలు, గీతాలను వ్రాసేవారని, తద్వారా ఆయన నటనా కౌశలం ప్రేక్షకుల మదిని అమితంగా దోచుకునేదని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో భాషా ప్రాధాన్యతపై ఆచార్య గారపాటి ఉమామహేశ్వరి మాట్లాడుతూ జాతీయ స్థూల ఉత్పత్తిలో 85శాతం వరకు మాతృభాషల ద్వారానే సమకూరుతుందని అభిప్రాయపడ్డారు. భాషలన్నీ గొప్పవేనని, వాటిని వాడుకుంటేనే విస్తృతమవుతాయని, వాడకం తగ్గితే ఆర్థికాభివృద్ధి కుంచించుకుపోతుందని స్పష్టం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంతాచార్యులు ఆచార్య వడ్డా సుబ్రహ్మణ్యం తెలుగు భాషకు ఎన్టీఆర్ చేసిన సేవ అనే అంశంపై ప్రసంగిస్తూ తెలుగు భాషాభిమానులలో డా. నందమూరి తారక రామారావు అగ్రగణ్యుడు, హిమశిఖరం లాంటివారని కొనియాడుతూ ఆయనతో ఉన్న అనుబంధం, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సదస్సుకు తెలుగు విశ్వవిద్యాలయ భాషాభివృద్ధి పీఠాధిపతి డా. వై.రెడ్డిశ్యామల సమన్వయకర్తగా వ్యవహరించారు.

**తెలంగాణ రచయితల పుస్తకాల**

**ముద్రణకు విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయం**

తెలంగాణ తెలుగు రచయితలకు తమ రచనలను ముద్రించుకోవడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయం అందజేస్తుందని రిజిస్ట్రార్ తెలిపారు. తెలుగుభాష, సాహిత్యం, కళలు, చరిత్ర, సంస్కృతికి సంబంధించిన సృజనాత్మక, పరిశోధనాత్మక, విమర్శ నాత్మక రచనల్లిన ఆర్థిక సహాయం కోసం పంపవచ్చాన్నారు. రచయితలు తమ దరఖాస్తును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని విస్తరణ సేవావిభాగం నుండి లేదా విశ్వ విద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తెలుగుయూనివర్సిటీ.ఏసి.ఇన్ నుండి పొంద వచ్చునని, దరఖాస్తును పూర్తిచేసి ఏదేని ముద్రణా సంస్థ నుండి పొందిన ఒక కొటేషన్‌ను తీసుకొని దరఖాస్తుకు జతపరచాలని సూచించారు. దరఖాస్తును 31-05-2023 తేదీలోగా ఇన్‌చార్జ్, విస్తరణ సేవావిభాగం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్ పక్కన, హైదరా బాద్-500004 చిరునామాకు పంపాలని విశ్వవిద్యాలయం కోరింది.

## పంచాయితీ కార్యదర్శి పి.విజయ్‌కుమార్ సస్పెండ్ చేసిన కలెక్టర్ శివశంకర్



**దాచేపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** దాచేపల్లి మండలంలోని గామాలపాడు గ్రామ పంచాయితీకి కార్యదర్శిగా పనిచేయుచున్న పి.విజయ్‌కుమార గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం చేసినందుకు మరియు గ్రామ పంచాయితీ రికార్డులను ప్రస్తుత కార్యదర్శికి అప్పగించనందుకు విదుల నుండి సస్పెండ్ చేస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ శుక్రవారం ఉత్తర్యులు జారీ చేయడం జరిగింది.ప్రస్తుతం పప్పుల విజయ్‌కుమార్ శ్రీనగర్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించుచున్నారు.వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ,ప్రభుత్వ విఫ్ జంగా కృష్ణమూర్తి,పిడుగురాళ్ళ జెట్పీటిసీ జంగా వెంకటకోటయ్య,గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ స్వగ్రామంలోని పంచాయితీ నిధులు దుర్వినియోగం జరగటంపై మండలంలో చర్చనియంశంగా మారింది.

## కొనసాగుతున్న శ్రీ వీర్ల అంకమ్మ కొలుపుల తిరునాళ్ళ

**దాచేపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని బస్టాండ సెంటర్‌నందు శ్రీవీర్ల అంకమ్మ కొలుపుల తిరునాళ్ళ శుక్రవారం మూడవ రోజుకు చెరుకొంది.మూడవ రోజుదేవాలయంలో పూల కప్పెర పాపవేషం కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించడం జరిగింది.నగర పంచాయితీ కమీషనర అనిశెట్టి శ్రీవిద్య,ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్యలు దేవాలయంలోని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి పూజలో పాల్గొని భారీ అన్నదానాన్ని ప్రారంభించారు.సాయంత్రం ఆంద్రా తెలంగాణా రెండు తెలుగు రాష్ట్రాల స్ధాయిలో ఆరుపళ్ల విభాగంలో ఎడ్ల ప్రదర్శన బండలాగుడు పోటీసలు రసవత్తరంగా సాగాయి.అన్నదాన కార్యక్రమంలో 6వేల మంది పాల్గొన్నారు.ఎద్దుల పందాలను తిలకించేందుకు వేల సంఖ్య లో తరలివచ్చారు.



## పారదర్శక పాలనకు ప్రజా మద్దతు

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

అవినీతిలేని పారదర్శక పాలనకు ప్రజల మద్దతు ఉంటుందని..అది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట-2 సచివాలయ పరిధిలోని నీలేశ్వరపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి తమ ప్రభుత్వ హయాంలో మూడేళ్ళలో అందిన సంక్షేమం, చేసిన అభివృద్ధి గురించి వివరించారు. సంక్షేమ వివరాలతో కూడిన కరపత్రాలు అందించారు. గ్రామంలో ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్దానికులు సూచించిన సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ మూడేళ్లలో అన్ని వర్గాలకు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. తాము చేసిన దాంట్లో కనీసం పది శాతమైనా గత ప్రభుత్వంలో చేశారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వ పాలనలో అందిన సంక్షేమం, జరిగిన అభివృద్ధి ప్రజలు గమనించాలని కోరారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు విరబూస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏదైనా పని జరగాలంటే లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి ఉండేదన్నారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పాలన ఇంటి ముందుకే తెచ్చారన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను పేదల ముంగిటకే తెచ్చారన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు.



## ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విజయ ప్రభంజనం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థలు విజయ ప్రభంజనం మోగించిందని కళాశాల జోనల్ ఇన్‌చార్జీ పూర్ణచంద్రరావు,డీన్ అప్పిరెడ్డి,ప్రిన్సిపాల్ నిమ్మగడ్డ సురేష్ తెలియజేశారు.స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యాసంస్థలు స్థాపించిన రెండు సంవత్సరాల్లోనే జిల్లాలోని అత్యధిక స్థాయిలో పాస్ పర్సంటేజ్,ఎంపిసీ,బైపిసీల్లో అత్యధిక మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలించిందని తెలిపారు.జూనియర్ బైపిసీ విభాగంలో సిహెచ్ పావని 439మార్కులు,ఎస్‌కె సుమయ్య 429మార్కులు, ఇద్దరు 428మార్కులు సాధించారని సీనియర్ ఎంపిసీ విభాగంలో డి.దీపిక 987మార్కులతో, జే.అనూష 987మార్కులు సాధించారని సీనియర్ బైపిసి విభాగంలో జి.మేఘన 985మార్కులు,జి.సాయితేజ 985 మార్కులు సాధించి జిల్లాలోని మొదటి స్థానంలో ఎస్ఆర్ విద్యాసంస్థలు నిలిచిందని దీనికి సహకరించిన ఎస్ఆర్ విద్యాసంస్థల అధ్యాపక బృందానికి సిబ్బందికి ప్రత్యేకాభినందనలు తెలియజేశారు.అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,సురేష్,సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పెదకాకానిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**పెదకాకాని, ఏప్రిల్28, ప్రభాతవార్త:**
రాష్ట్రప్రభుత్వం వైఫల్యాల మీద నిరసనగా నాలుగేళ్ళు పేదప్రజలు పడుతున్న ఇబ్బందులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాని ప్రారంభించినాది, ఈ కార్యక్రమంలో భాగంగా పెదకాకానిలోని సుందరయ్యకాలనీ, స్వర్ణపురికాలనీ, ఎన్.టి.ఆర్ కాలనీలలో శుక్రువారంఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమాని మాజీశాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొని ప్రారంభించారు,ఇంటింటికి ప్రజలవద్దకు వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు,ఈ కాలనీలలో ఇల్లు పట్టాలు,మంచినీటి సమస్యలు,సైడ్ కాల్వలుసమస్యలు రేషన్ కార్డులో చనిపోయానా మనిషి పేరు తొలగిచకుండా,రేషన్ కార్డులో పేరు చూపించి ఫించన్ ఆరు నెలలు తరువాత మజురు చేస్తామాని, తరువాత కూడా ఫించన్ ఇవ్వటలేదాని నరేద్రకుమార్‌దృష్టికి ప్రజలు తీసుకొని వచ్చరు.ఈకార్యక్రమంలో రాష్టాపార్టీ నాయకులు,జిల్లానాయకులు, మండల,గ్రామపార్టి నాయకులు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు,



## మే 6న ఆర్కిటెక్చర్ కళాశాల స్నాతకోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్28, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఆర్కిటెక్చర్, ఫైన్‌ఆర్ట్స్ కళాశాల స్నాతకోత్సవం మేనెల 6వ తేదీన నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఇ.శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్నాతకోత్సవంతో పాటు వార్షికోత్సవం కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సంవర్ధిత అనే పేరును ఖరారుచేశారు. ఈ సందర్భంగా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటల పోటీలు, కార్యశాల నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవానికి సంబందించిన పోస్టర్‌లను శుక్రవారం వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# క్యాష్‌రిచ్ లీగుల్లో క్రికెటర్లకు భారీ ఆఫర్లు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌వచ్చిందంటే చాలు క్రికెటర్లకు కాసుల వర్షం కురుస్తుంది. ఏడాది పొడవునా తమ దేశానికిప్రాతినిధ్యం వహించినా అందనంత మొత్తం కేవలం రెండునెలలు ఐపిఎల్ ఆడితేచాలు భారీ మొత్తంనగదు ఆటగాళ్ల బ్యాంకు ఖాతాకు చేరుతోంది. ఐపిఎల్ సూపర్ డూపర్ హిట్‌కావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఐపిఎల్ తరహాలోనే లీగ్‌లు వస్తున్నాయి. ఐపిఎల్ ఫ్రాంచైజీలు సైతం కరేబియన్‌ప్రీమియర్‌లీగ్, సౌతాఫ్రికా టి20 లీగ్, యుఎఇకి చెందిన ఐపిఎల్‌టి20లీగ్‌ల్లో ఐపిఎల్‌ఫ్రాంచైజీ జట్లు ఏర్పాటుచేసాయి. త్వరలోనే అమెరికా వేదికగా మేజర్ లీగ్‌క్రికెట్ మొదలు కాబోతోంది. సౌదీ కూడా రిచ్ టి20 లీగ్ సన్నాహాలుచేస్తోంది. ఈక్రమంలో ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అంతర్జాతీయ క్రికెటర్లపై ఫోకస్ పెంచాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడేలా ఆరుగురు ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్లముందు ప్రపోజల్‌పెట్టాయి. ఇందుకోసం కళ్లుచెదిరే మొత్తం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు వారికి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఇంగ్లండ్ ఆటగాడకి ఏడాదికి రూ.50 కోట్లవరకూ చెల్లించేందుకు ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపిస్తున్నాయి. ఇంగ్లీష్‌క్రికెటర్లు ఒకే చెపితే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఏడాది పొడవునా లీగ్‌ల్లో ఆడాల్సి ఉంటుంది. ఫుట్‌బాల్ లీగ్‌ల తరహా క్రికెట్ లీగ్‌లుకూడా మరింత శక్తివంతం అవుతాయి.

ఏటా టి20 క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. క్రికెటర్లుసైతం లీగ్‌లోనఆ ఆడేందుకు ఆసక్తిచూపుతున్నారు. దీనితో లీగ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అలాగే ఎన్ని లీగ్‌లు ఆడాలన్న అంశంపై పరిమితులు విధించేయోచనలో కూడా క్రికెట్‌బోర్డులున్నాయి. యుఎఇ, దక్షిణాఫ్రికా, కరేబియన్, అమెరికా లీగ్‌ల్లో జట్లు ఉండటంతో ఫ్రాంచైజీలు మిలియన్ డాలర్లు ఆఫర్లుఇచ్చేందుకు వెనుకాడటంలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లతోనూ ఈ చర్చలుజరుగుతున్నాయని వినికిడి. ఒక్కో క్రికెటర్‌కు ఏడాదికి రెండు మిలియన్లనుంచి ఐదు మిలియన్ల పౌండ్లవరకూ ఫ్రాంచైజీలు ఆఫర్లు ఇస్తున్నాయి. ఇంగ్లండ్ కాంట్రాక్టులున్న క్రికెటర్లకు ఇచ్చే మొత్తంతో పోలిస్తే ఈమొత్తం ఐదు రెట్లు అధికం. దీనితోక్రికెటర్లు కూడా ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు.




## వన్డేల్లో పాకిస్థాన్ సరికొత్త రికార్డ్

**ఇస్లామాబాద్:** వన్డే ఇంటర్నేషనల్స్ లోపాకిస్థాన్ జట్టు కొత్త రికార్డు సాధించింది. ఇప్పటివరకూ ఈ రికార్డు ఆస్ట్రేలియా, భారత్ పేరుమీదే ఉంది. ఈ రెండుదేశాల సరసన ఇపుడు పాక్‌చేరింది. న్యూజిలాండ్‌పై తొలి వన్డేలో సాధించిన విజయం ఇందుకు నిదర్శనం. న్యూజిలాండ్ జట్టు ప్రస్తుతం పాక్‌లో పర్యటిస్తోంది. ఐదుచొప్పున టి20 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడేందుకు కివీస్ పాక్‌లో అడుగుపెట్టింది. బాబర్ ఆజమ్ సేనతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ సమంచేసుకుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లో పాక్ విజయం సాధిస్తే మూడు ఐదు మ్యాచ్‌లను న్యూజిలాండ్ సాధించింది. నాలుగోమ్యాచ్ రద్దయింది. తాజాగా ఈరెండు జట్లమధ్య వన్డే ఇంటర్నేషనల్స్ ప్రారంభం అయ్యాయి. తొలిమ్యాచ్ రావల్పిండిలో ముగిసింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. కివీస్ జట్టునిర్దేశించిన 288 పరుగుల భారీ లక్ష్యంఛేదించింది. తొలతుబ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 288 పరుగులు చేసింది. ఏడు వికెట్లు నష్టపోయింది. తర్వాత బరిలోకి దిగిన పాకిస్థాన్ సులువుగా టార్గెట్‌నుఛేదించింది. 48.3 ఓవర్లలో ఐదు వికెట్లను మాత్రమే నష్టపోయి 291 పరుగులుచేసింది. పాకిస్థాన్ 1:0తేడాతో వన్డేసిరీస్‌లో మొదటి గెలుపునమోదుచేసింది. శనివారం ఇదే రావల్పిండిలో రెండోమ్యాచ్ ఆడాలి. ఈ విజయంతో పాకిస్థాన్ వన్డే ఇంటర్నేషనల్స్ హిస్టరీలో పాకిస్థాన్ అందుకున్న 500వ విజయంగా నమోదయింది. ఇప్పటివరకూ రెండుజట్లే ఈ క్లబ్‌లో ఉన్నాయి. ఆస్ట్రేలియా భారత్ ఇప్పటికే 500 విజయాలు అందుకున్నాయి. ఆస్ట్రేలియా 594, భారత్ 539 వన్డేమ్యాచ్‌ల్లో గెలిచాయి. తాజాగా పాకిస్థాన్ కూడా ఈరెండుదేశాలతోకలిసింది.

## మీ మౌనం మమ్మల్ని ఎంతో బాధిస్తోంది!

### క్రికెటర్ల స్పందనపై రెజ్లర్ వినేష్ పొగట్



**న్యూఢిల్లీ:** జాతీయ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై తాముచేసిన ఆరోపణలపై న్యాయం చేయాలనికోరుతూ జంతర్ మంతర్ వద్ద స్టార్‌రెజ్లర్లు కొద్దిరోజులుగా నిరసనచేస్తున్న సంగతి తెలిసిందే. దేశ క్రీడాకారులందరినుంచి మద్దతు కోరుతున్నారు. క్రికెటర్ల నుంచి ఎలాంటి సంఘీ భావం రాకపోవడంపై రెజ్లర్ వినేష్ ఫొగట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. వారు దేనికి భయ పడుతున్నారని ఓ మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. ప్రపంచ వేదికలపై విజయాలు సాధించిన అథ్లెట్ల గురించి పోస్టులు పెట్టే క్రికెటర్లు తాముచేస్తోన్న నిరసనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని వినేశ్ ప్రశ్నించింది. ఈ దేశం అంతా క్రికెట్‌ను ఆరాధిస్తుందని, కానీ ఒక్క క్రికెటర్‌కూడా మా ఆందోళనపై స్పందించలేదని మీరు మాకు అనుకూలంగా రావాలని కోరడంలేదని, తటస్థంగా ఉంటూనే న్యాయంకోసం స్పందించాలని కోరింది. మీ మౌనం ఎంతో బాధిస్తోందని, అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మ్యాటర్ మూవ్‌మెంట్‌కు మన క్రికెటర్లు మద్దతుపలికారని ఆమాత్రం మద్దతుకు మేం ఇపుడు అర్హులం కామా అని ఆమె ప్రశ్నించింది. క్రికెటర్లు వారి బ్రాండ్ ఒప్పందాలను ప్రభావితంచేస్తుందని భయపడుతున్నారని ఆమె అన్నారు. నిరసన చేస్తున్న అథ్లెట్లకు దూరంగా ఉంటున్నారని భావించాల్సి వస్తోందన్నారు. మీసోషల్‌మీడియా వేదికగా ఫోటోలు, మీ బ్రాండ్లగురించి పోస్టులు పెడతారు. మాకు న్యాయం జరగాలని ఒక్కపోస్టు పెట్టలేరా అని ఆమె అభ్యర్థించింది. ఇపుడు మీ మద్దతు పొందేందుకు అర్హులం కాకపోతే మాకు పతకం వచ్చినపుడు మా గురించి పోస్టులుకూడా పెట్టవద్దని ఆమె సూచించింది. అలాగే రెజ్లర్ల నిరసనపై ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పిటి ఉష స్పందించిన తీరును పలువురునేతలు తప్పుపడుతున్నారు. రెజ్లర్లు వారి హక్కులకోసం నిలబడటం వల్ల దేశప్రతిష్ఠ మసకబారదని వారు పిటి ఉషపై ధ్వజమెత్తారు.



## ఆర్సీబీ జట్టు సభ్యుల ఆటవిడుపు!

**ముంబయి:** ఐపిఎల్ 2023లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లకు కాస్త గ్యాప్ లభించింది. వీరంతా తమ ఫ్యామిలీలతో కలిసి డిన్నర్ చేసారు. విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, మాక్స్‌వెల్ ఇతర స్టార్‌ప్లేయర్లు కుర్రాళ్లతోకలిసి చక్కగా ఎంజాయ్ చేసారు. చెన్నై, రాజస్థాన్‌మధ్య జరిగిన మ్యాచ్‌ను కూడా వారు వీక్షించారు. ఈ డిన్నర్‌కు సంబంధించిన ఫోటోలు ఆర్సీబీ తన ట్విట్టర్‌పై పోస్టుచేసింది. కోహ్లీ దంపతులతోకలిసి సిరాజ్‌దిని ఫోటోలు, మిగిలిన కుర్రాళ్లు దిగిన ఫోటోలు అన్నింటినీ ఫ్యాన్స్‌తో పంచుకుంది. ఆర్సీబీ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడింది. వీటిలో నాలుగింట గెలిచిన ఈటీమ్ నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీనితో ఎనిమిది పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఈటీమ్ ఎక్కువగా కోహ్లీ పాప్‌డుప్లెసస్, గ్లెన్‌మ్యాక్స్‌వెల్‌మీదనే ఆధారపడుతోందని విమర్శలు వస్తున్నాయి. ఇతర బ్యాటర్లు పెద్దగా రాణించడంలేదు. దీనితో వీరిపై మరీ ఎక్కువ ఒత్తిడిపడుతోంది. ప్రస్తుతం ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా ఉన్న డుప్లెసిస్ ఈ ఎనిమిది మ్యాచ్‌ల్లోకలిపి 422 పరుగులుచేసాడు. కోహ్లీకూడా ఎనిమిది మ్యాచ్‌ల్లో 333 పరుగులుచేసాడు.

## లిట్టన్‌దాస్ బ్యాక్‌టు బంగ్లాదేశ్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు షాక్ తగిలింది. జట్టు వికెట్ కీపర్ బ్యాటర్ లిట్టన్‌దాస్ హటాత్తుగా స్వదేశానికి వెళ్లిపోయాడు. నితీష్ రాణా కెప్టెన్సీలోని కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచింది. ఆరుపాయింట్లతో కోల్‌కత్తా టీమ్ పాయింట్ల పట్టికలోప్రస్తుతం ఏడో స్థానంలో ఉంది. 16 నుంచి వరుసగా ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌చేతిలో ఓడిపోయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ 26న రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరుపై 21 పరుగుల తేడాతో గెలిచి టోర్నీలో పుంజుకునే ప్రయత్నంచేస్తోంది. కానీ ఈ టైమ్‌లోసీనియర్‌ప్లేయర్ లిట్టన్‌దాస్ టీమ్‌కి దూరం కావడం కోల్‌కత్తా జట్టుకి గట్టి దెబ్బ అని చెప్పాలి. ఫ్యామిలీ మెడికల్ ఎమర్జెన్సీకారణంగా లిట్టన్‌దాస్ హటాత్తుగా బంగ్లాదేశ్‌కువెళ్లిపోయాడు. ఈ కష్టకాలంనుంచి బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లుఫ్రాంచైజీ వెల్లడించింది. కోల్‌కత్తా టీమ్‌శనివారం గుజరాత్ టైటాన్స్‌తోపోటీపడుతోంది. ఇప్పటికే ఒకసారి గుజరాత్‌తో తలపడా ఆమ్యాచ్‌లో రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదు సిక్సర్లుబాది కోల్‌కత్తాను గెలిపించాడు.

# వాణిజ్యం

## గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ పనిలో గౌతమ్ అదానీ


**ముంబై, ఏప్రిల్ 28:** హిండెన్ బర్గ్ సంచలన రిపోర్టు విడుదల చేసిన మూడు నెలల తర్వాత అదానీ మళ్లీ ట్రాక్ మీదకు వస్తున్నారు. వ్యాపార భవిష్యత్తు ప్లాన్లను వేగం పెంచే పనిలో ఉన్నారు. అదానీ తన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లేందుకు భారీగా నిధులను సమకూర్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఇందుకోసం అదానీ గ్రూప్ ఏకంగా ఒకటి నుంచి 1.5 బిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత ఇది అతిపెద్ద రుణ ప్రణాళిక. గ్రీన్ ఎనర్జీకి అవసరమైన నిధులను సేకరించేందుకు కంపెనీ బృందం ఇటీవల సింగపూర్‌లో రోడ్ షో నిర్వహించింది. ఆ తర్వాత హాంకాంగ్‌లో మరో రెండు రోజుల రోడ్ షో నిర్వహించనట్లు తెలిసింది. నిధుల సేకరణ కోసం ప్రపంచ ఆర్థిక సంస్థలతో మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనికోసం బిఎన్‌పి పరిబాస్, డిబిఎస్ బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, డ్యూయిష్ బ్యాంకు, ఐఎన్‌జి, మిత్సుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్, మిజువో వంటి 12 గ్లోబల్‌బ్యాంకుల సహాయంతో సింగపూర్ సమావేశం జరిగింది.



హిండెన్ బర్గ్ అదానీ గ్రూప్ వ్యాపారాలపై చేసిన అనేక ఆరోపణలతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా విలువ కోల్పోయిన విషయం విదితమే. దీంతో అదానీ కూడా కొంత కాలం తన విస్తరణ ప్రణాళికలను పక్కన పెట్టి ఇన్వెస్టర్లలో ధైర్యం నింపేందుకు దాదాపు రెండు బిలియన్ డాలర్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించారు. కంపెనీలకు ఉన్న రుణ భారాన్ని తగ్గిస్తూ, తాకట్టులో ఉన్న గ్రూప్ కంపెనీలు షేర్లకు చెల్లింపులు చేశారు.

## వైర్‌లెస్ ఇంటర్నెట్‌పై ముఖేష్ ఫోకస్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశంలో ఇప్పుడు అందరూ 5జి వేగానికి మారుతుండగా, యూజర్లకు శరవేగంగా నెట్ సౌకర్యాన్ని అందించే లక్ష్యంగా జియో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ గత యేడాది జరిగిన షేర్‌హోల్డర్ల సమావేశంలో జియో ఎయిర్ ఫైబర్ సర్వీస్‌ను ప్రకటించింది. ఈ సాంకేతికత ద్వారా జియో వైర్‌లెస్‌గా వినియోగదారులకు ఫైబర్ స్పీడ్‌తో అంతర్జాల సేవలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. దీని కోసం కంపెనీ 5జి యాంటెన్నాను ఉపయోగించనుంది. జియో ఎయిర్‌ఫైబర్‌లో వినియోగదారులు గరిష్ఠంగా 1జిబిపిఎస్ వేగాన్ని పొందవచ్చని కంపెనీ వెల్లడించింది. అయితే ఈ సేవలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు.



అయితే త్వరలోనే కంపెనీ దీనిని ప్రజల ముందుకు తీసుకు రానున్నట్లు తెలిసింది. మరో ఒకటి, రెండు నెలల్లో జియో ఎయిర్‌ఫైబర్ సేవలు అందుబాటులోకి రానున్న తరుణంలో దాని ప్రత్యేకతలు ఇవే. జియో ఎయిర్‌ఫైబర్ అన్‌బాక్సింగ్, ఇన్‌స్టాలేషన్‌ను చూపుతున్న విడియో యూట్యూబ్‌లో ఉంది. ఇప్పటికే ఈ సేవను పైలట్ ప్రాజెక్టు కింద కంపెనీ కొంత కాలంగా పరీక్షిస్తోంది. ఈ సేవ పోర్టబుల్, నాన్ పోర్టబుల్ వేరియంట్లలో ఉండవచ్చు. ఇది వై-ఫై 6 మద్దతుతో వస్తుంది. యాంటినాను ఇంటిపై ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, ఎక్స్‌టెండర్‌గా పనిచేసే మరొకదానిని ఇంటి లోపల పెట్టుకోవాల్సి ఉంటుంది.

## కొఫార్జ్ ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్

**ముంబై, ఏప్రిల్ 28:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగులు ఆందోళనకర పరిస్థితులను చూస్తున్నారు. ఎప్పుడు కంపెనీలు ఉద్యోగం పీకేస్తాయోనని మదనపడుతున్నారు. పైగా కంపెనీలు కూడా రోజుకో ప్రకటన చేస్తూ వేల మందిని తొలగించినట్లు ప్రకటిస్తూ బాంబు పేలుస్తున్నాయి. ఈ తరుణంలో గ్లోబల్ ఐటి సేవల సంస్థ కొఫార్జ్ తన ఉద్యోగులకు మంచి గిఫ్ట్ అందించింది. నామమాత్రంగా కొంత మందికి మాత్రమే కాకుండా ఏకంగా 21వేల మంది ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్ ఇచ్చింది.



ఒకపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు దిగ్గజ కంపెనీలన్నీ ఉద్యోగులను ఎడాపెడా తొలగిస్తుంటే, కొఫార్జ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెక్ సంస్థ ఆదాయం ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8వేల కోట్ల మార్కును దాటడంతో కంపెనీ తన ఉద్యోగులను సత్కరించాలని నిర్ణయించింది. అలాగే నికర లాభం రూ.811 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. అలాగే మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.2,170 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో నికర లాభం రూ.232 కోట్లుగా నమోదు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరంలో మంచి పనితీరు కనబరచడానికి ఇది ప్రోత్సాహకంగా నిలుస్తుందని కొఫార్జ్ సిఇఒ సుధీర్ సింగ్ వెల్లడించారు. మంచి లాభాలను నమోదు చేయడంతో కంపెనీ ఒక్కో షేరుపై 19 రూపాయలు మధ్యంతర డివిడెండ్ అందించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం 21 దేశాల్లో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న టెక్ కంపెనీ 21,815 మంది ఉద్యోగులను సత్కరించేందుకు దాదాపు 80 కోట్ల రూపాయలను వెచ్చించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14